# ప్రజావిముక్తి

సీ.పీ.ఐ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి: 7 సంచిక: 2 మే - ఆగస్టు, 2022

విషయసూచిక

1. కుల వ్యవస్థ పుట్టుక .... 9
2. పెరూ సమ్మె .... 18
3. సిద్ధాంత వ్యాసం .... 20
4. ఓపెన్ కాస్టులు .... 26
5. డాక్టర్ సలహా .... 27
6. అగ్నిపథ్ పథకం .... 30
7. పోరాట వార్తలు .... 31

## తెలంగాణలో రాజకీయ పరిస్థితి - కనీస కార్యక్రమం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 'బంగారు తెలంగాణ' చేస్తానని చెప్పి తెలంగాణను అధోగతి పాలు చేశాడు. రాష్ట్ర విభజన నాటికి ధనిక రాష్ట్రంగా వున్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాడు. ఆర్థికంగా ఎఫ్ఆర్‌బీఎమ్ నియమాలను కూడా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తున్నది. ఇప్పటికీ 2.75 లక్షల కోట్లు అప్పులు చేసింది. వీటికి వడ్డీ చెల్లింపులు నెలకు 10 వేల కోట్లకు పైగానే వుంటుంది. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామ్రాజ్యవాద దోపిడికి బార్లా తలుపులు తెరిచింది. ఐటీ పరిశ్రమలకు, ఫార్మా కంపెనీలకు అతి తక్కువ రేట్లలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని భూములను సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బడా బూర్జువా కంపెనీలకు ధారదత్తం చేస్తున్నాడు. అధిక ఖర్చుతో కాళేశ్వరం నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి సామ్రాజ్యవాదుల నుండి పెద్దపెద్ద పంపులు, పైపులు, ఇతర మెషనరీలు తెచ్చి రాష్ట్ర ప్రభుత్వ బొక్కసాన్ని ఖాళీ చేస్తున్నాడు. ఈ ఎత్తిపోతల ప్రాజెక్టుకు అవసరమయ్యే అధిక కరెంట్ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను ఎప్పటికప్పుడు ఖాళీ చేస్తుంది. ఇది సామాన్యుడి పై భారంగా మారుతున్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు విదేశీ పెట్టుబడులు దండిగా వస్తున్నాయి. తెలంగాణ వ్యవసాయ రంగంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగి రాష్ట్రాన్ని విత్తన హబ్బుగా మార్చుతూ బహుళజాతి కంపెనీలు విపరీతమైన లాభాలు పొందగా రైతాంగం నష్టపోతున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు, ధరలు విపరీతంగా పెరిగిపోయి రైతాంగం వ్యవసాయంలో దివాళా తీస్తున్నారు.

ప్రపంచ ప్రజల చౌకశ్రమతో (గ్లోబల్‌సప్లై చైన్లతో) ఉత్పత్తిని ముడి పెట్టిన ప్రభుత్వాల దాసోహ విధానాల వలన రైతులు ఏ పంటలు వేయాలో తెలియక పంటలు పండించిన తర్వాత మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రభుత్వాలు కొనుగోలు చేయకపోవడంతో విపరీతంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రపంచ బ్యాంకు విధానాల వలన రాష్ట్రం భారీగా దివాళ స్థితికి నెట్టబడింది. స్వయంగా భూస్వామి అయిన కేసీఆర్ ఈ రోజు రాష్ట్రాన్ని దోచుకొని వేల కోట్ల రూపాయలు దిగమింగడమే గాక సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గ ప్రయోజనాలను నెరవేర్చడానికి రాష్ట్రాన్ని ఫాసిస్టు రాజ్యంగా మార్చాడు.

నీళ్లు, నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాలు కావస్తున్న వాగ్దానాన్ని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను బంగారు తెలంగాణ పేరుతో మోసం చేస్తున్నది. రైతుబంధు పథకం భూస్వాములకు, ధనిక రైతులకు వర్తింప చేస్తూ పేద రైతులకు మొండి చేయి చూపిస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములను అధికారం, డబ్బు వున్నవాళ్ళ పేర్ల మీద మారుస్తున్నారు. దీనితో భూములు కోల్పోయిన రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడడమో లేదా కసితో అధికారులపై దాడి చేయడమో జరుగుతున్నది.

గతంలో రైతాంగ పోరాటాల ద్వారా భూస్వాముల భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న రైతుల భూములను పట్టాలు లేవనే సాకుతో తిరిగి ఆక్రమించుకొని పాత భూస్వాములు కంచెలు వేసి సాగు చేసుకుంటున్నారు. లేదా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాల మూలంగా పాత భూస్వాములు భూములు వదిలి పట్టణాలకు పారిపోయినప్పటికీ వీరు ఏదో రకంగా ఆ భూముల నుండి మిగులు రాబట్టుకుంటున్నారు. పాత భూస్వాముల స్థానంలో కొద్ది మంది ధనిక రైతులు, రాజకీయ నాయకులు కొత్త భూస్వాములుగా అవతారమెత్తారు. పట్టణాలకు పారిపోయిన పాత భూస్వాములు వ్యాపారాల్లో, విద్యాలయాల్లో, రియల్ ఎస్టేట్ తదితర రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. రాష్ట్రంలో కొత్త, పాత భూస్వామ్య శక్తుల అధికారాన్ని బలోపేతం చేస్తూ దోపిడీని కొనసాగిస్తున్నారు.

# అగ్నిపథ్‌ను వ్యతిరేకిస్తూ నిరుద్యోగ యువతి - యువకుల ఆగ్రహ జ్వాలలు



రాజకీయ నాయకులు పోలీసుల అండదండలతో ల్యాండ్ మాఫియాలుగా, ఇసుక మాఫియాగా, రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా అవతారమెత్తి రాష్ట్రంలో పెత్తనాలు చలాయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూస్వాముల, దళారీ నిరంకుశ బడా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం పెద్ద నీటి ప్రాజెక్టులు, ఓసీలు, అభయారణ్యాలు. టైగర్ జోన్స్, యురేనియం, డోలామైట్, ఇనుప గనులు, ఫార్మా కంపెనీలు, ఫామ్ హౌజులు, ఫైరింగ్ రేంజ్‌లు, రింగ్ రోడ్స్, వంటి పలు విధానాలను చేపట్టడంతో నిర్వాసిత సమస్య రోజురోజుకు పెరుగుతుంది. ప్రపంచ బ్యాంక్ నిర్దేశిత హరితహారం కార్యక్రమంతో ఆదివాసులు తమ సాగు భూములు కోల్పోతున్నారు. ఫారెస్టు, పోలీసు అధికారుల జులుంకు బాధింపబడుతున్నారు.

మైదాన ప్రాంతాల లాగానే ఆదివాసీ ప్రాంతాల్లో కూడా వాణిజ్య పంటలు పెరిగాయి. వడ్డీ వ్యాపారులపై ఆధారపడి వాణిజ్య పంటలు వేస్తుండడంతో అప్పుల ఊబిలో ఇరుక్కుంటున్నారు. నల్లరేగడి ప్రాంతాలలో రైతాంగం కాంట్రాక్టు వ్యవసాయం చేస్తున్నారు. కాంట్రాక్టు వ్యవసాయంతో విత్తనాలు ఉత్పత్తి చేయడం, వివిధ రకాల తోటలు పండించడం చేస్తున్నారు. పెట్టుబడి దారుల అవసరాల కోసం రైతుల భూముల్లో జామాయిల్, వెదురు లాంటి ప్లాంటేషన్స్ వేస్తున్నారు. గ్యాట్ ఒప్పందంతోనే రైతులు హైబ్రీడ్ విత్తనాల కారణంగా నష్టపోతున్నారు. ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే ధాన్యం కొనుగోలు సెంటర్స్ పెట్టి రైతులను దోచుకుంటున్నారు.

రాజకీయ వ్యవస్థ (సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు), పోలీసు, రెవెన్యూ, కాంట్రాక్టర్స్, పాత, కొత్త భూస్వాములు, గుండాలు, ఇసుక మాఫియా, అవినీతి పరులు అందరు కుమ్మక్కై నూతన భూస్వామ్య వ్యవస్థను కొనసాగిస్తున్నారు.

నూతన ఆర్థిక విధానాలలో భాగంగా కేసీఆర్ అధిక అప్పులు తెచ్చాడు. ఈ అప్పులను ఏదో ఒక రూపంలో, ముఖ్యంగా పన్నుల రూపంలో ప్రజలపై వేసేందుకు పథకాలు రూపొందిస్తున్నాడు. వాటితో కొన్ని సంస్కరణలు అమలు చేస్తున్నాడు. ప్రజలు 50 అడిగితే వంద ఇస్తానని కేసీఆర్ బూటకపు వాగ్దానాలు చేస్తున్నాడు. కేసీఆర్ కాళేశ్వరం, మిషన్‌భగీరథలో విపరీతమైన కమీషన్లు తీసికోవడమే గాక, కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు తీసుకొని వేల కోట్లు సంపాదించాడు. వీటిని అవసరమైనప్పుడు ఎన్నికల్లో ఖర్చు పెడుతున్నాడు. కేసీఆర్ భూస్వామి నుండి దళారీ పెట్టుబడిదారుడిగా మారినాడు.

ప్రపంచీకరణ నిర్దేశిత ఆదేశాలకు అనుకూలంగా హైదరాబాద్ చుట్టూ వున్న భూములను సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు దారదత్తం చేస్తున్నారు. తెలంగాణలో పర్యావరణ పరిరక్షణను కాపాడుతూ వస్తున్న జీఓ నం 111ను రద్దు చేసి మూసీ పై భాగంలోని భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం రాజధాని నుండి ఇతర పట్టణాలకు వాటితో పాటు మండల సెంటర్ల వరకు విస్తరించింది. రైతాంగ వ్యవసాయ భూములను వెంచర్ల రూపంలో సమీకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు విపరీతమైన లాభాలు గడిస్తున్నారు. వీరంతా టీఆర్ఎస్ ప్రభుత్వ అండదండలతో అనేక అక్రమాలకు పూనుకుంటున్నారు. ఈ వ్యాపారంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోట్లు గడిస్తున్నారు. వీరి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది.

ప్రైవేటీకరణలో భాగంగా తెలంగాణ ప్రజల సంపదలైన సింగరేణి బొగ్గు బ్లాకులు, ఆర్టీసి తదితర రంగాలను కార్పొరేట్ శక్తులకు అమ్మివేయడానికి కుట్ర చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగానికి నీరు అందిస్తా అని లక్ష 20,000 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం చేసి వేల కోట్లు కేసీఆర్ కుటుంబం దిగమింగి చివరికి నీటిని పరిశ్రమలకు ధారదత్తం చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని 8 సంవత్సరాలుగా మాయ మాటలతో మోసం చేస్తూ రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని కేసీఆర్ మళ్లీ అధికారం కోసం 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేసాడు. ఇందులో భాగంగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి 22 వేల మంది పోలీసులను రిక్రూట్ చేసుకుంటున్నాడు. రైతుబంధు పథకం, దళిత బంధు పథకం, 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ని ప్రచారం చేసుకుంటు బూటకపు వాగ్దానాలతో తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారిన ప్రజలకు భ్రమలు తొలిగిపోతూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతున్నది.

రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో అధికారం చేపట్టడానికి టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపి పోటీ పడుతూ రాజకీయ సమీకరణలు చేసుకుంటున్నాయి.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నది. జూలైలో హైదరాబాద్‌లో బీజేపీ కార్యవర్గ సమావేశం జరపడంతో తెలంగాణాలో అధికారం కోసం చేసే ప్రయత్నాలను బాహాటంగా ప్రకటించింది. మోడీ తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ అని ప్రకటించాడు. తెలంగాణలో ఈ సారి బీజేపీ అధికారంలోకి వస్తుందని బీజేపీ నాయకత్వం ప్రకటించింది. అధికారం కోసం టీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు బీజేపీ పరుగులో దిగింది. దేశంలో బీజేపీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు పరిపాలన నెలకొల్పింది. అత్యంత దూకుడు విధానాలతో సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి చెందిన అంబానీ, అదానీలకు దేశ సంపదలను దోచి పెడుతున్నది. వీరి పెట్టుబడులు దేశంలోని వనరులను దోచుకోవడాన్ని సుసాధ్యం చేయడానికి సుళభతర వాణిజ్యం కోసం అమలులో ఉన్న 1500 చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది.

పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీల ద్వారా ప్రజలపై పెనుభారం మోపింది. డిజిల్, పెట్రోల్ ధరలు పెంచింది. ప్రజలను అణచడానికి క్రూర చట్టాలను చేసింది. కశ్మీర్‌లో 370 వ ఆర్టికల్‌ను రద్దు చేసి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. సిఏఏ చట్టం ద్వారా మత మైనారిటీలకు దేశంలో నిలువ నీడలేకుండా చేస్తున్నది. దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చే దిశగా అనేక చర్యలు తీసుకుంటుంది.

భూ చట్టాల్లో, అటవీ చట్టాల్లో మార్పులు చేసి కార్పొరేట్ వర్గాలకు లాభాలు చేకూర్చుతున్నది. ప్రస్తుతం గత అటవీ చట్టాల్లో మార్పులు చేసి గ్రామ సభల నిర్ణయంతో సంబంధం లేకుండా అటవీ భూములను పెట్టుబడిదారులకు అప్పజెప్పె, 'అటవీ సంరక్షణ నియమాల' పేరిట కొత్తగా నిర్ణయం తీసికొన్నది. రాష్ట్రంలో ఎన్ఐఏ దాడులను కొనసాగిస్తున్నది. ముస్లింలు, దళితులు, ఆదివాసులపై దాడులు చేస్తున్నది. ఏక్ భారత్-శ్రేష్ట్ భారత్ అని చెబుతూ దేశంలో ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తూ దేశంలో రాష్ట్రాల హక్కులను కాల రాచివేస్తున్నది. తెలంగాణలో అధికారంలోకి రావడం ద్వారా సింగరేణి బొగ్గును, కాళేశ్వరం నీటినీ కొల్లగొట్టి అంబానీ, అదానీలకు అప్పజెప్పడానికి కుట్రచేస్తున్నది. అటవీ సంపదలను, వ్యవసాయ భూములను, హైదరాబాదు చుట్టు పక్కల భూములను సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ పెట్టుబడుదారులకు కట్టబెట్టుతుంది. రాష్ట్రంలో హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టి మత కలహాలను చేసిన చరిత్ర బీజేపీకి ఉంది. తెలంగాణాలో హిందువులు, ముస్లీంలు కలిసిమెలిసి ఉంటారు. రాష్ట్రంలో సెక్యులర్ భావాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో శాశ్వతంగా ప్రజలను విభజిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు విప్లవ, ప్రజాస్వామిక, సెక్యులర్ విలువలతో కూడిన పోరాట సామర్థ్యం కలిగి ఉన్నారు. సామ్రాజ్యవాద, భూస్వామ్య దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉంది. రాష్ట్రంలో బీజేపీ అధికారానికి వస్తే ప్రజల పోరాడే శక్తిని చంపివేసి దోపిడిదారులకు స్వర్గధామంగా మార్చివేస్తారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీనీ అధికారానికి రాకుండా ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలి.

మొన్నటి వరకు టీఆర్ఎస్‌కు, బీజేపీకి మధ్య సఖ్యత ఉండేది. బీజేపీ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలన్నింటికీ టీఆర్ఎస్ మద్దత్తు ప్రకటించింది. బీజేపీ తెలంగాణలో అధికారానికి రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో తన అధికారానికి ముప్పు ఏర్పడిందని భావించిన కేసీఆర్ బీజేపీతో ఘర్షణకు దిగాడు. దీనితో రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య తీవ్రమైన పోటీనెలకొంది.

కాంగ్రెసు పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంతో ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడంతో కాంగ్రెసు పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరచాలని నిర్ణయించింది. దానితో తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించింది. కానీ తెలంగాణాలో ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెసు పార్టీ అధికారానికి మాత్రం రాలేకపోయింది. రెండు ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెసు పార్టీ అధికారం కోసం తన సర్వశక్తులను కేంద్రీకరిస్తున్నది. అందులో భాగంగా వరంగల్‌లో పెద్ద బహిరంగ సభ జరిపి రైతు డిక్లరేషన్ ను ప్రకటించి, దాన్ని ప్రచారం చేస్తున్నది. కాంగ్రెసు పార్టీ సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వాములకు సేవ చేస్తున్న దేశంలోని పార్టీల్లో పురాతన పార్టీ. ప్రస్తుతం దేశంలో బీజేపీని ఎదుర్కోలేక బలహీనపడింది. అయితే రాష్ట్రంలో అది కొంచెం బలంగానే ఉంది.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విప్లవ శక్తులు, ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువజనులు చురుకుగా పాల్గొనగా, ప్రజలు పోరాటాల్లో కదిలారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రజల ప్రజాస్వామిక డిమాండ్లను తుంగలో తొక్కి సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గ భూస్వామ్య వర్గాల ప్రతినిధిగా పచ్చి నియంతృత్వాన్ని నెలకొల్పింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అఖండ శక్తుల్లో పుంజీడు మంది టీఆర్ఎస్ పంచన చేరారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని ఆశించిన ప్రజలు టీఆర్ఎస్ పరిపాలన చూసిన తర్వాత తాము మోసపోయామని ఆక్రోషాన్ని వెలిబుచ్చుతున్నారు.

రాష్ట్రంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడుతున్న విప్లవ పార్టీ పై టీడీపీ, కాంగ్రెసు, టీఆర్ఎస్ ప్రభుత్వాలు తీవ్ర దమన కాండ కొనసాగించాయి. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా నాయకులపై ఉపా చట్టాన్ని మోపి అరెస్టులు చేస్తున్నది. ప్రజాసంఘాలను నిషేధించ ప్రయత్నించింది. విప్లవకారులను అరెస్టులతో పాటు, బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నది. అయినప్పటికీ విప్లవ పార్టీ తీవ్ర నిర్బంధం మధ్యనే నీటిలో చేపలాగా ప్రజల్లో పని చేస్తున్నది.

సిపిఐ, సిపిఎం లు ప్రజల సమస్యలను చేపట్టి ప్రజా ఉద్యమాలను నిర్మించకుండా, పార్లమెంటరీ రాజకీయాల్లో కూరుకొని పోయి అధికార పార్టీయైన టీఆర్ఎస్‌తో జత కడుతున్నాయి. నల్గొండలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు మద్దత్తు పలికాయి. ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటాల్లో ఈ పార్టీలు మిలిటెంట్‌గా పాల్గొనక పోవడంతో అవి ప్రజల విశ్వసనీయతను పొందలేకపోయాయి. ఇవి పచ్చి రివిజనిస్టు విధానాలతో దిన దినం ప్రజలకు దూరమై పాలక పార్టీల తోకలుగా మారాయి. తెలంగాణలో ఒక్క సీటుకూడ గెలుచుకోలేని స్థితిలోకి నెట్టబడినాయి.

ఎంఎల్ పార్టీలు అంతఃహ కలహాలతో విడిపోయి బలహీన పడిపోయాయి. ఈ పార్టీలు కూడ సంఘటిత, మిలిటెంట్ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం అందించే స్థితిలో లేవు.

షర్మిల ఇంట్లో ఆస్తుల పంపకంపై అన్నతో వచ్చిన గొడవతో వైఎస్ఆర్‌సిపి పార్టీతో సంబంధాలు తెంచుకొని తెలంగాణాలో

వైఎస్ఆర్‌సిపి పార్టీని పెట్టి పాదయాత్రలు చేస్తూ బలపడాలని చూస్తున్నది. షర్మిలకు తన తండ్రి అధికారంలో ఉన్నప్పుడు బయ్యారం గనుల్లో వాటా ఉంది. ప్రస్తుతం తెలంగాణ వనరుల మీద కన్నేసి తెలంగాణలో తన తండ్రి పేరును ఉపయోగించుకుంటూ అధికారానికి రావాలని ప్రయత్నిస్తున్నది.

మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ బహుజన సమాజ్ పార్టీలో చేరి రాష్ట్రంలో పాదయాత్రలు, సభలు, సమావేశాలు జరుపుతూ దళితులకు అధికారం అని ప్రచారం చేస్తున్నాడు. ప్రవీణ్‌కుమార్ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎస్.పి గా పని చేసినప్పుడు విప్లవోద్యమాన్ని అణచడంలో ముందుభాగంలో ఉన్నాడు. అనేక బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడినాడు. తర్వాత ప్రభుత్వ అధికారిగా స్వేరో సంస్థను నిర్మించి, గురుకులాల బాధ్యత చూస్తూ దళితుల్లో ఒక సెక్షన్‌ను అత్యంత భష్టు పట్టిన వారిగా తయారు చేసాడు. వీరే ప్రస్తుతం ప్రవీణ్‌కుమార్‌కు అండదండలుగా ఉన్నారు. అంబేద్కర్ సిద్ధాంతం గురించి చెప్పే ప్రవీణ్‌కుమార్, ఆయన ప్రతిజ్ఞను కరీంనగర్‌లో చదివితే, బీజేపీ బెదిరించగా భయపడి పారిపోయాడు. అలా బీజేపీతో ధైర్యంగా పోరాడే శక్తి ప్రవీణ్‌కుమార్‌కు లేదని నిరూపించుకున్నాడు. బిఎస్‌పి ఉత్తరప్రదేశ్‌లో అధికారానికి వచ్చినప్పటికీ దళితులకు ఒరగబెట్టిందేమి లేదు. అంబేద్కర్ కుల నిర్మూలన కోసం పోరాడితే బిఎస్‌పి అధికారం పేరిట కుల ధృవీకరణ కోసం పోరాడుతున్నది.

ప్రభుత్వ నిర్బంధం, ప్రజల సంఘటిత శక్తి తగ్గిపోవడం వలన రాష్ట్రంలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెసు పార్టీలు ప్రజలను వివిధ పద్ధతుల్లో ఆకర్షించి అధికారానికి రావడానికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్ల అధికారం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇందులో అధికారంలో ఉన్న బీజేపీ, టీఆర్ఎస్‌లు ముందు భాగాన ఉన్నాయి.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో పోడు భూముల పోరాటాలు మిలిటెంట్‌గా ముందుకు వస్తున్నాయి. టీఆర్ఎస్ అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో ఆదివాసులు సేద్యం చేస్తున్న భూములన్నీ కబ్జా కాగా ఆదివాసులు తమ భూముల రక్షణ కోసం తెగించి పోరాడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలోని రామన్నగూడెం, మంచిర్యాల జిల్లాల్లో కోయపోచ గూడెంలో ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని ధైర్యంగా పోరాడుతున్నారు. ఈ పోరాటాలకు ప్రజలంతా మద్దత్తు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే అవకాశాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడ బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరిస్తున్నది. దీనితో తెలంగాణ కొంగు బంగారం అయిన సింగరేణి తన ఉనికిని కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. దీనితో కార్మికవర్గం రెండు రోజుల సమ్మెలో తన శక్తిని ప్రదర్శించింది. నిర్వాసిత సమస్య మీద గౌరవెల్లి ప్రజలు మిలిటెంట్ ఆందోళన చేపట్టారు. ఈ రకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ముందుకు వస్తున్నాయి. దోపిడి పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలు ముందుకు కదులుతున్నారు.

## మన కార్యక్రమం

### 1. రైతాంగ సమస్యలు

- ☆ గ్రామీణ ప్రాంతంలో కొత్త, పాత భూస్వాముల దోపిడి, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలి.
- ☆ వడ్డీ వ్యాపారంపై కంట్రోల్ విధించాలి.
- ☆ ఋణ మాఫికై, కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా, కాంట్రాక్టు వ్యవసాయానికి వ్యతిరేకంగా పోరాడాలి.
- ☆ గిట్టుబాటు ధర చెల్లించాలని, రైతుబంధు పథకం 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు వర్తింపజేస్తూ, కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలి.
- ☆ రైతుబంధు పేరిట భూస్వాములకు ప్రజల సొమ్మును పంచే విధానం నిలిపివేయాలి.
- ☆ భూస్వాములకు అనుకూలమైన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి.
- ☆ రియల్ ఎస్టేట్ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడాలి.
- ☆ రాష్ట్రంలో మిగులు, ప్రభుత్వ, బంజరు భూములను వ్యవసాయ కూలీలకు పంచాలి.
- ☆ కౌలు రైతులకు వ్యవసాయంలో గుర్తింపు ఇవ్వాలి. పాసుపుస్తకాలలో అనుభవదారుని కాలం తిరిగి పెట్టాలి.
- ☆ పంజాబ్ లాగా తెలంగాణలో కూడ 'మండి' వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ధాన్యానికి మద్దతు ధరలు ప్రకటించాలి.
- ☆ ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం చేయాలి.
- ☆ ప్రాజెక్టుల పేరుతో ప్రజలను నిర్వాసితులను చేయడం ఆపివేయాలి.
- ☆ పేద రైతులకు, కౌలుదారులకు ఎరువులు, పురుగు మందులు, ఇతర ఆధునిక ఉత్పత్తి పరికరాలు ఉచితంగా ఇవ్వాలి.
- ☆ ఆత్మహత్యలు చేసుకొన్న రైతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించాలి.
- ☆ పేద, మధ్యతరగతి ప్రజలకు కనీస వడ్డీ రేటుతో బ్యాంక్ ఋణాలు ఇవ్వాలి.

### 2. కార్మిక వర్గం

- ☆ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకించాలి.
- ☆ అసంఘటిత కార్మికుల, వలస కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.
- ☆ సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి.
- ☆ ఆర్టీసీ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి.
- ☆ యావత్తు ఉత్పత్తి రంగాలలో కాంట్రాక్టు కార్మికులను, ఔట్ సోర్సింగ్ కార్మికులను, క్యాజువల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి.
- ☆ ఓపన్ కాస్టులను రద్దు చేయాలి.
- ☆ డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.

☆ వస్త్ర కార్మికులు, చిన్న తరహా ఉత్పత్తిదారుల హక్కుల కోసం పోరాడాలి.

☆ చిన్న తరహా మాన్యుఫాక్చరింగ్ రంగాల హక్కుల కోసం పోరాడాలి.

☆ సంఘటిత, అసంఘటిత రంగాలలో కార్మిక సంఘాలను బలోపేతం చేసేందుకు పోరాడాలి.

☆ నిజ వేతనాల పెంపు కోసం పోరాడాలి.

☆ కాజీపేటలో రైలు కోచ్ ఫాక్టరీ ఏర్పాటు కోసం పోరాడాలి.

## 3. ఆదివాసీ

☆ ఆదివాసీ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి.

☆ గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయ సేకరణతోనే పనులు చేపట్టాలి.

☆ పెసా చట్టాన్ని 5వ,6వ షెడ్యూల్‌ని, 1/70 చట్టాన్ని, జీవో నెంబర్ 3ని అమలు చేయాలి.

☆ ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.

☆ హరితహారం పేరుతో పోడు భూముల్లో చెట్లను నాటుతూ ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూముల నుండి తరిమి వేయడానికి వ్యతిరేకంగా పోరాడాలి. పోడు కొట్టిన రైతులపై కేసులు, దాడులు నిలిపివేయాలి.

☆ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలి.

☆ రాష్ట్ర, లేదా కేంద్ర గిరిజన ప్రభుత్వ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలి.

☆ జల్-జంగల్-జమీన్ ఆత్మగౌరవం, అధికారం నినాదంతో పోరాటాన్ని కొనసాగించాలి.

☆ ఆదివాసీ ప్రాంతాల్లో సకాలంలో, వర్షాకాలంలో కూడ మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

☆ అటవీ ఉత్పత్తులపైన ఆదివాసీలకు హక్కులు కల్పించాలి.

☆ ఆదివాసీ మహిళలను మోసం చేసే ఆదివాసేతరులపై చర్యలు తీసుకోవాలి.

☆ ఐటీడీఏ లకు నిధులు ఎక్కువగా కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

☆ ఆదివాసీ ప్రాంతాల్లోకి 1976 తర్వాత వలస వచ్చిన లంబాడీలకు రిజర్వేషన్ హక్కును తొలగించాలి.

☆ ప్రపంచ బ్యాంకు నిర్దేశిత హరితహారం కార్యక్రమాన్ని రద్దు చేయాలి.

☆ బీజేపీ తీసికొచ్చిన 'నూతన అటవీ సంరక్షణ నియమాలను' రద్దు చేయాలి.

## 4. దళిత సమస్య

☆ దళితులు తమ అస్థిత్వం కోసం, ఆత్మగౌరవం జరుపుతున్న పోరాటాలను బలపరచాలి.

☆ దళితబంధు పథకాన్ని అవసరం ఉన్న, పేద దళిత ప్రజలందరికి వర్తింప చేయాలి.

☆ భూమి లేని దళితులకు ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వాలి.

☆ కుల వివక్ష సాంఘిక అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ దళితుల్లో వర్గీకరణను బలపరచాలి.

☆ మనిషి ద్వారా చేసే పారిశుధ్యాన్ని నిర్మూలించేందుకు పోరాడాలి.

## 5. మైనారిటీలు

☆ పేద, మధ్యతరగతి ప్రజలకు కనీస వడ్డీ రేటుతో బ్యాంక్ ఋణాలు ఇవ్వాలి.

☆ పేద ముస్లింలకు విద్యా, ప్రభుత్వ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లను కల్పించాలి.

☆ సీఏఏను రద్దు చేయాలి.

☆ వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాలి.

☆ ఉర్దూ భాషను రెండవ భాషగా అన్ని స్కూళ్లల్లో బోధించాలి.

☆ ఉర్దూ పత్రికలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి.

☆ సచార్ కమిటీ నివేదిక అమలు కోసం పోరాడాలి.

## 6. మహిళా సమస్యలు

☆ పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలి.

☆ మహిళలకు సమాన హక్కుల కోసం పోరాడాలి.

☆ లింగ భేదంతో నిమిత్తం లేకుండా సమాన పనికి సమాన వేతనం కోసం పోరాడాలి.

☆ మహిళలపై జరుగుతున్న హింసలు, వివక్షలు, ప్రేమోన్మాద దాడులు, లైంగిక దాడులు, వరకట్న హత్యలను ఖండించాలి.

☆ అశ్లీల సాహిత్యానికి, సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా, స్త్రీని విలాస వస్తువుగా చూపెడుతున్న వ్యాపార ప్రకటనలకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ మహిళలపై పని స్థలాల్లో వేధింపులకు, పరువు హత్యలకు, అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా, వివిధ రకాలుగా

☆ మహిళలపై జరుగుతున్న హింసలకు, వేధింపులకు వ్యతిరేకంగా పోరాడాలి.

## 7. విద్యా

☆ విద్యార్థి సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు నిర్వహించాలి.

☆ కేజీ టూ పీజీ ఉచిత విద్యా విధానాన్ని అమలు చేయాలి.

☆ విద్యను కాషాయీకరణ చేయడాన్ని వ్యతిరేకించాలి.

☆ ఫీజు రియింబర్స్‌మెంట్‌ను అమలు చేయాలి.

☆ హాస్టల్‌లో వసతి సౌకర్యాలు కల్పించాలి.

☆ కామన్ స్కూల్ విద్యా విధానంకై పోరాడాలి.

☆ ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరించాలి, పాఠశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

☆ శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి.

☆ నూతన విద్యా విధానం అమలుకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలలో రిజర్వేషన్ విధానం అమలు కోసం పోరాడాలి.

☆ టీచర్ల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి. 317 జీఓను రద్దు చేయాలి.

## 8. వైద్యరంగం

వైద్యరంగంలో కార్పొరేటీకరణ వలన వైద్యం పేద ప్రజలకు అందకుండాపోతున్నది. కరోనా తర్వాత కాలంలో వైద్యం లక్షల వ్యాపారంగా మారింది. ఈ సమస్య నుండి ప్రక్కదారి పట్టించడానికి కేసీఆర్ కిట్టు బి.పి, సుగర్ టెస్ట్‌లు అంటూ మోసపు కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతున్నది.

☆ పేద, మధ్య తరగతి ప్రజల వైద్యానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వాలి.

☆ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం రేట్లు తగ్గించాలి.

☆ కరోనాతో బాధపడుతున్న బాధితుల నుండి కార్పొరేట్ హాస్పిటల్స్ అధిక బిల్లులు వసూలు చేస్తున్న దానికి వ్యతిరేకంగా పోరాడుదాం.

☆ గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్‌సీలను బలోపేతం చేయాలి.

☆ కాంట్రాక్ట్ హెల్త్ వర్కర్స్, నర్సులను పర్మినెంట్ చేయాలి.

## 9. నిరుద్యోగం

☆ నిరుద్యోగ యువతి-యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

☆ నిరుద్యోగ యువతి-యువకులకు నిరుద్యోగ భృతిని చెల్లించాలి.

☆ నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి.

## 10. పౌర, ప్రజాస్వామిక హక్కులు

☆ పేద, మధ్యతరగతి ప్రజలకు కనీస వడ్డీ రేటుతో బ్యాంక్ ఋణాలు ఇవ్వాలి.

☆ ఎన్ఐఏ దాడులను ఆపాలి, ఉపా చట్టాన్ని, దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలి.

☆ అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన ఉద్యమకారులని బేషరతుగా విడుదల చేయాలి.

☆ పౌర, ప్రజాస్వామిక హక్కులకు గ్యారంటీ ఇవ్వాలి. ప్రజలకు సభలు, సమావేశాలు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలి.

☆ ప్రజల ప్రజాస్వామిక హక్కులపై బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల పీడనకు వ్యతిరేకంగా పోరాడాలి.

**11.** ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, ప్రభుత్వ ఫండ్స్‌ను మింగుతూ కోట్లకు పడగెత్తిన టీఆర్ఎస్ నాయకుల అక్రమ ఆస్తులను ప్రజలకు పంచాలి.

### ప్రియమైన కామ్రేడ్స్

రాష్ట్రంలో వర్గ వైరుధ్యాలు తీవ్రతరమవుతున్నాయి. భూమి, నిర్వాసిత, నిరుద్యోగం, ఎల్‌పీజీ విధానం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో పట్టణీకరణ పెరుగుతూ మురికి వాడలు వెలసి అందులో నివసించే ప్రజల సమస్యలు పెరుగుతున్నాయి. కుల వివక్ష సంఘటితమై కుల దురహంకారం తీవ్రస్థాయిలో పెచ్చరిల్లుతున్నది. బూర్జువా రాజకీయ పార్టీలు కులం, డబ్బుతో ఓట్లు కొంటున్నాయి. అధికారంలో ఉన్న పార్టీలు పచ్చి ఫాసిస్టు పరిపాలన చాటున విదేశీ కంపెనీలు రాష్ట్రంలో చొరబడి రైతాంగం భూములను కబ్జా చేస్తున్నాయి. హైటెక్ హబ్‌లు, ఫార్మా, ఇతర కంపెనీల పేరిట హైదరాబాద్, రంగారెడ్డి చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రభుత్వ సహకారంతో, రైతుల భూములు విదేశీ, స్వదేశీ పెట్టుబడి దారులు అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఎన్ఆర్ఐలు, వ్యవసాయం చేయని భూస్వాములు తోటలు, ఫామ్ హౌజ్‌ల పేరిట రైతాంగం భూములను ఆక్రమిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వ్యవసాయ భూములు నివాస స్థలాలుగా మారుతున్నాయి. రింగు రోడ్లు, హైవేల వలన రైతాంగం భూములు కోల్పోతున్నారు.

ఏ కోణంలో చూసినప్పటికీ రాష్ట్రంలో భూమి సమస్యతో రైతాంగం దివాళ తీస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ విప్లవం జరగకుండా రైతాంగం ఈ సమస్యల నుండి బయటపడడం సాధ్యం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో రాజ్యం సహకారంతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న ముఠాను దెబ్బతీయకుండా వ్యవసాయ విప్లవాన్ని ముందుకు తీసికెళ్లడం వీలు కాదు. గత నాలుగు దశాబ్దాలుగా రాష్ట్రంలో వ్యవసాయ విప్లవం జరిగి భూస్వాముల, పెట్టుబడిదారుల పునాదులు కదిలిపోగా, వీటిని మళ్ళీ పునరుద్ధరించడానికి పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో దెబ్బతిన్న బడా భూస్వాముల అధికారం స్థానంలో పోలీసుల సహకారంతో పాత, కొత్త భూస్వాములు, కాంట్రాక్టర్లు, గ్రామ పరిపాలక వర్గం, గుండాలు కలిసి ఒక వ్యవస్థగా ఏర్పడి గ్రామ ప్రజలను అన్ని రకాలుగా పీడిస్తున్నారు. పోలీసు స్టేషన్లే పంచాయితీలు చేసే అడ్డాలుగా మారాయి. ఈ దోపిడి ముఠా (క్లిక్) గ్రామీణ ప్రాంతాల్లో సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బడా బూర్జువా, భూస్వాముల ప్రయోజనాలను కాపాడడంలో ప్రజలను అణచివేస్తుంది. ఈ ముఠాను నిర్మూలించకుండా రైతాంగానికి విముక్తి

## *2022 జులై 28 నుండి ఆగస్టు 3 వరకు*

## *అమరుల సంస్మరణ వారాన్ని పాటించండి!*

**భారత విప్లవ నిర్మాతలు, మహోపాధ్యాయులు,**

**మన పార్టీ సంస్థాపక నాయకులు**

**కామ్రేడ్ చారు మజుందార్ 50వ వర్ధంతి,**

**కామ్రేడ్ కన్హయ్ చటర్జీ 40వ వర్ధంతులను**

**గొప్ప విప్లవ స్ఫూర్తి, విప్లవ సంకల్పంతో నిర్వహించండి!**

# భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేసే లక్ష్యంతో

# శత్రు వ్యూహాత్మక 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఓడించండి!

*పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ కమాండర్లు, యోధులకు, వివిధ విప్లవ ప్రజా నిర్మాణాలకు,*

*కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, సమస్త పీడిత ప్రజానీకానికి*

*సీ.పీ.ఐ. (మావోయిస్టు) కేంద్రకమిటీ పిలుపు!*

---

లేదు. ఈ ముఠాను దెబ్బతీసి గ్రామాల్లో రైతాంగ అధికారాన్ని నిలబెట్టడానికి వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలి.

నేడు కార్మికవర్గం ఎక్కువ భాగం అసంఘటిత రంగం రూపంలో ఉంది. ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులను సంఘటితం చేసి వారి హక్కుల కోసం పోరాడాలి. సింగరేణి, ఆర్‌టీసీ ఇతర సంఘటిత కార్మికుల పోరాటాలకు నాయకత్వం అందించాలి. విద్యార్థులు, యువజనులు మహిళలు, ఉపాధ్యాయులను కూడగట్టి వారి సమస్యలపై పోరాటాలు కొనసాగించాలి. నూతన వ్యవసాయ విప్లవాన్ని కొనసాగించాలి. ఈ కార్యక్రమం గరిష్ట కార్యక్రమంగా ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని, కనీస కార్యక్రమంతో అనుసంధానించుకొని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వినియోగించుకొని రాష్ట్రంలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసికొని పోవాలి. ఈ కనీస కార్యక్రమం పై కలిసి వచ్చే శక్తులన్నింటినీ కలుపుకొని విశాల ఐక్యసంఘటన ఏర్పరిచి సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్మించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది.

### కుల వ్యవస్థ పుట్టుక

# బ్రిటీషు పాలన ప్రభావం, కుల వ్యతిరేక ఉద్యమాలు

## వర్గ విభజన మరియు కుల వ్యవస్థలో కలిగిన మార్పులు

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార డాక్యుమెంటు నుండి (కుల సమస్య మన దృక్పథం)**

వలస పరిపాలన బ్రాహ్మణీయ హిందూ వ్యవస్థను, అసమానతలతో కూడిన కులవ్యవస్థను గణనీయమైన మార్పుకు గురిచేసినా మౌలికంగా మార్చలేదు. సరికదా సాంప్రదాయకమైన స్థానిక ఆచారాలను విస్మరించి కులవ్యవస్థను న్యాయవ్యవస్థలో చొప్పించడం ద్వారా నిజానికి అది, దానికి కొత్త ఊపిరులూదింది. శాస్త్రాలకు భాష్యం చెప్పడానికి, వాటిని అన్వయించడానికి బ్రాహ్మణ పండితులను వలస పాలకులు బ్రిటీషు న్యాయమూర్తులకు సలహాదారులుగా నియమించారు. 'ఇతర కులాలకు స్థిరపడి ఉన్న హక్కుల' పేరిట వారు అంటరాని వారికి ఆలయ ప్రవేశం నిరాకరించారు. కుల వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని గౌరవించడం పేరిట బ్రిటీషు న్యాయస్థానాలు కులపరమైన హక్కులను ఆమోదించాయి. కుల కట్టుబాట్లను అతిక్రమించడానికి వ్యతిరేకంగా క్రమశిక్షణా చర్యలు తీసుకొనే అధికారం కులాలకు ఉండడాన్ని అవి ఆమోదించాయి. సంస్కృత అధ్యయనాన్నీ, సంస్కృత గ్రంథాలను ఇంగ్లీషులోకి అనువదించడాన్ని బ్రిటీషువారు ప్రోత్సహించారు. వారు అందుకవసరమైన ఆర్థిక సహాయం చేశారు. వారు ఆర్యజాతి (race) యొక్క యూరోపియన్ మూలాలను నొక్కిచెబుతూ, కులం పుట్టుకపై జాతిపర సిద్ధాంతాన్ని(racist theory), కులం యొక్క జాతిపరమైన స్వచ్ఛతను (racial purity) ప్రచారం చేశారు.

ఏదేమైనప్పటికీ, తమ పాలనను సుసంఘటితం చేసుకోవడం కోసం, భారతదేశంపై దోపిడీని తీవ్రతరం చేయడం కోసం 19వ శతాబ్దంలో వలసపాలన ప్రవేశపెట్టిన ఆర్థికపరమైన మార్పులు గ్రామీణ ప్రాంతాల్లోని ఉత్పత్తి సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. వివిధ రూపాలలో నూతన వర్గాలను సృష్టించాయి. వలస పాలకులు భూమిని సరుకుగా మార్చడం, అన్ని కులాలకు చెందిన వారికి తరతమ స్థాయిల్లో భూమి అందుబాటులోకి రావడం, జమీందారీ పద్ధతి, రైత్వారీ పద్ధతి మొదలైన శిస్తు వసూలు పద్ధతులను ప్రవేశపెట్టడం, రైల్వేలు, పోర్టులు, రహదారులు, జౌళి పరిశ్రమలను ప్రవేశపెట్టడం, రక్షణ సంబంధమైన పనులు, వలసవాద విద్యావిధానం, ఉమ్మడి పౌర, నేర స్మృతులు ప్రవేశపెట్టడం వలన వారి అధికార యంత్రాంగం కులవ్యవస్థను తీవ్రంగానే ప్రభావితం చేసింది. సమాజంలో కులవ్యవస్థ నిర్వహించే పాత్రను కొంత మార్చడంతో పాటు కుల వ్యవస్థ వ్యతిరేక ఉద్యమాలు తలెత్తడానికీ, కులవ్యవస్థ సడలిపోవడానికి కావలసిన భౌతిక పరిస్థితులు కొంతవరకు సృష్టించబడినాయి.

బ్రిటీషు పాలకులు తమ వలస పాలనకు మద్దతును కూడగట్టడం కోసం, ప్రత్యేకించి, 1857 మహత్తర ప్రథమ భారత సంగ్రామం తరువాత, విభజించి పాలించే విధానాన్ని అమలు చేశారు. మిషనరీల ద్వారా పీడిత కులాలు క్రైస్తవ మతంలోకి మారడాన్ని వారు ప్రోత్సహించారు. మరోవైపు పీడిత కులాలు ప్రధానంగా దళితులు హిందూ మతంలోని వివక్షత, అంటరానితనం వంటి అమానవీయమైన దురాచారాలను భరించలేక క్రైస్తవ మతంలోకి వెళ్ళారు. పీడక కులాల వారు కూడా విద్య, వైద్యం వంటి ప్రయోజనాలనాశించి క్రైస్తవంలోకి మారారు. 1901 నుండి ప్రారంభించిన జనాభా లెక్కల సేకరణలో ప్రజల కులాల వివరాలను కూడా నమోదు చేశారు. తమ తమ కులాలను పీడక కులాలుగా నమోదు చేయించుకోవడం కోసం, వివిధ కులాలు కులసభల ద్వారా, కుల పత్రికల ద్వారా ప్రాంతాలవారీగా సంఘటితం కావడానికి ఇది దారితీసింది.

ఉత్తర భారతదేశంలోని కాయస్థ కులానికి, కేరళలోని నాయర్ కులానికి చెందిన సంస్కర్తలు తమ కులాల్లోని కాలంచెల్లిన కట్టుబాట్లకు స్వస్తిచెప్పి, వలస పాలనలో అందుబాటులోకి వచ్చిన నూతన అవకాశాలకు అనుగుణంగా సర్దుబాటు కావడం కోసం కులాచారాల్లో మార్పులు తేవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. పీడిత కులాలలో కూడా, మైలపరిచేవిగా, హీనపరిచేవిగా పరిగణించేటటువంటి వృత్తులను మానడం కోసమూ, పీడక కులాల ఆచార వ్యవహారాలను అలవరచుకొని ఉన్నతస్థాయి హోదా పొందాలని ప్రయత్నించడం కోసమూ ఆ కులాలలోని పెటీబూర్జువా సెక్షన్లు తమ కులసంఘాలను సమీకరించాయి. చివరకు బ్రాహ్మణేతర ఉద్యమాల, సంస్కర్తల ఒత్తిడితో బ్రిటీషువారు చెరువులు, స్కూళ్లు, బావులు మొదలైన బహిరంగ ప్రదేశాల(public places)ను (ప్రభుత్వ నిధులతో నిర్వహించబడేవి) అన్ని కులాలకు, అన్ని వర్గాలకు అందుబాటులోకి తెస్తూ తీర్మానాలూ, చట్టాలూ చేయక తప్పలేదు. అయితే వాటిని అమలు చేయడం కోసం వారు పెద్దగా చేసిందేమీ లేదు.

బ్రిటీషువారు తాము ప్రవేశపెట్టిన భూయాజమాన్య పద్ధతుల్లో నిజమైన సాగుదార్ల అనుల్లంఘనీయమైన హక్కులను విస్మరించారు. చాలా ప్రాంతాలలో దళారులు, సాగుదార్లు కానివారు, సాంప్రదాయికంగా ఉత్పత్తిలో ఒక భాగాన్ని వాటాగా మాత్రమే కలిగినవారు భూమికి పూర్తి యజమానులైపోయారు. జమీందారీ ప్రాంతాలలోని శూద్ర రైతులు భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన కౌలుదారులుగా మారిపోయారు. ఇతర ప్రాంతాలలో

భూయజమానులైన రైతుల వర్గమొకటి ఆవిర్భవించింది. అయితే ఈ వర్గంలో కూడా పెద్ద రైతులు లాభపడగా అసలైన సాగుదార్లు కౌలుదార్లుగా, భాగస్వామ్య రైతులుగా మారారు. సూద్ర రైతాంగం ధనిక రైతులలో ఎగువ సెక్షన్‌గా, మధ్యతరగతి, పేద రైతులలో దిగువ సెక్షన్‌గా ఏర్పడ్డారు. తీవ్రతరమైన దోపిడీకి కరువుకాటకాలు, ఇతర సంక్షోభాలు తోడుకాగా వ్యవసాయ కులాలన్నింటిలోని రుణగ్రస్తులైన రైతులు భూమిలేనివారిగా దిగజారిపోయారు. చేతివృత్తులవారిలోని ఒక విభాగం కూడా భూమిలేని కూలీలుగా మారారు. 19వ శతాబ్దంలో పలు కింది వెనుకబడిన, దళిత కులాల నుండి గ్రామీణ నిరుపేద వర్గం, భూమిలేని లేదా పేదరైతాంగం ఆవిర్భవించింది. ఈ వెనుకబడిన, దళితకులాల నుండి పారిశ్రామిక ఉత్పత్తితో ముడిపడిన కార్మికవర్గం కూడా ఆవిర్భవించింది. ఈ కులాలలోని ఒక చిన్న సెక్షన్లు కూడా చిన్న కాంట్రాక్టర్లుగా, వ్యాపారులుగా మారి సాంఘికంగా ఉన్నత స్థాయికి ఎదిగే, భూములు సంపాదించుకునే అవకాశాలు లభించాయి. విద్యావకాశాలూ, సైనిక సర్వీసులు, ప్రాథమిక సౌకర్యాల (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)తో పాటు జనపనార పరిశ్రమల పనులలోకి, ప్రభుత్వ యంత్రాంగాలలోకి ప్రవేశించే అవకాశాలు అందుబాటులోకి రావడంతో వెనుకబడిన, దళిత కులాలలో పెటీబూర్జువా వర్గం కూడా వృద్ధిచెందింది. ఇలా ఏర్పడిన ఆ పెటీబూర్జువా వర్గం, ప్రభుత్వోద్యోగాల పైన బ్రాహ్మణులకున్న గుత్తాధిపత్యం తమ అవకాశాలకు ఆటంకంగా ఉన్నదని గుర్తించింది. బ్రాహ్మణులు తదితర పీడక కులాలకు ఉన్న సాంప్రదాయిక విద్యవలనా, సామాజికంగా, ఆర్థికంగా శక్తివంతమైన స్థితి వలనా, వారు అనతికాలంలోనే పాశ్చాత్య విద్యనభ్యసించి పరిపాలనా యంత్రాంగంలోనూ, న్యాయవ్యవస్థలోనూ అధిక భాగం ఉద్యోగాలను ఆక్రమించగలిగారు. ఈ విధంగా పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టడం వలన బ్రాహ్మణులు వలస అధికార యంత్రాంగంపై గుత్తాధిపత్యం సంపాదించడానికి తోడ్పడింది.

## బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమాలు

బ్రాహ్మణేతర కులాలలో నూతన వర్గాలు అభివృద్ధి చెందడమనేది ఆ కులాలలో ప్రజాస్వామిక చైతన్యం వృద్ధిచెందడానికి దారితీసింది. బ్రాహ్మణీయ ఫ్యూడల్ ఆధిపత్యానికి, దోపిడీకి వ్యతిరేకంగా, శూద్ర, అతిశూద్ర కులాలను సమీకరించడం ద్వారా, 19వ శతాబ్దం చివరలో దక్షిణ, పశ్చిమ భారతదేశంలో బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమాలు ముందుకు వచ్చాయి. ఈ ఉద్యమాలు కులపీడనకు సంబంధించిన వివిధ అంశాలపైనా, మూఢాచారాల పైనా, కులపరమైన, ఫ్యూడల్ సంబంధమైన ఆధిక్యత, హక్కుల పైనా, పదవుల వంశపారంపర్య స్వభావం పైనా, సంస్కృతంపై ఆధారపడిన విద్య మొదలైన వాటిపైనా కేంద్రీకరించాయి. కులపీడనను వివరించడానికి గానూ ద్రవిడ జాతిని జయించిన ఆర్య-దురాక్రమణ దారులుగా బ్రాహ్మణులను వ్యాఖ్యానించే జాతిపరమైన (racial) కులపుట్టుక సిద్ధాంతాన్ని ఈ ఉద్యమం ముందుకు తెచ్చింది. విద్యారంగంలో, ప్రభుత్వోద్యోగాలలో, చట్టసభలలో బ్రాహ్మణుల గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకించే పోరాటానికీ, జిల్లాబోర్డులో ప్రాతినిధ్యం సంపాదించి దానిపై అదుపు సాధించడం కోసం చేసే పోరాటానికీ పరిమితం కావాలని ఈ బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమంలోని మితవాద ధోరణి భావించింది. జస్టిస్ పార్టీ, బ్రాహ్మణవాద వ్యతిరేక పార్టీ, యూనియనిస్టు పార్టీ (పంజాబు) ఈ ధోరణికి చెందినవే. ఇతర చోట్ల కూడా ఆర్యసమాజ్, గుజరాత్‌లో పాటిదార్‌లు, రాజ్‌పూత్ గ్రూపులు ఈ ధోరణికి ప్రాతినిధ్యం వహించాయి. బీహార్‌లోని త్రివేణిసంఘ్ కూడా మూడు ప్రధానమైన పాత శూద్రకులాలైన యాదవ, కుర్మి, కోయిరిలకు మాత్రమే పరిమితమైంది. ఈ ధోరణి దళిత, ఇతర పీడిత కులాల ఆకాంక్షల పట్ల, అవసరాల పట్ల సానుభూతి చూపలేదు.

అదే సమయంలో పశ్చిమ, దక్షిణ భారతదేశంలోని చాలా ప్రాంతాలలో బ్రాహ్మణేతర ప్రజానీకం వలస పాలనకు సామాజిక ఆధారంగా ఉండిన ఫ్యూడల్ ఉన్నత వర్గంతోనూ, వడ్డీవ్యాపారులతోనూ వైరుధ్యాన్ని కలిగి ఉండింది. ఈ ఫ్యూడల్ ఉన్నత వర్గాలలో, వడ్డీవ్యాపారులలో ఎక్కువ మంది అత్యున్నత కులాలకు, ప్రత్యేకించి, బ్రాహ్మణ కులానికి చెందినవారే ఉండినారు. వీరికి ఈ ప్రాంతాలలోని పాలనా యంత్రాంగంపై సైతం గుత్తాధిపత్యం ఉండింది. అందువల్ల మరింత రాడికల్‌గా, విశాల ప్రాతిపదిక కలిగి ఉండిన, సంపూర్ణమైన కులవ్యతిరేక వైఖరిని కలిగి ఉండిన బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమానికి చెందిన ఒక సెక్షన్ కులవ్యవస్థను దాని అంతస్థుల వ్యవస్థతో, విధులతో సహా మొత్తంగా తిరస్కరించింది.

### పూలే-సత్యశోధక సమాజ్ :

1873లో, జ్యోతీబాపూలే పూనాలో 'సత్యశోధక్ సమాజ్'ను ఏర్పాటు చేయడంతో, మహారాష్ట్రలో బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమం ఒక నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకుంది. పూలే మాలి కులానికి (కూరగాయలు పండించి అమ్ముకునే) చెందిన ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టారు. క్రైస్తవ మిషనరీ పాఠశాలలో చదువుకున్నారు. స్వేచ్ఛ, సమానత్వం వంటి పాశ్చాత్య ఆదర్శాలతో, ప్రత్యేకించి, అమెరికాకు చెందిన ఉదారవాది టామ్‌పెయిన్ రచనలతో ఉత్తేజితుడై పూలే సాంఘిక సంస్కరణలు చేపట్టారు.

పీష్వా పీడకుల పాలనను అంతం చేసిన బ్రిటీషు పాలకులు పెట్టుబడిదారీ అభివృద్ధిని, అలాగే అన్ని కులాలకు పాశ్చాత్య ఆలోచనను అందించారు. ఆ కాలంలోని చాలామంది తూర్పు దేశాల మేధావుల వలెనే, పూలే కూడా పాశ్చాత్య పెట్టుబడిదారీ విధానం నుండి చాలా ఆశించారు. ప్రజలలోని పీడిత సెక్షన్లలోనూ, బొంబే కార్మిక వర్గంలోనూ, రైతాంగంలోనూ, పూనాలో ఆ చుట్టు ప్రక్కలా ఉన్న అంటరాని వారిలోనూ పూలే తన కృషిని కేంద్రీకరించారు. 'షేట్‌జీ-భాట్‌జీ' వర్గం (వడ్డీవ్యాపార, పురోహిత వర్గం) ప్రజలను, ప్రత్యేకించి, రైతాంగాన్ని ఎన్ని విధాలుగా మోసగిస్తుండిందో ఆయన తన పాటలు, పుస్తకాలు, నాటికల ద్వారా వెలుగులోకి తెచ్చారు. ప్రజల భాషలో, కొట్టొచ్చినట్టుగా ఉండే శైలిలో ఆయన రచనలు చేశారు. ఆర్య దురాక్రమణ దారులు స్థానిక రైతాంగాన్ని మోసగించి రైతురాజైన బలిరాజు పాలనను ఓడించి బానిసలను గావించారన్న బహుళ ప్రాచుర్యం పొందిన జానపద కథ

సహాయంతో, జాతిపరమైన కులవ్యవస్థ పుట్టుక సిద్ధాంతాన్ని వ్యాఖ్యానించి, సత్యశోధక్ సమాజ్ రైతాంగంతో సంబంధాలు ఏర్పర్చుకుంది. సత్యశోధక్ సమాజ్ బ్రాహ్మణ పురోహితులు చేసే పెళ్లితంతును తిరస్కరించింది. స్త్రీలకోసం పాఠశాలలను, అనాధలైన స్త్రీలకు ఆశ్రమాన్ని ప్రారంభించింది. విధవలకు గుండ్లు గీయరాదని నిర్ణయించుకున్న మంగలుల సమ్మెకు నాయకత్వం వహించింది. అంటరానివారి కోసం పాఠశాలలు ప్రారంభించింది. మంచినీటి బావులను వారికి అందుబాటులోకి తెచ్చింది. ఫూలే మార్గదర్శకత్వంలో, ఎన్.ఎమ్. లోఖాండే బాంబే జౌళి కార్మికుల మొట్టమొదటి సంస్కరణవాద సంస్థ 'మిల్‌హాండ్స్ అసోసియేషన్'ను ఏర్పాటు చేశారు. రైతాంగంలో ఆధునిక వ్యవసాయ వ్యాప్తి కోసం ఫూలే కృషి చేశారు. కాలువ నీరు ఉపయోగించరాదన్న మూఢవిశ్వాసానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆయనే స్వయంగా ప్రయోగాత్మకంగా నీటిని సాగుకు ఉపయోగించి ఇతరులకు మార్గదర్శి అయ్యారు. సహకార సంస్థలనేర్పాటు చేయడాన్ని ఆయన హృదయపూర్వకంగా సమర్థించారు. నిజానికి సత్యశోధక్ సమాజ్ కార్యక్రమంలో అది ఒక ముఖ్యమైన అంశం. మొట్టమొదటిసారి ఫూలేనే శూద్ర రైతాంగపు పునరుజ్జీవనానికి ప్రతీకగా శివాజీని ఉపయోగించారు. మరాఠీ భాషలో విద్యాబోధన కోసం, పాలనా యంత్రాంగంలో వంశపారంపర్య పదవుల రద్దు కోసం ఆయన పోరాడారు. ఫూలేకు గల ప్రజాస్వామిక దృక్పథం, ఆయన రైతాంగంతో నిలకడగా మైత్రి నెరిపేందుకు దోహదం చేసింది. ఆయన కార్యక్రమం బ్రాహ్మణ్యం పైన, షెట్‌జీ-భాట్‌జీ వర్గపు దోపిడీ పైన ఎక్కుపెట్టబడింది. సత్యశోధక్ సమాజ్ కార్యక్రమం, రైతాంగపు ప్రయోజనాలను ప్రతిబింబించింది.

ఫూలే మరణానంతరం కూడా అహమద్‌నగర్, సతారా, కొల్హాపూర్ జిల్లాలలో సత్యశోధక్ సమాజ్ కార్యకలాపాలు కొనసాగాయి. బేరార్ ప్రాంతంలోని అమరావతికి కూడా దాని కార్యకలాపాలు విస్తరించాయి. సత్యశోధక్ సమాజ్ 'తమాషా' బృందాల ప్రచారం, 1919-22లో సతారాలో, 1930లో బుల్దానాలో రైతాంగం తిరగబడడానికి దారితీసింది. ఆనంద్‌స్వామి నాయకత్వాన రైతాంగం కౌలు తగ్గింపును డిమాండ్ చేసింది. బ్రాహ్మణులను, దేవతలను దూషించింది, వడ్డీవ్యాపారులను దండించింది, బ్రిటీషు ఖజానాలను జప్తు చేసుకుంది, పోలీసు స్టేషన్లపై దాడి చేసింది. వాస్తవానికి రైతాంగం గ్రామీణ ప్రాంతాలలోని భూస్వామ్య అధికారం పైన, బ్రిటీషు అధికారం పైన అన్ని విధాలా దాడి చేసింది. తద్వారా భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యాన్ని మేల్కొలిపింది. బ్రాహ్మణేతరులలోని భూస్వామ్య వర్గం ఈ కార్యకలాపాలను సమర్థించకపోగా, ఖండించింది. ఈ ఉద్యమాలు పశ్చిమ మహారాష్ట్రలో బ్రాహ్మణ భూస్వాములు గ్రామాలు వీడిపోవడానికి దారితీశాయి. 1940లలో, భూస్వాముల, వడ్డీవ్యాపారుల కూటమికీ, బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలకు ఈ తిరుగుబాట్లు బాటవేశాయి కూడా. 1940ల నాటి ఉద్యమంలో నానాపాటిల్ సమాంతర ప్రభుత్వాన్ని-పాత్రిసర్కార్-ఏర్పాటు చేశారు. తరువాతి కాలంలో బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమంలోని ఈ ధోరణి పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీలోనూ, లాల్ నిషాన్ పార్టీలోనూ కలిసిపోయింది. జవాల్కర్, నానాపాటిల్‌లు భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. బహుళ ప్రజాదరణ పొందిన సత్యశోధక్ సమాజ్ కార్యక్రమం పట్ల అసంతృప్తి చెందిన భూస్వామ్య, ధనిక రైతాంగ సెక్షన్లు 1915లో బ్రాహ్మణవాద వ్యతిరేక పార్టీని ఏర్పాటు చేసి జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీచేసి శాసనసభలో ప్రవేశించారు. 1920లలో ఈ పార్టీ తిలక్‌ని, కాంగ్రెస్‌ని గట్టిగా వ్యతిరేకించింది. 1930లలో ఈ పార్టీలోని ఒక పెద్ద సెక్షన్ కాంగ్రెస్‌లో చేరి సహకార సంఘాల అధిపతులుగా మారి, మరాఠా దురహంకార చైతన్యాన్ని పెంపొందింపజేశారు. సత్యశోధక్ సమాజ్ కులవ్యవస్థను, ఫ్యూడలిజాన్ని కొంతవరకు సంస్కరించగలిగింది.

## పెరియార్ ఆత్మగౌరవ ఉద్యమం :

ఒకప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలో మతపరమైన, ఆర్థికపరమైన అధికారం బ్రాహ్మణ కులాల చేతుల్లోనే ఉండేది. ఆ ప్రెసిడెన్సీలో ఆధునిక విద్య, పరిపాలనా రంగాలలో కూడా బ్రాహ్మణులు కేంద్రీకరించబడి ఉండేవారు. ఈ పరిస్థితులలో దిగువ కులాల్లో శైశవావస్థలోని బూర్జువా వర్గం, విద్యావంతులైన మేధావులు ఆవిర్భవించడంతో, తమిళనాడులో బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమం తలెత్తింది. స్త్రీవిద్య, వివాహ సంస్కరణలు, అంటరానితనం నిర్మూలన, భిన్న కులాలు కలిసిమెలిసి ఉండాలని చురుకుగా ప్రోత్సహిస్తుండిన సామాజిక సంస్కరణ ఉద్యమం తమిళనాడులో బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికింది. మద్రాసు హిందూ సోషల్ రిఫామ్ అసోసియేషన్ (1892) రూపంలోని ఈ ఉద్యమంలో మేధావులలోని ప్రగతిశీల విభాగాలు పాల్గొన్నాయి. పీడిత కులమైన కల్లుగీత నాడార్‌లు వర్తకం ద్వారా ఆర్థికంగా ఉన్నతులయ్యారు. 1899లో శివకాశి సమీపంలో, పట్టణ నాడార్‌లు ఒక దేవాలయంలో ప్రవేశించాలని విఫలయత్నం చేశారు. దీనితో భూస్వామ్య మారవార్ (Feudal Maravars)లకూ, నాడార్‌లకూ మధ్య హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. సామాజిక విభజన వలన, సాంప్రదాయికమైన అసమానతలకు, సామాజిక అంతస్తుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు పీడిత కులాలు జాగృతం అవుతున్నాయనడానికి ఇది తార్కాణం. కులపరమైన నియోజకవర్గాల ద్వారా శాసనసభలలో ప్రాతినిధ్యం సంపాదించాలనీ, ప్రాపకాన్ని ఉపయోగించి పాలనా యంత్రాంగంలో పదవులు సంపాదించాలనీ కోరుకున్న జస్టిస్ పార్టీ ఏర్పాటుకు ఈ ఉద్యమం దారితీసింది.

జస్టిస్ పార్టీ బలమైన బ్రిటీషు అనుకూల వైఖరిని కలిగి, బ్రాహ్మణేతర పీడక కులాలలోని బడా భూస్వాముల, వ్యాపారుల ప్రయోజనాలకు స్పష్టంగా ప్రాతినిధ్యం వహించింది. కాగా, ఇ.వి. రామస్వామి 'పెరియార్' నాయకత్వం వహించిన, మరింత ప్రజా పునాదిని కలిగిన
ం ా డ ి స ్ ల ్
ఉద్యమమైన ఆత్మగౌరవ ఉద్యమం (self-respect movement) పాలనా పరమైన పదవుల విషయంలో బ్రాహ్మణేతర కులాల ప్రయోజనాల పరిరక్షణకు మాత్రమే పరిమితం కాలేదు. ఇంకా ముందుకు పోయి అది కుల వ్యవస్థ పైన, బ్రాహ్మణీయ హిందూ మతం మీద పూర్తిస్థాయి దాడిని సాగించింది.

పెరియార్, 1879లో ఈరోడ్ లోని ఒక సంపన్న నాయకర్ కుటుంబంలో జన్మించారు. స్థానిక సహాయ నిరాకరణోద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 1924లో అంటరాని కులాల ఆలయ ప్రవేశం కోసం జరిగిన వైకం సత్యాగ్రహంలో ఆయన పాల్గొన్నారు. గాంధీ ఆ వ్యవహారంలో జోక్యం చేసుకుని, అది హిందువుల అంతర్గత విషయంగా వ్యవహరించడంతో, పెరియార్ కాంగ్రెస్ సనాతనవాద నాయకత్వాన్ని దుయ్యబట్టారు. 1925లో కాంగ్రెస్ బ్రాహ్మణేతరుల ప్రత్యేక ప్రాతినిధ్యానికి మద్దతునివ్వడానికి సుముఖంగా లేకపోవడంతో, పెరియార్ కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి, ఆత్మగౌరవ ఉద్యమాన్ని ('సుయ మరియాదై ఇయక్కమ్') ప్రారంభించారు. పెరియార్ ఆరంభించిన ఉద్యమం మద్రాసు రాష్ట్రంలోని తమిళ ప్రాంతాల్లో కేంద్రీకృతమయింది. అభివృద్ధి చెందుతున్న కార్మికవర్గం, మధ్యతరగతి, వర్తకుల నుండి ఈ ఉద్యమానికి మద్దత్తు లభించింది. ప్రత్యేకించి, ఈరోడ్, మధురై, కోయంబత్తూర్, సేలం, తిరుచిరాపల్లి, ట్యుటికోరన్ తదితర పట్టణ ప్రాంతాలలో ఈ ఉద్యమానికి విస్తృతమైన మద్దత్తు లభించింది. ఈ ఉద్యమం అంటరానివారితో సహా పీడిత కులాల వారందరినీ ఉద్దేశించినది. స్త్రీలను, యువజనులను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారు. 'కుడి అరసు' అనే పత్రికను నడిపారు. కేవలం బ్రాహ్మణుల పైన మాత్రమే గాక మతం, మూఢాచారాలు, కులవిభజనలు, కులపరమైన హక్కులకు వ్యతిరేకంగా కూడా ఈ ఆత్మగౌరవ ఉద్యమం నాస్తిక దృక్పథంతో కూడిన మిలిటెంటు దాడి సాగించింది. పీడిత కులాలలో ఆత్మగౌరవం, సమతా భావాలను రేకెత్తించాలని పెరియార్ వాంఛించారు. తమిళ భాషను గర్వించ దగినదిగా కీర్తిస్తూ వారు సంస్కృత భాషను వ్యతిరేకించారు. పెళ్లిళ్లలో బ్రాహ్మణ పురోహితులను వినియోగించడాన్ని నిషేధించాలని ప్రచారం చేసి, ఆత్మగౌరవ వివాహాలను ప్రాచుర్యంలోకి తెచ్చారు. 'రాలి' ('Rali')ని వ్యతిరేకించి కులాల పేర్లను ఉపయోగించడాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. రామాయణం వంటి పురాణ ఇతిహాసాలను గేలిచేశారు. పెరియార్ శైలి సూటిగా ఉండేది, ప్రచార స్వభావం కలిగినది, అత్యంత జనాకర్షకమైనది. మతం పట్టును బద్దలుకొట్టి, అన్ని కులాల మధ్య సమానత్వం కోసం పోరాడి ఈ ఉద్యమం భౌతికవాదానికి మార్గాన్ని సుగమం చేసింది. వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగానూ, రైతాంగ సమస్యల పైనా ఆత్మగౌరవ ఉద్యమం ప్రచార కార్యకలాపాలను చేపట్టింది.

కమ్యూనిస్టుల ప్రభావం వలన, పెరియార్ రష్యా పర్యటన ప్రభావం వలన 1930లలో తమిళనాడులోని ఆత్మగౌరవ ఉద్యమం సోషలిజాన్ని సమర్థించింది. శింగారవేలు వంటి కమ్యూనిస్టులు వీరి పత్రిక ద్వారా భౌతికవాద తత్వశాస్త్రాన్ని, సోషలిజాన్ని ప్రచారం చేశారు. ఆత్మగౌరవ ఉద్యమంలో రెండు ధోరణులు చురుగ్గా ఉండేవి. ఒక ధోరణి సాంఘిక సంస్కరణలకు మాత్రమే పరిమితం కావాలని కోరుకున్నది. కాగా, రెండవ ధోరణి పెట్టుబడిదారీ విధాన వ్యతిరేక ప్రచారాన్ని, కార్యకలాపాలను కూడా చేపట్టాలని కోరుకున్నది. క్రమం తప్పకుండా జరిగే తమ మహాసభలతో పాటు, ఆత్మగౌరవ సోషలిస్టులు రైతాంగ సమస్యలపై వారిని సంఘటితం చేసే కృషిని కూడా చేపట్టారు. సిపిఐ నాయకుల ప్రభావంతో, ఆత్మగౌరవ సోషలిస్టులు (సమధర్మ గ్రూపు) 1936 నవంబర్‌లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో కలిసిపోయారు. బ్రాహ్మణేతర ప్రభుత్వం పైన దాడి చేస్తుండినందు వలన, 'సోవియట్ బోల్షివిజాన్ని ప్రోత్సహిస్తుండి' నందు వలన బ్రిటీషు ప్రభుత్వం నుండి పెరియార్ నిర్బంధాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. పెరియార్ వెనకడుగు వేశారు. ఆత్మగౌరవ ఉద్యమం తన సోషల్ రాడికలిజాన్ని నిలకడగా నిలుపుకోలేక పోయింది. ఫ్యూడల్ భూ సంబంధాల పైన పూర్తి దాడిని వాంఛిస్తున్న ప్రజల మనోభావాలను అది వ్యక్తీకరించలేక పోయింది.

దీని తర్వాత పెరియార్ జస్టిస్ పార్టీలో చేరారు. ఆ తరువాత 1942లో ఆయన 'ద్రవిడ కజగమ్' (డి.కె.)ను ఏర్పాటు చేశారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వారు బ్రిటీషువారిని సమర్థించారు. 1947లో అధికార మార్పిడి కాలంలో ప్రారంభమైన 'బ్రాహ్మణ రాజ్యం' నుండి స్వతంత్రాన్ని కోరుతూ పెరియార్ ఆగస్టు 15ను 'సంతాపదినం'గా పాటించాలని పిలుపునిచ్చారు. రాజగోపాలచారి నాయకత్వాన కాంగ్రెస్ పాలనా కాలంలో హిందీ భాషను రుద్దాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా తమిళనాడులో డి.కె. బలమైన ఆందోళనను చేపట్టింది. తమిళనాడులో 1943లోనూ, 1952లోనూ, తిరిగి 1965లోనూ హిందీ వ్యతిరేక ఆందోళనలు జరిగాయి. అఖిల భారత దళారీ నిరంకుశ బూర్జువావర్గపు ఆధిపత్యానికి వ్యతిరేకమైన తమిళ జాతీయ మనోభావాలను ఈ ఆందోళనలు వ్యక్తీకరించాయి. హింసను ప్రయోగించి ఈ ఆందోళనను అణచివేశారు. డి.కె. తన కులవ్యతిరేక ప్రచారాన్ని కూడా కొనసాగించింది. గణేశ విగ్రహాలను ధ్వంసం చేయాలని, దేవాలయాలను బహిష్కరించాలని పిలుపునిచ్చింది. భారత రాజ్యాంగం కులవ్యవస్థను కొనసాగిస్తున్నందున, 1957లో డి.కె. రాజ్యాంగపు వేలాది ప్రతులను కాలబెట్టింది. 1950లలో కొనసాగిన బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమం, పీడిత కులాలకు, తమిళ జాతీయతకు సాంస్కృతిక పరమైన వ్యక్తీకరణ. నాడార్ కులస్థుడైన కామరాజ్ ముఖ్యమంత్రి అయినప్పుడు, పెరియార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సమర్థించారు. ఆ తరువాత ఆయన డి.ఎం.కె. ప్రభుత్వాన్ని సమర్థించారు.

మిలిటెంటు స్వభావం గల గొప్ప వక్త అయిన పెరియార్, ఆత్మగౌరవ ఉద్యమానికి గొప్ప ఊపునిచ్చారు. తాత్వికంగా అమెరికన్ నాస్తిక చింతనాపరుడైన ఇంగర్‌సోల్ అనుచరుడైన పెరియార్, సోవియట్ రష్యా విజయాల పట్ల, మార్క్సిజం పట్ల ఆకర్షితుడయ్యారు. బ్రాహ్మణేతర కులాల సామాజిక, సాంస్కృతిక పీడనకు వ్యతిరేకంగా పోరాడారు. పీడిత ప్రజానీకపు వాస్తవ సామాజిక, ఆర్థిక స్థితిగతులతో ముడిపడి ఉన్న సమస్యలను లేవనెత్తారు. తమిళ ప్రజల ప్రజాస్వామిక సాంస్కృతిక ఆకాంక్షలతో మమేకమయ్యారు. అయినప్పటికీ, ఆయన జస్టిస్ పార్టీపై ఆధారపడడం, బ్రాహ్మణేతర కులాలలోని భూస్వామ్య అనుకూలురు, సామ్రాజ్యవాద అనుకూలురు అయిన కామరాజ్, డి.ఎం.కె.లకు మద్దత్తునివ్వడం ఆయనలోని ఊగిసలాటను, నిలకడలేని

తనాన్ని వెల్లడిచేశాయి. అందువలన, ఆత్మగౌరవ ఉద్యమం, విశాలమైన పూర్తి భూస్వామ్య వ్యతిరేక పోరాటంగా అభివృద్ధిచెందగలిగే విధంగా తన సామర్థ్యాన్ని వృద్ధి చేసుకోలేక పోయింది. 1940లలో తమిళనాడు, కేరళలలో సిపిఐ నాయకత్వాన పీడిత కులాల ప్రజానీకం వీరోచితమైన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను చేపట్టినప్పుడు ఆత్మగౌరవ ఉద్యమం కేవలం ప్రేక్షక స్థానంలోనే నిలిచింది. తమిళనాడులో, బలహీనంగా ఉన్నప్పటికీ వృద్ధిచెందుతుండిన జాతీయ బూర్జువా శక్తుల ప్రయోజనాలను పెరియార్ వ్యక్తం చేశారు. నాడార్లలోని చిన్న పారిశ్రామికవేత్తల నుండి ఆయనకు మద్దత్తు లభించడమూ, ఆయనలో బలమైన జాతీయవాద భావనలుండడమూ, పట్టణాలలోని చిన్న వర్తకులే ఆయన ఉద్యమానికి ప్రధానమైన పునాది కావడమూ పెరియార్ వారి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించాడనీ, ఆ వర్గపు పరిమితులను, బలహీనతలను ఆయన అధిగమించ లేకపోయాడనీ తెలియజేస్తాయి.

బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమం దళితుల ప్రయోజనాలకు ఉపయోగపడక పోవడం వలనా, పీడక కులాల సంస్కర్తలకున్న పరిమితుల వలనా కులవ్యవస్థ కింద అతి తీవ్రమైన పీడనకు గురవుతుండిన కులాలైన దళితులు తమ సొంత ఉద్యమాన్ని అభివృద్ధి చేసుకున్నారు. ప్రత్యేకించి దక్షిణ భారతదేశంలో, 20వ శతాబ్దపు ప్రథమ భాగం నుండి దళితులు తమ కులాల పేర్లను ఆది-ద్రావిడులు, ఆది-ఆంధ్రులు, ఆది-కన్నడిగులుగా మార్చుకున్నారు. తమను తాము పంచములుగా పిలుచుకున్నారు. తద్వారా ఆయా ప్రాంతాలలోని అసలు మూలవాసులం తామేనని చెప్పడానికి ప్రయత్నించారు. విడిగా మహాసభలను నిర్వహించడం ప్రారంభించారు. పంజాబులోని చమార్లు ఆర్య సమాజంతోనూ, దాని 'శుద్ధి' కార్యక్రమంతోనూ, దాని వేదాల సమర్థనతోనూ తెగతెంపులు చేసుకొని ఆది-ధర్మ ఉద్యమాన్ని ప్రారంభించారు. భక్తి ఉద్యమ ప్రబోధకుడైన సంత్ రోహిదాస్ పేరును వారు తిరిగి వెలుగులోకి తెచ్చారు. మొదట్లో ఈ సంఘాలు విద్య, సంస్కృతీకరణలనే నొక్కిచెప్పాయి. అయితే త్వరలోనే పీడక కులాలను అనుకరించడం మాని సామాజిక సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యాల కోసం పోరాడడం, కులపీడనకు సంబంధించిన నిర్దిష్ట రూపాలను అంతం చేయడం కోసం డిమాండు చేస్తూ గొంతు విప్పడం మొదలుపెట్టాయి. సాంప్రదాయకంగా కల్లుగీతవారైన కేరళలోని ఎఝూవ కులస్థులు శ్రీనారాయణగురు నాయకత్వాన ఒక ఉద్యమాన్ని విజయవంతంగా నడిపారు. మొట్టమొదటి ఎఝూవ పట్టభద్రుడైన డాక్టర్ పాల్పు సహాయంతో 1902-1903లో ఆయన 'శ్రీనారాయణగురు ధర్మపరిపాలనా యోగం'ను ఏర్పాటు చేశారు. తొలుత ఉన్నతస్థాయి విద్య నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెబుతూ వారు ఆ కులాన్ని సంఘటితం చేశారు. ఆలయ ప్రవేశం కోసం వారు ప్రయత్నించారు. 1924లో జరిగిన వైకం సత్యాగ్రహం, కేరళ ప్రజలలోని పురోగామి సెక్షన్లతో పాటు ఎఝూవ కులస్థుల కృషి ఫలితమే. 19వ శతాబ్దం చివరలో గురు ఘాసీదాస్ నేతృత్వంలో పంజాబ్, మధ్యప్రదేశ్ (మరీ ముఖ్యంగా నేటి ఛత్తీస్‌గఢ్ ప్రాంతం) రాష్ట్రాల్లో సత్నామిపంత్ పేరుతో బ్రాహ్మణవాద వ్యతిరేక ఆత్మగౌరవ ఉద్యమం నడిచింది. చమార్లుగా పిలవబడే దళితుల్లోని పెద్ద సెక్షన్ ఈ ఉద్యమానికి సామాజిక పునాది. సత్నామిపంత్‌ను చేపట్టిన దళితులు తమను చమార్లుగా కాక సత్నామీలుగా పిలుచుకున్నారు. అలాగే ఇదే కాలంలో ఉత్తరప్రదేశ్‌లో కుల నిర్మూలనా లక్ష్యంతో కబీర్‌పంథ్ ఆత్మగౌరవ ఉద్యమం కూడా నడిచింది.

### దళితుల విముక్తికై అంకితమైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం

డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ (బి.ఆర్.అంబేద్కర్), ప్రతికూల పరిస్థితుల్లో విద్య నేర్చుకుంటూ, ఉన్నత విద్యను అభ్యసించారు. బాల్యం నుంచే కులపీడన, సాంఘీక బహిష్కరణ అత్యాచారాలను ఎదుర్కొంటూ ఆయన పెరిగారు. ఆనాటి సామాజిక పరిస్థితి, స్వయంగా అస్థితిని అనుభవించిన కారణంగా సహజంగానే కులం ఆయన అధ్యయన విషయంగా మారింది. ఆయన భారతదేశ కుల వ్యవస్థపై ఒక గ్రంథాన్ని రచించారు. ఆయన అర్థశాస్త్రంలో కూడా లోతుగా అధ్యయనం చేసి ఒక గ్రంథాన్ని రాసారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడం కోసం ఆయన నిరంతరం ప్రయత్నించేవారు. ఆయన కేవలం రాయడం వరకే పరిమితం కాలేదు. తాను అధ్యయనం చేయడం ద్వారా, కులంపై రూపొందించిన విశ్లేషణనూ, దాని నిర్మూలన కోసం చెప్పిన మార్గాన్ని సాకారం చేయడానికై యావత్తు దళిత ప్రజలను సంఘటితం చేయడం కోసం ముందుకు సాగారు. ఆయన తనకంటే ముందు కులనిర్మూలన కోసం పని చేసిన సంస్కర్తలను గురువులుగా స్వీకరించారు. తనకు ముగ్గురు గురువులున్నారని ఆయన చెబుతుండేవారు. వారు గౌతమ బుద్ధుడు, కబీర్, జ్యోతిబా పూలే. మహారాష్ట్రలో అంబేద్కర్ నాయకత్వాన దళిత ఉద్యమం ఆవిర్భవించింది. ఆయన దళితుల విముక్తిని ఆశించి తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి వారి ప్రయోజనాల కోసం జీవితాంతం కృషి చేశారు. ఆధునిక భారత చరిత్రలో ఆయన ఒక సాంఘిక సంస్కర్తగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా సుప్రసిద్ధుడే గాకుండా దళితుల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిపోయారు. ఆయన ఒక సామాజిక విప్లవకారుడు.

#### అంబేద్కర్ జీవితం - రాజకీయాచరణ :

భారతదేశ నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో అత్యంత దిగువన అతిశూద్ర లేదా దళిత కులాలు ఉన్నాయి. వీరు కులపీడనలో అత్యంత క్రూర, అమానవీయమైన అంటరానితనాన్ని ఎదుర్కోవలసి వచ్చేది. వీరిని అస్పృశులని పిలిచేవారు. వీరు సాధారణ గ్రామ సేవకులుగా, వ్యవసాయ కూలీలుగా ఉండేవారు. స్థిరమైన సాంప్రదాయక వృత్తి లేకపోవడం వల్ల, కులపరమైన హింస, అత్యాచారాలకు గురికావడం వల్ల గ్రామాల నుంచి నిరంతరం దళిత కులాలవారి వలస పట్టణాలకు కొనసాగుతుండేది. వీరు అక్కడ జనపనార మిల్లులు, రైల్వేలు, రేవులు, సైన్యం, రక్షణ సంబంధమైన పనులు, చిన్న వ్యాపారం మొదలైన రంగాలలో ఉపాధిని

సంపాధించుకునేవారు. వీరికి అక్కడ బ్రిటీష్ సైనిక, క్రిష్టియన్ మిషనరీ స్కూళ్ళ ద్వారా విద్యావకాశాలు లభించాయి. దీంతో దళితుల్లో ఒక చిన్న సెక్షన్ పెటీబూర్జువా వర్గంగా అభివృద్ధి చెందింది. గణనీయమైన సెక్షన్ కార్మికవర్గంగా మారింది. మహారాష్ట్రలో దళితులలో అత్యధికులు మహార్ కులం వారే ఉండేవారు. వీరు కూడా పెద్దసంఖ్యలో పట్టణాలకు వలసపోయి, కొద్దిమంది పెటీబూర్జువా సెక్షన్‌గానూ, మెజారిటీ కార్మికులు గాను మారారు.

బ్రిటీషు సైన్యంలో సుబేదార్ మేజర్ ర్యాంక్ కలిగిన ఒకరి కుమారుడైన అంబేద్కర్, ఆ కులంలోని మొట్టమొదటి పట్టభద్రులు. ఆయన అమెరికా లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో 1916లో డాక్టరేట్ పట్టా పొందారు. ఆ తర్వాత బరోడా మహారాజు దివాణంలో, కళాశాల ప్రొఫెసర్‌గా పనిచేసారు. తర్వాత ఇంగ్లండుకు వెళ్లి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్థిక విషయాలపై గ్రంథాన్ని రాసారు. లండన్ విశ్వవిద్యాలయంలో లా డిగ్రీని కూడా పూర్తి చేసి 1923లో భారతదేశానికి తిరిగి వచ్చారు.

అంబేద్కర్ 1920ల రెండవ భాగంలో అంటరానివారి పౌర హక్కుల కోసం, కులనిర్మూలన కోసం, ఇతరులవలే దళితులకు సైతం సమాన హక్కులు సాధించడం కోసం, మహిళలకు సమాన హక్కులకోసం, కార్మికుల హక్కుల కోసం చేసిన అనేక పోరాటాల్లో క్రియాశీలంగా పాల్గొని నాయకత్వం వహించారు. ఇందులో ముఖ్యమైనవి – కొంకణ్ ప్రాంతంలోని మహాడ్ గ్రామంలో చెరువు నీటిని అన్ని కులాలు ఉపయోగించుకోవడం కోసం 1927లో జరిగిన మహాడ్ సత్యాగ్రహం, పెద్ద మహాసభ, మనుస్మృతిని దహనం చేయడం, 1928, 1930లలో అమరావతి, నాసిక్‌లలో దేవాలయాలలో ప్రవేశించడం కోసం పోరాటాలు–ఇందులో నాసిక్ పోరాటం ఐదేళ్ల పాటు సాగింది. ఈ ప్రజా పోరాటాలు దళితులలోని మిలిటెంటు యువ సెక్షన్లకు ఉత్తేజాన్నిచ్చి మొత్తం దళితుల్లో సామూహిక చైతన్యాన్ని కలుగజేశాయి. ఈ పోరాటాలు దళితులను పశువులుగా చూసే సామాజిక వ్యవస్థ నియమాలనూ, సాంప్రదాయాలను ధిక్కరించే సాహసాన్ని దళితులలో పెంపొందించాయి. వారిలో ఆత్మగౌరవాన్ని మేల్కొలిపాయి. సమానత్వ సిద్ధాంతాలను ఎజెండాలోకి తెచ్చాయి.

ఈకాలమంతా డాక్టర్ అంబేద్కర్ బ్రాహ్మణిజాన్ని, పెట్టుబడిదారీ విధానాన్ని ప్రజల రెండు శత్రువులుగా చెప్పినప్పటికీ ఆచరణలో ఆయన బ్రాహ్మణిజాన్ని ప్రధాన శత్రువుగా చేసుకుని పనిచేసారు. వీటికి వ్యతిరేకంగా, అభివృద్ధి నిరోధక కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక సాంఘిక ఉద్యమాలు, కార్మిక ఆందోళనలు నిర్వహించి సాంఘిక, కార్మిక ఉద్యమ కారుడుగా ఒక ముఖ్య పాత్రను పోషించారు.

ఆ తదుపరి ఆయన కుల సమస్యపై సాంఘిక సంస్కరణల కోసం, కుల నిర్మూలన కోసం కృషి చేస్తూనే, ప్రధానంగా రాజకీయ కార్యకలాపాలను చురుకుగా కొనసాగించారు.

1936లో అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (ఐఎల్‌పి)ని స్థాపించారు. దాని జెండా ఎర్రజెండా, దాని పైభాగంలో ఒక మూలన 11 నక్షత్రాలు ఉండేవి. ఇవి ఆనాటి భారతదేశంలో 11 ప్రావిన్సులకు సంకేతంగా ఉండేవి. ఐ.ఎల్.పి కార్మికుల హక్కుల కోసం పోరాడింది. కమ్యూనిస్టుల, సోషలిస్టుల సహకారంతో జౌళి కార్మికుల సమ్మె నిర్వహించింది. ఖోతీదార్ (కొంకణ్‌లోని భూస్వాములు) వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించింది. అంబేద్కర్ కుల వ్యతిరేక ఉద్యమంలో మహిళలు అసంఖ్యాకంగా కదిలారు. కులంతో పాటు, జెండర్ అణచివేతకు కేంద్రంగా ఉన్న హిందూయిజపు మౌలిక నియమాలను ఆయన ప్రశ్నించడమే కాకుండా మహిళలకు సంబంధించిన కొన్ని సమస్యలపై పోరాటాలు చేపట్టారు.

అంబేద్కర్ తన కార్యక్రమాల్లో అధిక భాగం పోరాటాలకు, ప్రజా సమీకరణలకే వెచ్చించినప్పటికీ, బ్రిటీషు పరిపాలనా యంత్రాంగం నుండి దళితులు సదుపాయాలు, రాయితీలు పొందడం కోసం కృషి చేశారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్పులు లాంటి ఈ కోర్కెలు ప్రధానంగా కొత్తగా పుట్టుకొస్తున్న దళిత, మధ్య తరగతి వర్గ పెరుగుదలకు, అభివృద్ధికి తోడ్పడేవి. ఈ క్రమంలోనే ఆయన 'స్వతంత్ర' భారతదేశంలో వంచిత వర్గాల హక్కులను ఖాయం చేసే లక్ష్యంతో, వారి ప్రతినిధిగా అధికారాన్ని పొందాలని నిర్ణయించుకున్నారు. ఎందుకంటే గాంధీ తనకు తాను బలహీనవర్గాల ప్రతినిధినని చెప్పుకుంటూ నూతన వ్యవస్థలో పీడిత వర్గాల హక్కులపట్ల కపటనాటక మాడుతుండినాడు. ఈ పరిస్థితుల్లో 1928లో సైమన్ కమీషన్ లోనూ, 1930 మరియు 1931లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల లోనూ బలహీన వర్గాల ప్రతినిధిగా అంబేద్కర్ పాల్గొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం బద్దలైనప్పుడు ఫాసిజానికి వ్యతిరేకంగా మిత్ర కూటమికి (బ్రిటన్, అమెరికా తదితర దేశాల) అంబేద్కర్ మద్దతునిచ్చారు. 1941 ఫిబ్రవరిలో వైస్రాయిని కూడా కలిసి బ్రిటీషు సైన్యంలో దళితులను చేర్చుకోవలసిందిగా కోరారు. ఆయన కోరికను వైశ్రాయి ఒప్పుకోవడంతో స్వయంగా వివిధ ప్రాంతాలకు వెళ్లి దళిత యువకులను బ్రిటీషు సైన్యంలో చేరవలసిందిగా ప్రోత్సహించారు.

ఆ సమయంలో వంచిత వర్గాలు ఉద్యోగాలు పొందడం, ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి సాధించడం ఎంతో అవసరంగా ఉండేది. ఎందుకంటే బ్రాహ్మణవాదులు 'మహార్‌లు లేదా అంటరానివారు పోరాటతత్వం కాలిగినవారు కాదు', అందువల్ల వారిని సైన్యంలో రిక్రూట్ చేసుకోకూడదనే షరతును కూడా బ్రిటీష్ వారితో ఆమోదింపజేసారు. బ్రిటీష్‌వారు దళితులను సైన్యంలో రిక్రూట్ చేసుకోవడం నిలిపివేసారు. ప్రపంచ యుద్ధ సమయంలో అవకాశం రాగానే దీనిని అంబేద్కర్ అర్థం చేసుకొని తిరిగి దళితులకు ఒక ఆర్థిక వనరు కలిగేలా రిక్రూట్‌మెంట్‌కు దోహదపడ్డారు.

అంబేద్కర్ 1941 జులైలో బ్రిటీష్ ఇండియా జాతీయ రక్షణా కౌన్సిల్‌లో సభ్యునిగానూ, 1942 జూన్‌లో వైస్రాయి క్యాబినెట్‌లో కార్మిక మంత్రిగానూ నియమించబడ్డారు. అదే సమయంలో ఆయన కేంద్రమంత్రిగా ఉండి దేశంలో కొన్ని కార్మిక సంక్షేమ చట్టాలను ప్రవేశపెట్టడానికి తోడ్పడినారు. అలాగే ఈ కాలంలో కూడా దళిత-మధ్యతరగతి సదుపాయాలకై ప్రయత్నాలు సాగిస్తూ బలహీన వర్గాలకు ప్రభుత్వోద్యోగాల్లో 8.33 శాతం రిజర్వేషను మరియు విదేశాల్లో చదువు కోసం స్కాలర్‌షిప్పులు సాధించగలిగారు.

బ్రిటీషు వాళ్లు వెళ్లిపోయిన తరువాత ఏర్పడబోయే నూతన రాజ్యాంగ వ్యవస్థలో దళితులకు తగిన ప్రాతినిధ్యాన్ని సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ కాలంలో అంబేద్కర్ తన దిశను నిర్ణయించుకున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని 1942లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని రద్దుచేసి దళిత ప్రతినిధిగా బ్రిటీషు వారితో సంప్రదింపులు జరపడానికి షెడ్యూల్డ్ కులాల ఫెడరేషన్ (ఎస్.సి.ఎఫ్.)ని ఏర్పరిచారు. తర్వాత 'స్వతంత్ర' భారతదేశంలో నెహ్రూ మంత్రివర్గంలో న్యాయమంత్రి అయ్యారు. యుద్ధానంతరం ఆయన భారత దళారీ బూర్జువా, ఫ్యూడల్ వర్గాలకు చెందిన రాజ్యపు రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా ఉండడానికి అంగీకరించడం ద్వారా భారత రాజ్యాంగ రచనలో ఆయన ప్రధాన పాత్ర వహించారు.

ఆయనకు తాను జీవించి ఉండగానే దళితుల కోసం ఏదో ఒకటి చేయడం అవసరమని ఆలోచిస్తున్న సమయంలో ఆయన రాజ్యాంగ కమిటీలో చేరడానికి అంగీకరించారు. ఆయన ఆరోగ్యం కూడా దెబ్బతింటూ ఉండింది. ఆయన తాను ప్రారంభించిన ఉద్యమం చివరకు ఏదోక నిర్ణయాత్మక-నిర్దిష్ట విజయం సాధించకుండా వ్యర్థం కాకూడదని భావించారు. అందువల్ల రాజ్యాంగాన్ని రాసే అవకాశం ఆయనకు రాగానే దాన్ని ఆయన స్వీకరించారు. దళితులకూ, ఆదివాసీలకు కొన్ని అవకాశాలు కల్పించారు. తద్వారా భవిష్యత్‌లో తమ హక్కుల కోసం వారు చేసే పోరాటానికి ఒక చట్టబద్ధతను కల్పించారు. అయినప్పటికీ, ఆయన ఈ పని చేసి దానిని కేవలం మూడేళ్ళు అమలు చేసిన తర్వాతనే, ఈ రాజ్యాంగం దళితులకు సమానత్వాన్ని అందించలేదనీ, కాంగ్రెస్ తనని ఉపయోగించుకుందని దీన్ని దగలబెట్టే మొదటి వ్యక్తిగా తానే ఉంటానని ఆయనే అన్నారు.

అంబేద్కర్ 1947 తర్వాత నెహ్రూ మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రి అయ్యారు. ఈ కాలంలో భారత సైన్యం తెలంగాణా సాయుధ ప్రజాపోరాటంపై అమలు పరచిన అమానుష అణచివేతపై ఆయన మౌనంగా ఉన్నారు. 1951లో హిందూ కోడ్ బిల్‌ను ఆమోదించాలని పట్టుబట్టిన అంబేద్కర్‌తో విభేదిస్తూ, నెహ్రూ ఆ బిల్‌ను వ్యతిరేకిస్తున్న అభివృద్ధి నిరోధక బ్రాహ్మణీయ భూస్వామ్య శక్తులకు అండగా నిలవడంతో దీనికి నిరసనగా ఆయన నెహ్రూ మంత్రి మండలికి రాజీనామా చేశారు.

ఆయన తన జీవిత కాలంలో హిందూ మతం పైన, కులం పైన చేసిన పరిశోధనలు, విశ్లేషణలు చాలా ప్రముఖమైనవి. ఈ విషయాలపై అనేక సిద్ధాంత గ్రంథాలు రాశారు. అయితే ఆయన కులం పుట్టుకకు సంబంధించి సరైన నిర్ధారణ చేయలేకపోయారు. అలాగే కుల నిర్మూలనకు పరిష్కారం సామాజిక దోపిడీ సంబంధాలను ధ్వంసం చేయడం ద్వారా కాకుండా హిందూ మతం నుండి బౌద్ధమతంలోకి మారడం ద్వారా సాధించ చూశారు. ఫలితంగా 1956లో ఆయన చనిపోయే ముందు బౌద్ధమతం స్వీకరించి దళితులను బౌద్ధమతం వైపు మళ్లించారు. తన జీవిత చివరి కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురైనారు. ఈ సమయంలో ఔరంగాబాద్, బొంబాయిలలో కాలేజీల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆయన కొన్ని సంస్కరణ కార్యక్రమాలకు పరిమితమవుతూ వచ్చారు. ఈ కాలంలోనే సంయుక్త మహారాష్ట్ర ఉద్యమానికి మద్దతునిచ్చారు.

**అంబేద్కర్ పట్ల మన రాజకీయ అంచనా :**

అంబేద్కర్ నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో అత్యంత దిగువన ఉండే దళిత ప్రజల సమానత్వం కోసమేకాక, కార్మికుల కోసం, మహిళల కోసం కూడా ఆయన పోరాటాలు నిర్వహించారు. ఆయన దృష్టిలో సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం ఒకే చోట ఉనికిలో ఉండే భారతదేశ సమాజం ఉంది. సామ్రాజ్యవాదం గురించి ఆయన అవగాహన ఏమంటే, దేశంలోని భూస్వాములు, మిల్లు యజమానులు, వడ్డీ వ్యాపారులు వంటి సామ్రాజ్యవాద మిత్రులకు వ్యతిరేకంగా పోరాడకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమర్థవంతంగా ఎటువంటి యుద్ధాన్ని సాగించలేము. ఆయన వ్యూహాత్మకంగానే వలస పాలనపట్ల నిరంతరం తటస్థ వైఖరిని అవలంభించారు. ఆయన దృష్టిలో ఎలాంటి సాధనాలు లేని దళితులు శక్తివంతులైన యావత్తు శత్రువులకు వ్యతిరేకంగా ఏకకాలంలో పోరాడటం సాధ్యం కాదు. ఆయన కాంగ్రెస్‌ను మౌలికంగా భూస్వాముల, పట్టణ పెట్టుబడిదారుల ప్రతినిధిగా భావించేవారు. వారు సాగించేది సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధమని భావించడాన్ని ఆయన సవాలు చేసేవారు. ఆయన కుల వ్యవస్థను హిందూ సామ్రాజ్యవాదంగా దళితులపట్ల అది బ్రిటీష్ సామ్రాజ్యవాదంతో పోల్చితే దుష్టమైనదని విమర్శించారు.

అంబేద్కర్ సరైన అర్థంలో వంచిత వర్గాల ప్రతినిధి. ఆయన యావత్తు అస్పృశులనూ, కింది కులాలనూ, అణచబడ్డ ప్రజలనూ, మహిళలను ఒకే వర్గంగా సంబోధించారు. ఆయన యావత్తు అణచబడ్డ ప్రజలను 'డిప్రెస్డ్ క్లాస్' (వంచితవర్గం లేదా అణచబడ్డ ప్రజల వర్గం) అని పిలిచేవారు. మరాఠీలో 'దళిత్' అని సంబోధించేవారు. కులవ్యవస్థను వర్గదృష్టితో సంఘటిత పరచడం ద్వారానే ధ్వంసం చేయగలుగుతామనే భావన తన 'డిప్రెస్డ్ క్లాస్' భావనలో ఉంది. అయితే ఆయన చెప్పిన ఈ ప్రజా సమూహాన్ని వర్గపరంగా ఏకం చేయడం, వర్గాన్ని గురించి మార్క్స్ చెప్పిన

భావనకు భిన్నమైంది. ఆయన బ్రాహ్మణిజం, పెట్టుబడిదారీ విధానం భారత పీడిత ప్రజలకు రెండు శత్రువులుగా పదేపదే చెప్పారు. ఆయన నాయకత్వంలో ప్రజా సమీకరణలలో, ప్రజా ఉద్యమాలలో లక్షల సంఖ్యలో ఈ వంచితవర్గం భాగమైంది. ఆయన నిర్వహించిన పోరాటాలు ఆరంభంలో సామాజిక, పౌరహక్కుల కోసం ఆత్మగౌరవం కోసం కాగా, ఆ తదుపరి దళితుల, రైతుల, కార్మికుల, మహిళల ప్రజాస్వామిక హక్కుల కోసం కూడా జరిగాయి. భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో ముఖ్య భాగమైన అనేక కుల వ్యతిరేక పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారు. ఆ విధంగా ఆయనా, ఆయన నాయకత్వం వహించిన ఉద్యమమూ ప్రజాస్వామిక శక్తులలో, ఉద్యమాలలో ఒక ముఖ్య భాగమే.

అంబేద్కర్ ప్రధానంగా దళితుల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసారు. అయితే తన లక్ష్య సాధనకోసం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఆశ్రయించారు. ఈ వైఖరి వాస్తవంగా వారిని సమరశీల పోరాట మార్గం నుంచి మళ్ళించి పార్లమెంటరీ వ్యవస్థపై భ్రమలు కల్పించేలా చేసింది. మరోవైపు ఆయన సేవలు 1941 తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యవాదులకూ, 1947 తర్వాత దళారీ, నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలకు ఉపయోగపడ్డాయి.

మొత్తంగా చూసినప్పుడు అంబేద్కర్ కులనిర్మూలనను తన జీవిత లక్ష్యంగా ఎంచుకొని లభించిన ప్రతి అవకాశాన్ని దళిత, అణచబడ్డ ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించడానికి తన యావత్తు శక్తితో నిజాయితీగా ప్రయత్నించారు. పోరాటం గురించి, మార్గాల గురించి ఆయన నిరంతరం అన్వేషిస్తుండేవారు. మార్పుకోసం ఎల్లప్పుడు సిద్ధంగా ఉండేవారు. ఆయన విశాలమైన భారత నూతన ప్రజాస్వామిక విప్లవంలో చారిత్రక మిత్రశక్తి. ఈ దృష్టితో చూసినప్పుడు సమాజ పరివర్తన కోసం ఆయనలోని పాజిటివ్ అంశాలను తీసుకోవాలి. దీంతో పాటు విప్లవ మార్గానికి అవరోధంగా ఉండే వాటిని వదిలించుకోవాలి. అంబేద్కర్ నాయకత్వంలో నడిచిన ఉద్యమం, ఆయన సాహిత్యం నిశ్చితంగా కులనిర్మూలన పోరాటానికీ, ప్రజాస్వామిక సమాజ నిర్మాణానికి ప్రేరణ నిస్తాయి. వాటిని విమర్శనాత్మక దృష్టితో అధ్యయనం చేయాలి. అదే సమయంలో అంబేద్కర్‌ను తమ స్వార్థం కోసం ఉపయోగించుకునే వారిపై ఆయన భావాలకు తప్పుడు అర్థాలు లాగుతూ ప్రజలను పక్కదోవ పట్టించే వారిపై కూడా పోరాటం సాగించాలి. అంబేద్కర్ కుల నిర్మూలనా సిద్ధాంతం ప్రజాస్వామిక సమాజ నిర్మాణపు దీర్ఘకాలిక ప్రక్రియలో ఒక ప్రముఖ భాగం. అంతేతప్ప ఇదే అంతిమమైంది కాదు. ఆ సిద్ధాంతమే సరిపోదు. ఈ ప్రక్రియ అంబేద్కర్‌కు ముందు కూడా కొనసాగింది. ఇప్పటికీ కొనసాగుతోంది. మనం దాన్ని కడవరకూ ముందుకు తీసుకుపోవాలి. అందుకు ముఖ్యంగా దళిత విముక్తికి సరైన ఏకైక మార్గం కార్మికవర్గ నాయకత్వాన పీడిత వర్గాల, దళిత తదితర పీడిత కులాల, ఇతర పీడిత సెక్షన్ల సమైక్య సమరశీల పోరాటమేననీ, అది నూతన ప్రజాస్వామిక విప్లవమేనని దేశ ప్రజలందరి మధ్య మన పార్టీ నిరంతరం స్పష్టంగా రాజకీయ ప్రచారం చేస్తూ వీరందరిని ఒక మహత్తర శక్తిగా సంఘటితం చేయాలి.

చాలా కాలం నుండే దళితుల సమస్యల పరిష్కారానికి వివిధ రంగాలలో అసంఖ్యాక సంఘాలు, సంస్థలు పనిచేస్తున్నాయి. దళితుల పేరుతో రాజకీయ పార్టీలు పాలకవర్గ, పెటీబూర్జువా, కుల, ఉపకుల ప్రాతిపదికన ఏర్పడి పనిచేస్తున్నాయి. ఈ సంఘాలు, సంస్థలు, పార్టీలు అన్నీ అంబేద్కరిజంను తమకు తోచినట్లు వ్యాఖ్యానిస్తూ అదే తమ సిద్ధాంతమని చెప్పుకుంటున్నాయి. వీటిలో అంబేద్కర్ పేరు చెప్పుకొని తమ పబ్బం గడుపుకొనే పాలకవర్గ దళిత పార్టీల, మార్క్సిజాన్నీ, మన పార్టీనీ వ్యతిరేకించే దళిత సంఘాల, సంస్థల పాలకవర్గ స్వభావాన్ని/పాలకవర్గ అనుకూల రాజకీయ అవకాశవాదాన్ని ప్రజలలో, ప్రత్యేకంగా దళిత తదితర పీడిత కులాల ప్రజలలో బహిర్గతం చేయాలి; వీటి నాయకత్వాన్ని ప్రజల నుండి ఒంటరి చేయాలి. ఇతర అంబేద్కరిస్టు, దళిత సంఘాలను, సంస్థలను విశాల ప్రజాస్వామిక ఉద్యమంలో నిలబెట్టుకొనే లక్ష్యంతో వాటితో మిత్రవైఖరితో కలిసి పనిచేయాలి. పార్టీ వారి పోరాటాలకు మద్దతు తెలిపాలి. మనతో కలుపుకొని పోరాడాలి. అదే సమయంలో దళిత ప్రజారాశుల విముక్తి లక్ష్యంతో మనం స్వతంత్రంగా దళితుల సమస్యలపై విశాల ప్రాతిపదికన బలమైన ఉద్యమాలను నిర్మించాలి, సంస్థలను ఏర్పర్చాలి.

**అంబేద్కర్ సిద్ధాంతం (Ideology) :**

అంబేద్కర్ సైద్ధాంతికంగా మార్క్సిజానికి వ్యతిరేకి కాదు. ఆయన మార్క్సిజాన్ని వీలైనంత ప్రచారం చేసారు. తన పనిని మార్క్సిజం ప్రమాణంపై ఆధారపడి చేసారు. ఆయన తనకు ఏదైన తత్వశాస్త్రం దగ్గరగా ఉంది అంటే, అది మార్క్సిజమే అని చెప్పేవారు. అయితే ఆయన 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో విద్యానభ్యసించే సమయంలో దేవే ఫెబియనిజంతో ప్రభావితులయ్యారు. ఈ సిద్ధాంత భావాలను వ్యవహారికవాదం (ప్రాగ్మాటిజం) లేదా ఇంస్ట్రుమెంటాలిజం అని పిలిచేవారు. ఇంస్ట్రుమెంటలిస్టులు శాస్త్రీయ భావజాలాన్ని గుర్తిస్తారు.

అంబేద్కర్ తాను ఎంపిక చేసుకొని ఆచరించిన ప్రాగ్మాటిస్ట్ దృక్పథం వలన "కుల నిర్మూలన"కు సంబంధించిన సామాజిక, ఆర్థిక పునాది అంశానికి ప్రాధాన్యతనివ్వలేదు. ఈ సమస్యపై ఆయన మత శాస్త్రాల పట్ల భక్తి భావంతో స్వాభావికంగా ఉద్భవించిందే కులం అనీ, కులవివక్ష ఏ మతభావనలపై ఆధారపడి వుందో, వాటిని ధ్వంసం చేయడమే ఈ కులవివక్షను నిర్మూలించే మార్గమనీ చెబుతూ, కులం అనేది భారత సమాజపు ప్రాచీన ఉత్పత్తి

సంబంధాల నుండి కాక హిందూమతం నుండి పుట్టుకొచ్చిందనే తప్పుడు అవగాహనను ముందుంచారు. తత్ఫలితంగా సామాజిక వ్యవస్థను మార్చడం కాక, హిందూ మతాన్ని సంస్కరించడం ద్వారా కులాన్ని రూపుమాపవచ్చని ఆశించారు. అందువల్ల వేదాలను రద్దు చేయాలనీ, హిందువులందరికీ ఆమోదకరమైన ఒకే ఒక ప్రామాణిక హిందూ మత గ్రంథాన్ని రూపొందించాలనీ, అన్ని కులాలకు వర్తించే విధంగా పరీక్షలు జరిపి తద్వారా మతాచార్యులను నియమించాలనీ చట్టాలను ప్రతిపాదించారు. వర్ణాంతర వివాహాలే కుల నిర్మూలనకు పరిష్కారం అని భావించారు. ఆ విధంగా కేవలం మనిషి భావాలలోనూ, ఆలోచనలలోనూ మార్పు రావడం ద్వారా మాత్రమే కులవ్యవస్థ రద్దు కాబడుతుందని భావించారు. వర్ణాంతర వివాహాలను నిరంతరం ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నప్పటికీ, కులం యొక్క సామాజిక, ఆర్థిక పునాదిని బద్దలు కొట్టకుండా అవి కుల వ్యవస్థ రద్దుకు పాక్షికంగా తోడ్పడేవి మాత్రమేనని ఆయన గ్రహించలేదు. భారతదేశంలో ముస్లిం, క్రైస్తవ, సిక్కు మతాలలోనూ ఆఖరుకు బౌద్ధమతంలోనూ, కులం వేర్వేరు రూపాలలో ఎందుకు కొనసాగుతూ ఉందో ఆయన చెప్పలేకపోయారు. దీనికి ఆయన ప్రతిపాదించిన హిందూమత సంస్కరణ కానీ, ఆ తదుపరి తన మతమార్పిడి గానీ జవాబు చెప్పలేక పోయాయి. అందువల్ల అంతిమంగా తాను చేసుకొన్న బౌద్ధమత మార్పిడి అనేది సహజంగానే కులవ్యవస్థ నుండి విముక్తి మార్గాన్ని చూపలేక పోయింది.

అంతేకాకుండా కుల ఛాందసులకు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన పోరాటంలో బ్రిటీషు పరిపాలనా యంత్రాంగంపై గణనీయంగా ఆధారపడేలా చేసింది. బ్రిటీషువారు పాశ్చాత్య క్రైస్తవ మతస్తులు కావడం వలన, హిందూ కుల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉంటారని భావించారు. మన దేశంలో బ్రిటీషు సామ్రాజ్యవాదులు ఫ్యూడల్ ఛాందసవాద శక్తులపై ఆధారపడి తమ దోపిడీని, అణచివేత విధానాలను కొనసాగిస్తున్నారు అనే విషయాన్ని చూడడంలో ఆయన ఆచరణలో విఫలమైనారు.

చివరగా, అంబేద్కర్‌కున్న బూర్జువా ఉదారవాద ఆలోచనా సరళి వల్ల రాజ్య స్వభావం గురించి ఆయనలో తప్పుడు అవగాహన ఏర్పడింది. రాజ్యం తటస్థమైనది అనే బూర్జువా సిద్ధాంతాన్ని నమ్ముతూ అది అణచివేత సాధనం అనే దాని వర్గస్వభావాన్ని గుర్తించ నిరాకరించడం వలన ఆయన చట్టాల మార్పుల ద్వారా, రాజ్యాంగ సంస్కరణల ద్వారా దాని యొక్క స్వభావాన్ని మార్చవచ్చు అని భావించారు. 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' అనే బూర్జువా ప్రజాస్వామిక సూత్రాల ద్వారా ఉత్తేజం పొందినప్పటికీ, బూర్జువా ప్రజాస్వామ్యం యొక్క మౌలిక స్వభావమైన బూర్జువావర్గ నియంతృత్వ స్వభావాన్ని ఆయన గుర్తించలేక పోయారు. ప్రత్యేకించి సామ్రాజ్యవాదమూ, దాని తాబేదారుగా ఉన్న భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా రాజ్యాంగ యంత్రపు అభివృద్ధి నిరోధక స్వభావాన్ని ఆయన గుర్తించలేకపోయారు. తత్ఫలితంగా ఆయన సామాజిక మార్పు తీసుకురావడం కోసం ప్రధానంగా చట్టాలు, కోర్టులు, పార్లమెంటు మరియు రాజ్యాంగం పైనే ఆధారపడ్డారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బ్రాహ్మణవాద హిందూ ఫాసిస్టు బీజేపీతో పాటు పాలక పార్టీలు, రివిజనిస్టు పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అంబేద్కర్‌కు దళిత తదితర పీడిత కులాల ప్రజలలో ఉన్న ఎనలేని గుర్తింపును దృష్టిలో పెట్టుకొని ఆయన భారత రాజ్యాంగ నిర్మాత అనీ, ఆయన పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రదాత అనీ, భావజాలపరంగా ఆయన హింసకూ, విప్లవానికీ వ్యతిరేకి అనీ ఎడతెరిపి లేకుండా అవి ప్రచారం చేస్తున్నాయి. దళితులు క్రమబద్ధమైన మార్పుల ద్వారా, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా తమ జీవితాలను మెరుగుపరచు కోవడానికి ఓపికగా కృషి చేయాలని అంబేద్కర్ చెప్పారని ఈ పార్టీలన్నీ ఒకదానిని మించి మరొకటి ప్రచారం చేస్తున్నాయి. ఈ విధంగా దోపిడీవర్గ పార్టీలన్నీ అంబేద్కర్ పేరును వాడుకుంటూ దళితులను బూర్జువా, పెటీబూర్జువా సంస్కరణలకు పరిమితం చేస్తూ వారు మిలిటెంట్‌గా వర్గ పోరాటాలకు పూనుకోకుండా, నూతన ప్రజాస్వామిక విప్లవంలో సంఘటితం కాకుండా తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. 1947 తర్వాత దేశంలో ఎన్నడూలేని స్థాయిలో బ్రాహ్మణవాద హిందుత్వ ఫాసిస్టు సంఘ్‌పరివార్ ఎజెండాకనుగుణంగా మోడీ ప్రభుత్వం రాజ్యాన్నీ, బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద కుల దురహంకార శక్తులను మరింతగా ఫాసైజ్ చేస్తున్నది. ఒక వైపున మోడీ ప్రభుత్వంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమంపై బహుముఖ దాడిని తీవ్రతరం చేసి కొనసాగిస్తుంటే, మరొక వైపున రాజ్యం దన్నుతో సంఘ్‌పరివార్ శక్తులు, దళిత, ఆదివాసీ, మైనారిటీ, లౌకిక, ప్రజాస్వామిక, విప్లవ శక్తులపై సైద్ధాంతిక, రాజకీయ, సాంస్కృతిక, భౌతిక దాడులు కొనసాగిస్తున్నాయి. ఈ ఫాసిస్టు ప్రభుత్వాలతో, శక్తులతో రాజీ లేకుండా పోరాడే విప్లవ శక్తులపై, ఇతర సమరశీల ప్రజాస్వామిక శక్తులపై అత్యంత క్రూరమైన అణచివేతను కొనసాగిస్తున్నాయి. ఈ ఫాసిస్టులు ఇతర ఉద్యమ శక్తులను నయానా, భయానా లొంగదీసుకొని దేశప్రజలను బానిసత్వంలోకి నెట్టి, అడ్డూ ఆపూలేని విధంగా వారిని దోపిడీ పీడనలకు గురిచేయ జూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్‌ను ఆకాశానికెత్తుతూ ఆయన 125వ జయంతిని ఘనంగా నిర్వహించింది. పాలకవర్గం తన ప్రయోజనాల కోసం రూపొందించిన ఈ అంబేద్కర్ ప్రతీక వెనుకగల కపటాన్ని మనం బహిర్గతం చేయాలి. అంబేద్కర్‌ను విశాల ప్రజాస్వామిక పోరాటంలో ఒక ప్రభావ వంతమైన శక్తిగా, తనకున్న స్థానాన్ని పదిలపరుస్తూ, పటిష్టపరుస్తూ ఆయనను పాలకవర్గాల కోటనుంచి వెలుపలికి తీసుకొచ్చి, ఆయన ఎవరి కోసమైతే తన జీవితాన్ని అర్పించారో వారి నిజమైన ప్రతీకగా నిలపాలి.

# దేశాన్ని స్తంభింపజేసిన పెరూ సాధారణ సమ్మె

భారతదేశంలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు సాధారణ సమ్మె చేసిన మార్చి 28వ తేదీనే లాటిన్ అమెరికా దేశమయిన పెరూలో కార్మికులు, రైతులు, స్వయం ఉపాధి కార్మికులు, ట్రక్కు డ్రైవర్‌లు, ఉపాధ్యాయులు, పెరూ బహుళ వర్గాలలో వివిధ సెక్షన్‌లూ చేసిన భారీ సాధారణ సమ్మె దేశాన్ని స్తంభింపజేసింది. దేశాన్ని కుదిపివేస్తున్న తీవ్రమైన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రతీఘాతుక ప్రభుత్వం ఏమీ చేయడం లేదని, ఇంధనం, ఎరువులు, మౌలిక ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగి పోయాయని ఈ వర్గాలు ఖండించాయి. ఈ సాధారణ సమ్మెలో ప్రజలు పెద్ద ఎత్తున సమీకృతులై 70 చోట్ల రోడ్లు అటకాయించారు.

ఈ సమ్మెకు దారి తీసినది ట్రక్కు డ్రైవర్‌ల సమ్మె. ఇంధనం, ట్రక్కులకు, యంత్రాలకు నిర్దిష్ట రకాల ఇంధనం ధరలు 13 శాతంగా పెరగడాన్ని నిరసిస్తూ ట్రక్కు డ్రైవర్‌లు సమ్మె ప్రారంభించారు. ఈ సరుకులతో పాటు గాసోలిన్, ఎరువుల ధరలు మూడు రెట్లు పెరిగాయి. పెరూవియన్ ఆగ్రో కన్వెన్షన్ రిపోర్ట్ ప్రకారం బియ్యం, బంగాళ దుంపలు, జొన్న, పత్తి, గింజలు, కూరగాయల ధరలు 35 శాతం పెరిగాయి.

ట్రక్కు డ్రైవర్‌లు ముందుకు తీసుకువచ్చిన డిమాండ్‌లు – విదేశీ రవాణాదారుల అసమంజస పోటీ రద్దు, కనీస సరుకు రవాణా ధర, దేశంలో తిరిగే రవాణా కారియర్‌లకు అవసరమైన ఇంధనాలపై సెలెక్టివ్ కన్‌సమ్షన్ టాక్స్ (ఐఎస్‌సీ) రద్దు, తనిఖీ విషయంలో సూపరింటెండెన్స్ ఆఫ్ లాండ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ పీపుల్, కార్గో, గూడ్స్ సమూల పునర్వ్యవస్థీకరణ, మునిసిపల్ చట్టం సమీక్ష మొదలయినవి. ట్రక్కు డ్రైవర్‌ల సమ్మె ప్రారంభ రోజున కార్మికులతో కలిసి కాల్చిన టైర్లు, రాళ్లు పెట్టి ఆయాకుచో, ఇకా, హుయాన్‌కావో, టాలారా, అరెక్విపా, లాంబాయేక్యులలో, పానమెరికానా నోర్టే రహదారిలో ఆటంకాలు ఏర్పరిచారు.

ఆ తరువాత రోజులలో హుయాన్‌కాయో రాష్ట్రంలో ఐదు వేల మందికి పైగా కార్మికులు పికెటింగ్ చేసారు. పోలీసులు వదిలిన టియర్ గ్యాసును, లాఠీఛార్జిని ఎదుర్కొన్నారు. వాంకా కోలిసియమ్ ఎదురుగా కాలుతున్న బ్యారికేడ్‌లతో నిరసన తెలియజేసారు. కెనడియన్ స్కోటియా బ్యాంక్ వంటి సామ్రాజ్యవాద బ్యాంకుపై, హుయాంకాయో మునిసిపాలిటీ హాలుపై రాళ్లు రువ్వారు. ఆకలికి వ్యతిరేకంగా, నగరంలో చాలా వరకు సామ్రాజ్యవాదంతో కుమ్మక్కయిన పెద్ద సూపర్ మార్కెట్‌లపై ఆహారం కోసం దాడులు చేసారు.

మార్చి 30వ తేదీన ట్రక్కు డ్రైవర్‌లు, రైతులు జునిన్ రాష్ట్రం జావుజా విమానాశ్రయాన్ని కబ్జా చేసుకోవడంతో ఈ విమానాశ్రయం తన కార్యకలాపాలను, వాణిజ్య విమానాలనూ కూడా నిలుపుకోవలసి వచ్చింది. ఈ రాష్ట్రంలోను, యాలి రాష్ట్రంలోనూ కాసారక్రా టోల్ స్టేషన్‌లను ప్రజలు మంటలకు ఆహుతి చేసారు.

గాసోలిన్ ధరకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులు, ట్రక్కు డ్రైవర్‌లు, ఆయాకుచోలో లాస్ లిబర్టాడోర్స్ హైవేపై ఉన్న స్థానిక గ్యాస్ స్టేషన్‌పై చెత్తను నింపే క్యానులతో దాడి చేసారు. హుయాంటాలో ప్రజా ప్రదర్శనల తాకిడికి వ్యాపారం నిలిచిపోయింది.

టారాపోటోలో ప్రదర్శన కారులకు, పోలీసులకూ మధ్య ఘర్షణలు జరిగాయి. ఇక్కడ కూడా టియర్ గ్యాసు వదిలారు. అయితే రైతులు అందుకు భయపడకుండా తమ ప్రదర్శనను కొనసాగించారు.

హుయారాజ్, ఆన్‌కాష్‌లలో రైతు సంఘాలు, ట్రక్కు డ్రైవర్‌లు, నిర్మాణ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు కలిసి నగరంలో కేంద్ర వీధిగా ఉన్న యావత్తు లుజురియాగా ఎవెన్యూను ఆక్రమించుకున్నారు. భారీ ఎత్తున గుమిగూడిన వీరిని పోలీసులు చెల్లాచెదురు చేయలేకపోయారు. జునిన్‌లో ప్రదర్శనకారులపైకి కారును తోలిన ఘటనలో 31 సంవత్సరాల ఉపాధ్యాయురాలు కాండీ మగాలీ హినోస్ట్రోజా డిలాక్రజ్ మరణించింది. ఆగ్రహం చెందిన ప్రదర్శనకారులు ఆమె కారును ధ్వంసం చేశారు. పోలీసులు ఆమెకు రక్షణనిచ్చి తీసుకువెళ్లారు. ఈ టీచరే కాకుండా మరో ఇద్దరు, ఒక బాలుడూ కూడా మరణించారు. అలాగే టియర్ గ్యాసు వల్ల ఒక యువ కార్మికుడి కంటి చూపు పోయింది.

సమ్మె ప్రారంభమయిన రోజునే పెరూ ప్రభుత్వం సంస్కరణ కార్యక్రమాలతో దానిని నీరుకార్చాలని ప్రయత్నం చేసింది. ఫ్యుయెల్ ప్రైస్ స్టెబిలైజేషన్ ఫండ్ (ఇంధన ధర స్థిరీకరణ నిధి)ని తీసుకువచ్చింది. అలాగే 82 రూపాయలుగా ఉన్న గ్యాసు సిలిండర్‌ను 25 రూపాయలకు తగ్గిస్తానని ప్రకటించింది.

అయితే ఇవేవీ కూడా ట్రక్కు డ్రైవర్‌ల సమ్మెను ఆపలేకపోయాయి. ఈ సమ్మె బలపడి, వివిధ వర్గాల ప్రజల మద్దతును సంపాదించుకుని సాధారణ సమ్మెగా రూపొందింది.

ఆ తరువాత ఏప్రిల్ 4వ తేదీన రాజధాని లిమాను ఇతర ప్రాంతాలకు కలిపే ముఖ్యమైన రహదారి అయిన సెంట్రల్ హైవేను వందలాది మంది కార్మికులు అటకాయించారు. మిలిటెంటుగా సాగిన ఈ ప్రదర్శనతో దేశ రక్షణ శాఖా మంత్రి ఫ్రాన్సిస్కో గావిడియా స్వయంగా కార్మికులను కలిసాడు. అయితే కార్మికులు తమ ప్రదర్శనను ఆపలేదు.

పెరూలో 2021లో పేదరికం 10 శాతంగా పెరిగింది. ముప్పై శాతానికి పైగా జనాభా ఆకలితో అలమటిస్తున్నారు. గడచిన ఏడు సంవత్సరాలలో ఇది అత్యంత అధికం. ఈ పరిస్థితి 2022 ప్రారంభంలో

మరింత పెరిగింది. ఈ పరిస్థితులలో దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడం కాకుండా దేశాధ్యక్షుడు కాస్టిల్లో మెట్రోపాలిటన్ లిమాలో, కల్లాయో రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని 2022 మార్చి 10వ తేదీ నుంచి 45 రోజుల పాటు పొడిగించాడు. సైనిక బలంతో ప్రజల తిరుగుబాటును అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.

## ప్రపంచ నెంబర్ వన్ సామ్రాజ్యవాద దేశం అమెరికాలో పెరుగుతున్న కార్మిక సమ్మెలు

అమెరికా చరిత్రలో గడచిన 15 సంవత్సరాల తరువాత మసాచుసెట్స్‌లో సెయింట్ విన్సెంట్ ఆసుపత్రిలో 700 మంది నర్సులు పోరాటం చేసారు. కరోనా సమయంలోను, అంతకు ముందూ కూడా రోగుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది సంఖ్య లేదు. దీంతో పాటుగా ఇతర డిమాండ్‌లు కూడా కలిపి సమ్మె చేస్తున్న నర్సులను ఉద్యోగం నుంచి తొలగిస్తామని యాజమాన్యం బెదిరించినప్పటికీ సమ్మె 301 రోజుల పాటు జరిగింది. చివరికి జనవరి 3వ తేదీన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సమ్మె చేసిన నర్సులందరినీ తిరిగి విధులలోకి తీసుకుంటారు, వేతనాలు, వైద్య భీమా పెంచుతారు.

అమెరికాలో 2021 డిసెంబర్ 10వ తేదీ నాటికి 346 సమ్మెలు జరుగుతున్నట్టు కార్నెల్ విశ్వవిద్యాలయం అంచనా వేసింది. కార్న్‌ఫ్లేక్ ఉత్పత్తి చేసే కెలోగ్ సంస్థ కార్మికులు అక్టోబరు 5వ తేదీ నుంచి డిసెంబర్ 21వ తేదీ వరకు సమ్మె చేశారు. ఈ సమ్మె ద్వారా కార్మికుల డిమాండ్‌లు ఐదు సంవత్సరాల పాటు అమల్లో ఉండే విధంగా ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఒకే పని చేస్తున్న కార్మికులకు ఒకే రకంగా వేతనం ఇస్తారు. విశ్వాస పాత్రులయిన కార్మికులుగా 10 సంవత్సరాలుగా పని చేస్తున్న వారిని గుర్తించేవారు. ఇప్పుడు నాలుగు సంవత్సరాలకు మించి పని చేసిన వారిని గుర్తిస్తారు. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచుతారు. రానున్న ఐదు సంవత్సరాల్లో ఏ ఫ్యాక్టరీనీ మూసివేయరాదు. సినిమా రంగంలో ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో ఉన్న హాలీవుడ్‌లో 60 వేల మంది కార్మికులు సమ్మెకు నోటీసు ఇస్తున్నారు. పెరిగిన పని గంటల ప్రకారం వేతనాలు పెరగాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

---

(30వ పేజీ తరువాయి.....)

ఎల్‌పీజీలో భాగంగా, ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధి షరతులకు లోబడి పాలన కొనసాగిస్తున్నది. దీనితో ప్రజల్లో పెరుగుతున్న క్రోధాగ్నిని, కార్మిక, కర్షక, దళిత, ఆదివాసీ జాతుల పోరాటాలను అణచివేయడానికి ప్రత్యేకంగా దేశంలో వర్గ పోరాటాన్ని, ప్రజాయుద్ధాన్ని నిర్మూలించడానికి మోడీ ప్రభుత్వం అత్యంత కుట్రపూరితంగా అగ్నిపథ్ పథకం ముందుకు తీసుకువచ్చింది. యువతను మోసం చేస్తూ దేశానికి సేవ చేయడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలంటూ బలవంతంగా అగ్నిపథ్‌లో చేర్చుకోవాలని చూస్తుంది.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంత భావజాల శిక్షణకు భారత దేశాన్ని హిందూ రాజ్యంగా రూపొందించే తమ ఏజెండాకు ఈ పథకం తోడ్పడుతుంది. దేశాన్ని ఫాసిస్టు ఏకీకృత పద్ధతిలో రూపొందించేందుకు, కార్మికులు, కర్షకులు, మధ్య తరగతి వంటి పీడిత వర్గాలను, వారికి నాయకత్వం వహిస్తున్న విప్లవ పార్టీని, విప్లవకారులను, ప్రశ్నించే ప్రతి గొంతును అణచివేసేందుకు ఒక విస్తృత సైన్యాన్ని తయారు చేసుకుంటున్నది. ఇందులో భాగంగా అగ్నిపథ్ పథకం ఏర్పాటు చేసి దేశాన్ని "వన్ నేషన్, వన్ పోలీస్" దిశగా తీసుకుపోవడానికి కుట్ర చేస్తున్నది.

అత్యంత దూకుడుగా తమ ఎజెండాను ముందుకు తీసుకవెళ్తున్న బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు శక్తులు దేశ రాజ్యాంగ నియమాలను కానీ, పార్లమెంటరీ వ్యవస్థ నింబంధనలను కానీ పాటించకుండా కనీస గణతంత్ర స్వభావాన్ని దృష్టిలోకి తీసుకోకుండా ప్రతిపక్షాలను కూడా సంప్రదించకుండా అగ్నిపథ్ పథకాన్ని ప్రకటించాయి.

అగ్నిపథ్‌లో 90 రోజులలో 46 వేల మందిని భర్తీ చేసుకుంటామని నాలుగేళ్ళ పాటు ప్రత్యేక శిక్షణను అందించి అందులో నుండి 25% మందిని సైన్యంలోకి తీసుకొని మిగిలిన 75% మందికి మనిషికి 11.71 లక్షల రూపాయలు ఇచ్చి ఫించను వంటి మరే రకమైన సౌకర్యాలు లేకుండా పంపించి వేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్ళ కాలంలో వారి వేతనాలలో కోత ద్వారా జమ చేసే 5.50 లక్షల రూపాయలకు అంతే మొత్తం ప్రభుత్వం కలుపుతుంది. ఈ పథకంలో శిక్షణ పొందిన వారిని అగ్ని వీరులు అంటున్నారు. ఇది ప్రజలపై క్రూర అణచి వేతను అమలు చేసే ఎస్‌పిఒ, డీఆర్‌జీ వంటి బలగమే తప్పా మరొకటి కాదు. పైపైననే దీనిని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలకు జవాబుగా యువతను ప్రేరేపించే ప్రయత్నంగా 75% మందిని వివిధ పరిశ్రమలకు తీసుకుంటారని ఈ పథకం ద్వారా దేశంలో సుశిక్షితమైన సైన్యం తయారు అవుతుందని కేంద్ర మంత్రులు వివిధ రకాలుగా ప్రకటనలు చేస్తూ దేశ ప్రజలను, నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారు.

ఈ ఫాసిస్టీకరణ కుట్ర పథకాన్ని అర్థం చేసుకొని అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనోద్యమాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక మహోద్యమంగా మలుచుకొని పోరాటంలో నిరుద్యోగ యువతతో పాటు కార్మిక, కర్షక, దళితులు, ఆదివాసీలు, విద్యార్థులు, మత మైనార్టీలు, మహిళలు, మేధావులు దేశ వ్యాప్తంగా ప్రభంజనంలా కదిలి రైతాంగం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసేటంత వరకు వీరోచితంగా పోరాడి మోడీ ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్లను సాధించుకున్న రైతాంగ పోరాట స్ఫూర్తితో అగ్నిపథ్ పథకం రద్దయ్యేంత వరకు సమరశీలంగా పోరాడాలి.

# ప్రస్తుత పరిస్థితి - మన సైన్య నిర్మాణం

1948 మే 14

కామ్రేడ్ ఘూటే

కామ్రేడ్స్

పార్టీ కేంద్ర కమిటీ దాని సైనిక కమీషన్ ఛైర్మన్ మావోల తరపున నేను మిమ్మల్ని చూసేందుకు, మీ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చాను. మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కొన్ని మాటలు చెప్పాలనుకుంటున్నాను.

## 1

మీ మూడు కాలంలకూ గొప్ప చరిత్ర ఉంది. మన ఎర్రసైన్య ప్రధాన బలగం కేంద్ర సోవియట్ ప్రాంతాన్ని వదిలి ఉత్తరానికి లాంగ్‌మార్చ్ చేసినప్పుడు. చెన్‌యి, డెంగ్ జిహుయి, టాన్ జెన్‌లిన్, సుయు, యెఫైలు మిగిలిన ఎర్రసైన్య యోధుల్ని గెరిల్లా యుద్ధంలోకి నడిపేందుకు అక్కడే ఉండిపోయారు. కొమింగ్‌టాంగ్ క్రూర అణిచివేత ఎదుర్కొని అత్యంత కష్టభూయిష్టమైన పరిస్థితుల్లో మూడు సంవత్సరాల పాటు కఠోరంగా పోరాడి మన పార్టీ నిర్మాణాల్ని, ఎర్రసైన్య గెరిల్లాల్ని విప్లవ మౌళిక శక్తులనీ కాపాడడంలో విజయవంతమయ్యారు. దీన్ని ఎంతగానో శ్లాఘించాలి. అది చైనా విప్లవ చరిత్రలో ఒక విశిష్టమైన అధ్యాయానికి సంకేతమైంది. జపాన్ వ్యతిరేక ప్రతిఘటన యుద్ధం ప్రారంభంలో కొమింగ్‌టాంగ్‌లో మనం ఒక ఐక్యసంఘటనను ఏర్పరిచాం. మనం అన్ని విధాలా ప్రయత్నించి గెరిల్లా యూనిట్లన్నింటినీ ఒక చోటకు సమీకరించి నూతన నాలుగో సైన్యంగా ఏర్పరచాం. 8 సంవత్సరాల ప్రతిఘటనా యుద్ధంలో ఈ సైన్యం అద్భుతమైన ఫలితాలు సాధించింది. తన బలాన్ని గొప్పగా విస్తరించుకుంది. ఆత్మరక్షణా యుద్ధం బద్దలైన తర్వాత మొదట కేంద్ర జియాంగ్సూలో తరువాత షాండాంగ్‌లో మీరు అనేక విజయాలు సాధించి శత్రు బలగాలను పెద్ద సంఖ్యలో నిర్మూలించారు. మీ యూనిట్లను మరింత విస్తరించాల్సి వుంది. తర్వాత మీరు దాడికి సిద్ధం కావాల్సి వుంది. మధ్య మైదానాల్లో ఒక నూతన విముక్తి ప్రాంతాన్ని సృష్టించి మరిన్ని శత్రు బలగాలని ధ్వంసం చేయాలి. గత రెండు సంవత్సరాలలో, మీ మూడు కాలంలు, ఇతర కాలంలతో కలిసి మొత్తం తూర్పు చైనా ఫీల్డ్ ఆర్మీ పెద్ద ఫార్మేషన్స్‌లలో సమరాలు సాగించటం ఆధునిక ఆయుధాల వినియోగం, శక్తివంతమైన శత్రు యంత్ర యూనిట్లపై దాడి చేయడం నేర్చుకుంది. మీరు అద్భుతమైన సైనిక విజయాలు సాధించారు. ఎర్రసైన్య ప్రధాన బలగంలో వుండే వివిధ అంశాలు ప్రత్యేకించి వీరోచిత కఠోర పోరాటాన్ని మీరు అనుసరించారు. చైనా ప్రజలకు గొప్పగా సేవ చేశారు. వారి ప్రశంసలకు పాత్రులయ్యారు. ఈ విజయాలు మన అధికారులూ, సైనికులందరి ధీరోదాత్తమైన పోరాటం వల్ల కామ్రేడ్స్ చెన్‌యి, రావోషుషి, జాంగ్ యున్‌యి, జాంగ్ డింగ్‌చెంగ్, డెంగ్ జిహుయి, చాన్ జెన్‌లిన్, సుయుల నాయకత్వాన, అదే విధంగా వివిధ కాలంల, అనేక ఇతర లీడింగ్ కామ్రేడ్స్ నేతృత్వం కింద కఠోర కృషి చేయడం వల్ల వచ్చాయి. అనేక మంది మన కామ్రేడ్స్ త్యాగాల వల్లే అవి నెరవేరాయి. మీ విజయాల్ని కీర్తిస్తూ, మీ కృషిని కొనసాగించాలని కాంక్షిస్తున్నాను.

## 2

ప్రస్తుత పరిస్థితికి సంబంధించి అంతర్జాతీయ పరిస్థితి మునుపెన్నడూ లేని విధంగా ఒక విశ్వజనీన ప్రజాస్వామిక వెల్లువను చవి చూస్తోంది. ప్రజా శక్తులు వేగంగా పెరుగుతున్నాయి. సోవియట్ యూనియన్ తన యుద్ధ గాయాలను మాన్పుకుంది. తూర్పు యూరప్‌లో ప్రజల ప్రజాస్వామిక వ్యవస్థలు స్థాపించారు. జాతీయ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించేందుకు ఐక్యసంఘటన స్థాపించారు. తూర్పు వైపు చైనాలో విప్లవ శక్తులు బలపడడమే కాక, కొరియా, వియత్నాం, ఇండోనేషియా, బర్మా వంటి అనేక ఇతర దేశాల్లో తమ సొంత విప్లవ సాయుధ బలగాలు బలంగా పెంపొందుతున్నాయి. మునుపెన్నటికంటే మరింత సంఘటిత మవుతున్నాయి. తమ ఆర్థిక సంక్షోభాన్ని నివారించుకోవడానికి ప్రజల ప్రజాస్వామిక ఉద్యమాన్ని జాతి విముక్తి ఉద్యమాల్ని అణచివేయడానికి సామ్రాజ్యవాదులు ఉన్మాదంతో ప్రజాస్వామిక శక్తులపై వివిధ దేశాలలో పెంపొందుతున్న విప్లవ శక్తులపై దాడులు నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో ప్రజల ప్రజాస్వామిక ఉద్యమాలను క్రూరంగా అణచివేస్తూ మూడవ ప్రపంచ యుద్ధానికి రంగం సిద్ధం చేస్తున్నారు. వివిధ ప్రతీఘాతుక శక్తులను ప్రోత్సహిస్తున్నారు. ఏది ఏమైనా అమెరికా గుత్త పెట్టుబడిదారుల పథకాలను ముందుకు తీసుకుని రావడం చాలా కష్టం. అమెరికా ప్రజలు యుద్ధాన్ని కోరుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి తమ ప్రభుత్వ అభివృద్ధి నిరోధక విధానాన్ని వ్యతిరేకించడానికి వారు సమ్మెలు చేస్తున్నారు. అమెరికా సామ్రాజ్యవాదం ఒక కాగితపు పులి. అది అంత భయంకరమైనది కాదు. జపాన్ సామ్రాజ్యవాద సైన్యం మాదిరిగా మూర్ఖమైంది. మనం దాన్ని తన్ని తరిమేయవచ్చు అమెరికా సామ్రాజ్యవాద బలగాలు చైనా విప్లవ శక్తులపై దాడి చేస్తే వాళ్లను కూడా మనం ఆ విధంగానే తన్ని తరుముతాం. సామ్రాజ్యవాదం నాశనమవుతోంది. అంతిమ విజయం మనదే

తరువాత దేశీయ పరిస్థితి. మనం ప్రచండమైన సైనిక విజయాలు సాధించాం. గత సంవత్సరం జూలై ఆత్మరక్షణ నుంచి దాడి దశలోకి ప్రవేశించి, చాంగ్ కై–షేక్ నియంత్రణ కింద వున్న ప్రాంతాల్లో యుద్ధం కొనసాగించడానికి అంతర్వలయం నుంచి బహిర్వలయంలోకి వెళ్లి చర్యలు సాగించటం ఆరంభించినప్పటి నుంచి నిజంగా జరిగింది ఇదే. మధ్య మైదానాల విముక్తి ప్రాంతాన్ని ఇది విస్తరించింది. శత్రువుకూ మనకు మధ్య సాపేక్షిక బలాబలాల్లో నాటకీయమైన మార్పులను తీసుకువచ్చింది. మన ఆత్మరక్షణ యుద్ధం ప్రారంభంలో చాంగ్ కై–షేక్‌కు 43 లక్షల బలగాలుండగా అందులో 20 లక్షల రెగ్యులర్ బలగాలు. ప్రస్తుతం అతని దగ్గర 36 లక్షల మంది మాత్రమే వున్నారు. వాళ్లలో 18 లక్షల రెగ్యులర్ సైనికులు. వాడి రెగ్యులర్ బలగాల్లో మొదట అనేక 16.3లక్షల సంఖ్యను, రెండవ వలయంలో 1,70,000 సంఖ్యను (గ్జిన్ జియాంగ్‌లో అనేక డివిజన్లతో కలుపుకుని) మాత్రమే మొహరించగలిగాడు. విశాల దక్షిణ చాంగ్‌జియాంగ్ నది ప్రాంతలో వాడికి రెగ్యులర్ బలగాలే లేవు. ఒక సంవత్సరం 9 నెలల కాలంలో జూలై 1946 మార్చి 1948 మధ్య 160కి పైగా శత్రు బ్రిగేడ్లను మొత్తం 22.4 లక్షల సైనికులను మనం తుడిచిపెట్టాం. గ్జిన్‌జియాంగ్‌లో రెండో వలయం వద్ద, కొన్ని ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆరు చియాంగ్ బ్రిగేడ్లు తప్ప వాడి యూనిట్లన్నింటినీ మనం ఓడించాం. అందులో కొన్నింటిని రెండు లేదా మూడు సార్లు కూడా ఓడించాం. అనేక సార్లు సరఫరాలను తిరిగి పూరించుకోవడం ద్వారా పైకి శత్రువు రాశిలో బలంగా కనపడుతున్నప్పటికీ, వాసిలో చాలా బలహీనపడ్డాడు. ఈ మార్పు రీత్యా ప్రస్తుతం మన సైన్యానికి ఒక నూతన కర్తవ్యం ఏర్పడింది. అది ఏమంటే చాంగ్ కై–షేక్ నియంత్రిత ప్రాంతాల్లోకి మరింత ధైర్యంగా అడ్వాన్స్ కావడానికి శత్రు బలగాల్లోకి సూటిగా దూసుకుపోవడం కోసం మనం క్రాక్ బలగాల్ని పంపించాలి. బాహ్యభూభాగంలో పోరాడే బలగాలు ఒక వెనుకతట్టు అంటూ ఏమీ లేకుండా స్వతంత్రంగా పోరాడాలి. వాళ్లు విజయాలను సాధించి శత్రువును ఓడించడమేకాక పార్టీ విధానాలను అమలు జరిపి నూతన స్థావర ప్రాంతాల్ని నిర్మించాలి. మీరు హూనాన్, అన్‌హుయి, జియాంగ్సూలోకి కదిలిపోయి భారీ సంఖ్యలో శత్రు బలగాల్ని తుడిచి పెట్టారు. మీరు సాధించిన విజయం చాలా గొప్పది. అప్పుడు అంతర్భూభాగంలో పోరాడడం బాగా సులభమవుతుంది. ఇలా దాడి చేయడం ద్వారా శత్రు బలగాల్ని భారీ సంఖ్యలో మళ్లించగలుగుతాం. గత సంవత్సరం జూలై నుంచి షాంగ్సీ –క్వాహార్ –హెబై ప్రాంతం షాండాంగ్, షాంగ్సీ, ఉత్తర షాంగ్సీలలో మనం శత్రువు పెద్దా, చిన్నా ఆయువుపట్టులు అనేకాన్ని నిర్మూలించాం. అందువల్ల శత్రువు బలహీనపడ్డాడు. అదనపు బలగాలంటూ ఏమీ లేవు కనక బాహ్య భూభాగంలో మన బలగాలు మరింత తీవ్రంగా పోరాడాలి. నష్టాలకూ త్యాగాలకూ కఠిన శ్రమకు వెరవకూడదు. వాళ్లు వెనుకతట్టుపై ఆధారపడకూడదు. అలాగే నూతన ప్రాంతాలలో మానవ శక్తిని పాదార్థిక వనరుల్నీ వృధాగా పోనియరాదు. వాళ్లు తమ కర్తవ్యాన్ని మంచిగా నిర్వహించాలి. వెనుక తట్టున అంతర్భూభాగంలో ఉన్న యూనిట్లు తమ కృషిని కొనసాగిస్తూ 'మేకుల'న్నింటినీ (శత్రు ఆయువుపట్లు) లాగివేయాలి. యుద్ధ రంగానికి మద్దతుగా ప్రజలను ఉత్పత్తి కోసం సమీకరించాలి. మన విముక్తి సైన్య కర్తవ్యాలివే.

రాజకీయ రంగంలో, చాంగ్ కై–షేక్ బూటకపు జాతీయ అసెంబ్లీని సమావేశపరిచాడు. బూటకపు అధ్యక్షుడయ్యాడు. దీంతో మరింత ఒంటరయ్యాడు. యువాన్ షికాయి కూడా తాను చనిపోయే ముందు 83 రోజులు మాత్రమే గద్దె మీద ఉన్నాడు. ఇప్పుడు ఈ చాంగ్ 'అధ్యక్షుడ' య్యాడు. ఇతనికీ యువాన్‌కీ పెద్ద తేడా ఏమీ లేదనీ, ఇతను ఎంతో కాలం అధ్యక్షగిరీలో ఉండడని నేను భావిస్తున్నాను. ఒక పక్క చాంగ్ కై–షేక్ నియంత్రిత నగరాల్లో ప్రతి చోటా కార్మికులూ, విద్యార్థుల ఉద్యమాలు పెంపొందుతుండగా మారో వైపు ప్రతీ చోటా రైతాంగం గెరిల్లా యూనిట్లు నిర్మించుకుంటున్నారు. బలవంతపు సైన్యంలో చేర్చడాన్నీ, ధాన్యపు సేకరణనూ వ్యతిరేకిస్తూన్నారు. మన వైపు చూస్తే, జాతీయ ప్రజాస్వామిక ఐక్యసంఘటన మరింత విశాలవంతమైంది. భూస్వామ్య వర్గం, ఇతర భూస్వామ్య శక్తులను కూలదోశాం. కూలదోయాల్సిన నిరంకుశ దళారి బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహించే నాలుగు కుటుంబాలు తప్ప మిగతా వారందరిని ఈ చాంగ్ కై–షేక్ వ్యతిరేక ఐక్యసంఘటనలో చేరమని ఆహ్వానిస్తున్నాం.

ఆర్థికంగ చాంగ్ కై–షేక్ ప్రధానంగా అమెరికా సామ్రాజ్యవాదం సహాయం మీద ఆధారపడుతున్నాడు. కాని దానివల్ల అతని సమస్యలు పరిష్కారం కావు. అతని ద్రవ్య సంక్షోభం మొత్తం మీద ఆర్థిక సంక్షోభాలూ ఇప్పటికే చాలా తీవ్రంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రజలు అతన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆకలి, అంతర్యుద్ధం, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఎల్లెడలా ప్రజా ఉద్యమాలు బద్దలయ్యాయి. అంతర్యుద్ధాన్ని ఇంకా కొనసాగిస్తే అతి తర్వలోనే అతను కుప్పకూలిపోతాడు. రెండు సంవత్సరాల భారీ సమరాల తర్వాత మన వైపు చూస్తే కొన్ని ప్రాంతాలు ప్రత్యేకించి షాండాంగ్ రాష్ట్ర, ఉత్తర షాంగ్సీలు బాగా ఇబ్బందులకు గురయ్యాయి. కానీ మీ అవసరాలను మీరు తీర్చుకోవడం వల్ల విముక్తి ప్రాంతాలపై భారం తగ్గింది. వ్యవసాయ సంస్కరణలు జరిగినప్పటి నుంచీ ఉత్పత్తి పెరిగింది. దీంతో పాటు ఈ సంవత్సరం వాతావరణం కూడా అనుకూలంగా ఉంది. అంటే దీనర్థం గోధుమ పండిన తర్వాత మన కష్టాలు తొలిగిపోతాయి. మన ప్రాంతాలలో ఆర్థిక సంక్షోభం వుండదు. ప్రత్యేకించి, మన పట్టణ విధానాన్ని పరిశ్రమ, వాణిజ్యం, ఉత్పత్తి, రక్షణ విధానాన్ని రూపొందించి అమలు చేయడం ద్వారా అవి తగినంతగా విస్తరించగలవు. సహజంగా, ఇప్పటికీ మనకు కష్టాలు ఉన్నాయి. కానీ వాటిని అధిగమించగలం, అధిగమించాలి.

## 3

విధానాలు, క్రమశిక్షణకు సంబంధించి, ఇటీవల పార్టీ కేంద్ర కమీటి అనేక విధానపరమైన, క్రమశిక్షణా పరమైన డాక్యుమెంట్లు జారీ చేసింది. వాటిని మీరంతా బాగా చదివి, చిత్తశుద్ధితో అమలు చేస్తారని

ఆశిస్తున్నాను. అందులో వ్యవసాయ సంస్కరణ విధానం ఒక ముఖ్యమైన అంశం. అది చైనా విప్లవ విజయానికీ అపజయానికీ కారణం కాగలదు. అది మన యుద్ధ కృషితో అత్యంత సన్నిహిత సంబంధం కలిగినది. పట్టణ విధానం, పరిశ్రమ, వాణిజ్యంపై విధానాలకు సంబంధించి గతంలో చేసిన తప్పుల్ని సరిచేసుకోవాలి. ఇప్పటి నుంచీ మీరు ఒక నగరాన్ని పట్టుకుంటే మొట్టమొదట దాని ఫ్యాక్టరీలను, దుకాణాలను పరిరక్షించాలి. 'నిజమైన సైన్యం ప్రజల ప్రయోజనాలకు వీసమెత్తు కూడా భంగం కలిగించదు' అనే పాత సామెత ప్రకారం ఖచ్చితంగా వ్యవహరించాలి. ఐక్యసంఘటన విధానం చాలా ముఖ్యమైంది; అమెరికా వ్యతిరేక, చాంగ్ వ్యతిరేక జాతీయ ప్రజాస్వామ్య ఐక్యసంఘటన విస్తరిస్తూ కొనసాగుతుంది. దీంతో పాటు, మేధావులపై, బందీలపై విధానాలను సరిగ్గా అమలు చేయాలి.

మన సైన్యం ఈ విధానాల్ని సరిగ్గా అమలు చేయలంటే, దాని క్రమశిక్షణను బలోపేతం చేయాలి. ఇది వాటి అమలుకు హామీ ఇస్తుంది. మన క్రమశిక్షణ మూడు ప్రధాన క్రమశిక్షణా సూత్రాలలో భాగమే. మొట్టమొదటిది, ప్రజా ప్రయోజనాలను అన్యాయంగా అతిక్రమించవద్దు. మీరు గతంలో ఈ విషయంలో తగినంత బాగా చేయకపోయినప్పటికీ ఇటీవల మీరు గొప్ప అభివృద్ధిని సాధించారు. రెండోది, స్వాధీనపరుచుకున్న ప్రతీదాన్ని అప్పజెప్పాలి. మూడోది, మీ చర్యలన్నిటిలో ఆదేశాల్ని పాటించండి. మీరు ఈ నియమాల్ని పాటించడంలో మంచిగానే ఉన్నప్పటికీ లోపాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, ముందు చూపుతో సూచనలను అడిగి తెలుసుకోవడం గాని, తర్వాత రిపోర్టులను సమర్పించడం గాని ఇప్పటికీ అలవాటు కాలేదు. కొంత మంది తమకు ఇష్టమైనది చేస్తారు. ఈ పని శైలి అరాచకత్వం అవుతుంది. ఇప్పటి నుంచి స్థాయిల వారీగా ఆదేశాలను పాటించాలి. ముందుగానే మన కామ్రేడ్స్ సూచనల్ని అడిగి తెలుసుకోవాలి. తర్వాత రిపోర్టుల్ని సమర్పించాలి. అన్ని స్థాయిల్లో దీన్ని సరిగ్గా అమలు చేస్తే మన పని సులువవుతుంది. 'పర్వత దృఢత్వ' స్వభావానికి గురి కావద్దు. మీకు అప్పజెప్పిన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి పూర్తిగా సంసిద్ధం కావాలి. ఇవన్నీ అనవసరమైన కష్టాలను తొలిగించి విప్లవానికి ప్రయోజనం చేకూర్చుతాయి. ఇప్పుడు సంఖ్య, మన యూనిట్లు చాలా ఎక్కువగా, పెద్దవిగా ఉన్నాయి. కేంద్రీకృత, ఐక్య నాయకత్వంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మన కామ్రేడ్స్ ప్రతి ఒక్కరినీ స్వచ్ఛందంగా క్రమశిక్షణను అమలు చేయాలని అభ్యర్థించకుండా, విధానపరమైన, క్రమశిక్షణాపరమైన అన్ని ఉల్లంఘనలనూ తీవ్రంగా పరిగణించకుండా, మన విధానాలు, క్రమశిక్షణ సరిగ్గా అమలు కావు. ఇవన్ని చేస్తేనే త్వరగా విజయం సాధించి, నిర్మాణ కృషి వేగవంతం చేయగలం. ఒకవైపు మనం మంచిగా పోరాడాలి, మరో వైపు మన విధానాల్ని, క్రమశిక్షణనూ అమలు చేయాలి. ఈ పద్ధతిలో మనం కృషి చేయకపోతే, దేశవ్యాప్తంగా ఉన్న 90 శాతం పైగా ప్రజలతో మమేకమ్యయే లక్ష్యాన్ని మనం సాధించలేం. 90 శాతం పైగా ప్రజలు మనకు మద్దతు ఇచ్చినప్పుడే మనం విజయం సాధించగలం.

## 4

### సైన్య నిర్మాణానికి సంబంధించి

1. రాజకీయ నిర్మాణం, సాధారణంగా చూస్తే, గతంలో మీరు చాలా బాగా పోరాడారు. ఎర్రసైన్యం సంప్రదాయాన్ని కొనసాగించారు. కాని, మీరు రాజకీయ నాయకత్వం గురించి, రాజకీయ కృషికి చెందిన ప్రాముఖ్యత గురించి పూర్తిగా గుర్తించడంలో విఫలమవుతున్నారు. ఇక నుంచి రాజకీయ విభాగాలు, రాజకీయ క్యాడర్లే కాక సైనిక విభాగాలు, మిలటరీ క్యాడర్లు కూడా రాజకీయ కృషి జరపాలి. మన పార్టీ మన రాజకీయాల బలంపైనే మన బలగాల యుద్ధ సామర్థ్యం ఆధారపడి ఉంటుంది. కనుక రాజకీయ నాయకత్వాన్ని పటిష్టం చేసినప్పుడే, దృఢమైన రాజకీయ కృషి సాగించినప్పుడే సైనిక యూనిట్లు సంఘటితమవుతాయని, బలగాల మొరేల్ పెంపొంది, సమరాల్లో గెలుపు సాధిస్తామని కమాండర్లు తెలుసుకోవాలి. మీరు సైనికుల వర్గ స్పృహను పెంపొందించాలి. తాము కార్మికవర్గ బలగాలమని, శ్రామిక ప్రజల బలగాలమని, అధికారులూ, సైనికులందరూ ప్రజలకు సేవ చేయాలని అర్థం చేయించాలి. ఈ అవగాహన సైన్యానికీ, ప్రజలకూ మధ్య సంబంధాల్ని మెరుగుపరుస్తుంది. సైన్యం పట్ల ప్రజల్లో మరింత ప్రేమను పెంచుతుంది. ప్రజల పట్ల పోరాడే యోధుల పట్ల క్యాడర్ల బాధ్యతను పెంపొందిస్తుంది. పోరాట యోధులు ధైర్యంగా పోరాడేలా చేస్తుంది. స్వచ్ఛందంగా క్రమశిక్షణను పాటింప జేస్తుంది. ప్రజలతో మంచి సంబధాలు కొనసాగేలా చేస్తుంది. క్యాడర్లను గౌరవించి ప్రేమిస్తుంది. ప్రజా ప్రభుత్వం పట్ల శ్రద్ధ కలిగిస్తుంది. అటువంటి అంతరంగిక ఐక్యత ఉంటేనే మనం శత్రువుపై కేంద్రీకరించి పోరాడగలుగుతాం. గత సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న విముక్తి సైన్యానికి చెందిన యోధులు మూడు తనిఖీలు పూర్తి చేసుకుని యుద్ధ రంగానికేగారు. వాళ్లంతా చాలా బాగా పోరాడతున్నారు. ఎల్లెడలా విజయాలు సాధిస్తున్నారు. సైన్యంపై పార్టీ నాయకత్వాన్ని పటిష్టం చేస్తే, దాని రాజకీయ కృషిని పెంపొందిస్తే, మన సైన్యం అజేయ మవుతుందని ఇది రుజువు చేస్తోంది.

సైనిక కృషి, రాజకీయ కృషి, సైన్య నిర్మాణంలో ముఖ్యమైన అంశాలు. రెండింటిని సజావుగా నిర్వహించాలి. దేనినీ నిర్లక్ష్యం చేయకూడదు. సైనిక, రాజకీయ క్యాడర్లు సమైక్యమవ్వాలి; ఒకరి నుంచి మరొకరు 'స్వాతంత్ర్యాన్ని' ప్రకటించుకోకూడదు. విమర్శ, స్వయం విమర్శ ద్వారా చక్కని ఐక్యత సాధ్యమవుతుంది. గతంలో కొంత మంది కామ్రేడ్స్‌లో విమర్శ, స్వయం విమర్శ స్పృహ లేదు. వారు విమర్శను తట్టుకోలేకపోయేవారు. ఇది మంచిది కాదు. ఎవరైనా లోపాన్ని ఒకసారి సరి చేసుకుంటే అది ఇక వారిలో కొనసాగదని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఒక తప్పు చేసి, దాన్ని గుర్తించడానికీ, సరిచేసుకోవడానికీ తిరస్కరిస్తే, వారిలో ఆ లోపం ఉండిపోతుంది. అలాగే కొంత మంది కామ్రేడ్స్ వ్యక్తివాద వీరత్వ ధోరణికి గురౌతున్నారు. తాము గొప్పగా సేవ చేసామని భావిస్తూ గర్వంతో ఉప్పొంగుతుంటారు. పార్టీ తమకు కావలసిన విధంగా వుండాలని కోరుకుంటారు. వాస్తవానికి

మీ గొప్పదనం అంటూ ఏదైనా ఉంటే అది ఎక్కడ నుంచి వచ్చింది? పార్టీ, ప్రజల శక్తి మీద ఆధాపడి వచ్చినది కాదా? నిజంగా యుద్ధం చేసినది పోరాటశ్రేణులు. వాళ్లు ధైర్యంగా పోరాడి తమ ప్రాణాలర్పిస్తే వారి చర్యల ఘనత మీదని చెప్పుకుంటున్నారు. ఇది ఎలా సమర్థనీయం. ఉదాహరణకు, మన ప్రజా విముక్తి సైన్యం ఒక సమరంలో విజయం సాధిస్తే, చాలా మంది ప్రజలు ఇదంతా నా గొప్పతనం అని అంటారు. నన్ను మన సైన్యానికీ ప్రతినిధిగానే వారు ఎంచుతున్నారని నాకు తెలుసు. ప్రజా విముక్తి సైన్యం విజయమంటే, మన కామ్రేడ్స్ అందరి గొప్పతనమని నేను తెలుసుకోవాలి. నా సామర్థ్యాన్ని అతిగా అంచనా వేసుకోకూడదు. వాస్తవమేమంటే, నా సామర్థ్యం పరిమితమైంది. నేను మరింతగా కృషి చేసి ఉండవలసింది. ఆ ఘనతను నేనెలా ఆమోదిస్తాను? అంటే ఇతరులు ఆ గొప్పతనాన్ని నాకు పర్తింపజేస్తే, దానంతటినీ నేను కింది శ్రేణులకు ఆపాదిస్తాను. అదే విధంగా మీరు కూడా చేస్తే మంచిదని నేను భావిస్తున్నాను. వ్యక్తివాద వీరత్వాన్ని మనం వ్యతిరేకిస్తాం. విప్లవ వీరత్వాన్ని ఎత్తిపడతాం. ఇరవై లక్షల, అనేక వందల, వేల సైనికులు ఉన్న మొత్తం మన సైన్యంలో అనేక మంది నిజమైన వీరులున్నారు. మనం విప్లవ వీరత్వాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తే, వ్యక్తివాద వీరత్వానికి ప్రాచుర్యం తగ్గిపోతుంది. అంతర్గత ఐక్యత సాధించుకోగలుగుతాం. తద్వారా 'సీనియర్', 'హీరో' వంటి అనవసరమైన మానసిక బరువులను విడిచి పెట్టగలుగుతాం. సూత్రరహిత అసంతృప్తి విమర్శలు తట్టుకోలేనితనం మొదలైన లోపాలను అధిగమించగలుగుతాం. ప్రతి కామ్రేడ్ నిస్వార్థంగా తమ సైద్ధాంతిక అవగాహనను పెంచుకోవాలి. కమ్యూనిస్టు నైతికతను ప్రోత్సహించాలి. ఈ పద్ధతిలో మీరు గట్టిగా కృషి చేయగలరని నేను భావిస్తున్నాను.

**2. సైన్య నిర్మాణం.** సైన్య నిర్మాణానికి సంబంధించి మొట్టమొదట మన కామ్రేడ్స్ ఎత్తుగడల గురించి నేర్చుకోవాలి. ప్రతి జాతికి తనకంటూ ఎత్తుగడలు ఉంటాయి. ఎందుకంటే మనం రెండు దశాబ్దాలుగా విప్లవ యుద్ధాలు నిర్వహిస్తున్నాం. మనకు కూడా మన ఎత్తుగడలు ఉన్నాయి. అయితే వాటన్నింటినీ ఇంకా రాతపూర్వంగా పెట్టలేదు. ఎందుకంటే దాన్ని ఒక పద్ధతి ప్రకారం ఇంకా క్రోడీకరించలేదు. అయితే ఇప్పుడు మనకు ఎత్తుగడలపై రెండు అనువాద కోర్సులు ఉన్నాయి: ఒక పుస్తకం 'ఎత్తుగడలు' కాగా, మరో పుస్తకం 'సాధారణ ఎత్తుగడలు' వీటిని సోవియట్ యూనియన్‌లో ప్రచురించారు. ఈ రెండు పుస్తకాలను చాలా బాగా రాసారు. రిఫరెన్స్ మెటీరియల్‌గా ఇది ఉపయోగపడుతుంది. వాటిని మీరు శ్రద్ధగా చదువుతారని నేను భావిస్తున్నాను. మనం సోవియట్ పాఠ్య పుస్తకాల నుంచే కాక, స్వయంగా మన విప్లవ పోరాటంలో అభివృద్ధి చేసిన సమగ్ర ఎత్తుగడలను క్రోడీకరించడం నుంచి కూడా నేర్చుకోవడం ఆరంభించాలి. అనేక యుద్ధ రంగాల్లో చర్యలను మనం పరీక్షించాం. సాధారణంగా చెప్పాలంటే, అన్ని సమరాల్లో చాలా మంచి ఫలితాలు సాధించాం. అయితే ప్రధాన సమరాలలో ముఖ్యంగా అనేక సైనిక ఫార్మేషన్ల సమన్వయంతో చేసిన చర్యలు ఉన్న భారీ స్థాయి క్యాంపెయిన్లలో అనేక ఎత్తుగడల లోపాలు బయటపడ్డాయి. ఉదాహరణకు, శత్రు కార్యకలాపాలపై ఇంటెలిజెన్స్‌లో, ఆపరేషన్లు నిర్వహించడంలో వివిధ యూనిట్ల సమన్వయంలో, కమ్యూనికేషన్లలో, లయెజాన్‌లో, యుద్ధరంగ సేవలలో లోపాలున్నాయి. మధ్య జియాంగ్సులో అనేక సమరాల్లో మీరు ఏడు విజయాలు సాధించారు. కాని మీరు మీ అనుభవాన్ని ఒక పద్ధతి ప్రకారం క్రోడీకరించలేదు. వాటిని క్రోడీకరించండం అవసరం. ఎందుకంటే, మీరు సుదీర్ఘకాలం పాటు చాంగ్ కై-షేక్ యంత్రీకరించిన బలగాలతో పోరాడారు. అనేక యుద్ధ పద్ధతులను నేర్చుకున్నారు. మనల్ని ఎదుర్కొనే శత్రువుతో ఎలా వ్యవహరించాలో ఇప్పుడు మీకు తెలుసు కానీ, మీరు మరొక అడుగు ముందుకు పోయి శత్రువును అధ్యయనం చేస్తే, శత్రువుకు వ్యతిరేకంగా మీ ఎత్తుగడల్ని మెరుగుపరచుకోగలుగుతారు. శత్రువు వినాశనానికి చేరువవుతున్నాడు కనక, శత్రు ఎత్తుగడలలో మార్పు ఉండ కూడదనుకోవద్దు. శత్రువు అనేక నష్టాల్ని చవి చూసాడు కనక, కొన్ని మార్పులు చేసుకోక తప్పదు. మనం నిరంతరం శత్రు ఎత్తుగడలను పరిశీలించాలి. శత్రువుపై ఎలా పోరాడాలో అధ్యయనం చేయాలి. శత్రువులో బలమైన అంశాల్ని కాక, దాడి చేయడానికి పూర్తిగా ఓడించడానికీ బలహీనమైన అంశాల్ని వెతికి పట్టుకోవాలి.

అనేక కొమింగ్‌టాంగ్ ప్రధాన సైనిక యూనిట్లలో కొన్నింటిని (ఉ దాః పునర్నిర్మించిన 74వ డివిజన్) మనం ధ్వంసం చేశాం; నూతన 1వ కోర్, నూతన 6వ కోర్ వంటి మరి కొన్ని దాదాపు ధ్వంసం అయ్యాయి. 5వ కోర్, 11వ డివిజన్ వంటి మిగతా బలగాలు మన చేతుల్లో తీవ్ర నష్టాల్ని చవిచూశాయి. మనం మిగిలిన శత్రు యూనిట్లను నిర్మూలించే మార్గాలను వెతకాలి. ఒక సారి అలా చేస్తే, సగానికి పైగా సమస్య పరిష్కారం అవుతుంది. 5వ కోర్, 11వ, 7వ డివిజన్ల వంటి శత్రు ప్రధాన యూనిట్లతో ప్రత్యేకించి ఎలా తలపడాలో మీరు అధ్యయనం చేయాలి. మీ కోసం ఒక పద్ధతిని నేను ఆలోచించాను. అదేమంటే పెద్దచేపను పట్టే పద్ధతి. మీరు ఒక పెద్ద చేపను పట్టుకోవాలంటే, తొందరపడి వెంటనే దాన్ని నీటి నుంచి బయటకు లాగవద్దు. కారణమేమంటే, అది వలలో కొంచెమే చిక్కుకుని పెనుగులాడుతుంది. ఈ సమయంలో మీరు దాన్ని లాగటానికి ప్రయత్నిస్తే, అది జారిపోతుంది. దాన్ని కొంచెం సేపు నీళ్లల్లోనే ఉండనిస్తే దాని శక్తంతా పోతుంది. అప్పుడు మీ చేతికి చిక్కుతుంది. అలాగే శత్రువు 5వ కోర్‌తో కూడా 'ప్రలోభపెట్టే' పద్ధతిలో వ్యవహరించాలి. ఆ కోర్ దాడికి వచ్చినప్పుడు మీరు రిట్రీట్ కావాలి. పరిస్థితులు మనకు అనుకూలంగా ఉంటే, దాన్ని మీరు అడ్డుకోవచ్చు. లేకపోతే అలా చేయకూడదు. ఈ విధంగా, మన విన్యాసాలు సాగించడం ద్వారా శత్రు బలగాలు తరిగిపోయి, అమ్యునిషన్ చాలా వరకు అడుగంటుతుంది. అప్పుడు మనం దాడికి భారీ బలగాన్ని దించి వాడిని నిర్మూలించాలి. కనుక 5వ కోర్ వంటి ఒకటి, రెండు పెద్ద చేపల్ని పట్టుకోవడానికి మీరు సిద్ధం కావాలి.

మనం ఎన్నడూ జఠిలమైన సమరాలు సాగించలేదని నేను అనడం లేదు. కాని, మనం మన లక్ష్యాన్ని సరిగ్గా అంచనా వేయాలి. మన ముందున్న నిర్దిష్ట శత్రు యూనిట్‌ను బట్టి మనం ఏ రకంగా సమరం నిర్వహిస్తామనేది తేల్చుకోవలసి ఉంటుంది. శత్రు బలగాలు బలహీనంగా ఉంటే, మనం ముందుకు పోయి వారు సర్దుకుని పొజిషన్లు తీసుకోకముందే వారిపై పడాలి. వారు భయపడిపోతారు. అప్పుడు పోరాటం త్వరగా ముగిస్తుంది. ఎర్రసైన్యం మొదటి సైనిక గ్రూపు రూపొందించిన 'మూడు తీవ్రమైన ఎత్తుగడలు' మౌలికమైనవి. అవి ఈ రోజుకీ అనుసరణీయమే. ఏది ఏమైనా మనం ఒక మూర్ఖ శత్రువుతో వ్యవహరిస్తున్నప్పుడు, ఈ ఎత్తుగడలు శక్తివంతంగా ఉండకపోవచ్చు. మనకు నష్టం కలిగించవచ్చు. ఈ సందర్భంగా 'పెద్ద చేప కోసం గాలం వేయడం' అనే ఎత్తుగడను అనుసరించడం మంచిది. గతితార్కికంగా అనుగుణమైనది. మరోసారి చెబుతున్నాను. పెద్దా, చిన్న చేపను పట్టుకునే వివిధ పద్ధతుల నుంచి బలమైన లేదా బలహీనమైన శత్రువుతో, పెద్ద లేదా చిన్న శత్రు యూనిట్‌తో పోరాడే వివిధ పద్ధతులను మనం తెలుసుకోవచ్చు. ఒక బలహీనమైన లేదా చిన్న శత్రువుతో పోరాడడానికి సాపేక్షికంగా సరళమైన, సూటైన పద్ధతిని మనం వినియోగించవచ్చు. ఒక బలమైన లేదా పెద్ద శత్రువు అయితే పద్ధతి ప్రకారం గైడ్‌లైన్లను రూపొందించుకొని సమరం ఆరంభం కాగానే మోసగించే ఎత్తుగడలతో మనం వాడిని మభ్యపరచగలగాలి. ఈ వాస్తవాన్ని మీరు అధ్యయనం చేసి దృష్టిలో వుంచుకోవాలి.

దీంతో పాటు, ఇతర ముఖ్యమైన ఎత్తుగడల సూత్రాలు కూడా ఉన్నాయి. దానికి మనం తీవ్రంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంటుంది. వివిధ వాతారణ పరిస్థితులకు, వివిధ రకాల టెర్రయిన్లకు వివిధ రకాల శత్రువుకు అనుగుణంగా వివిధ రకాల సమరాల్లో పోరాడడం వంటివి అందులో ఉంటాయి. మనం పరిగణనలోకి తీసుకోవలసిన యితర విషయాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, వెనుకతట్టు ప్రజల మద్దతుతో అంతర్ భూభాగంలో మనం పోరాడుతుంటే, నిర్మూలించే విన్యాసాల్ని ఆపరేషన్లలో అనుసరించవచ్చు. బహిర్భాభాగంలో పరిస్థతులు తక్కువ అనుకూలంగా ఉండే చోట మనం పోరాడుతుంటే, చలన యుద్ధం నిర్వహించడం ఉత్తమం. భవిష్యత్తులో, పరిస్థతులు మారినప్పుడు శత్రువు ఫోర్టిఫికేషన్లను ఆక్రమించే ఎత్తుగడల్ని, స్థావర యుద్ధం నిర్వహించడాన్ని మనం నేర్చుకోవాలి. శత్రువుకూ, మనకూ మధ్య సాపేక్షిక బలంతో గొప్ప మార్పులు కూడా రావచ్చు. దీన్ని మనం పరిగణనలోకి తీసుకొని అవసరమైన సన్నాహాలు చేసుకోవాలి. గతంలో కౌమింగ్‌టాంగ్ బలగాలు అసాధారణమైన అనుకూల పరిస్థితులు కలిగి వుండేవి. వైమానిక బలగాలు, భూమిపై యంత్రీకరించిన వాహనాలు, రైళ్లు, నీటిపై పడవలూ, యుద్ధ నౌకలు వుండేవి. వాళ్లకు ఇంకా అనేక పొడవైన 'కాళ్లు' ఉండి వేగంగా కదిలిపోయేవాళ్లు. అందువల్ల బాగా గర్వంగా కనపడేవాళ్లు. అది మనకే మంచిదయింది. మనం శత్రువుతో విచక్షణారహితంగా పోరాడడం కాకుండా కొన్ని ప్రదేశాల్ని వదిలిపెట్టి పోయాం. గత సంవత్సరం దాడి స్థితికి మారినప్పటి నుంచి మనం వారి 'కాళ్ల'ను కొన్నింటిని నరికివేశాం. దీంతో వారి వేగం తగ్గింది. మిగిలిన 'కాళ్ల'న్నింటిని నరికి వేసేందుకు కూడా మనం పోరాడాలి. వాళ్లు మనలాగే సాధారణంగా రెండు కాళ్లపై మాత్రమే పరిగెత్తేలా చేయాలి. అప్పుడు వాళ్లు ఎప్పటికీ మనతో సమవుజ్జీ కాలేరు. భవిష్యత్తులో మనకు కూడా అదనపు పొడవైన 'కాళ్లు' వస్తాయి. ఈశాన్య విముక్తి ప్రాంతంలో ఐదు వేల కిలోమీటర్లకు పైగా రైలు మార్గాలు ఉన్నాయి. అంటే అక్కడున్న మన విముక్తి సైన్య యోధులకు కౌమింగ్‌టాంగ్ బలగాల కన్నా చాలా పొడవైన 'కాళ్లు' ఉన్నాయన్నమాట. దీంతో అక్కడ మనం యుద్ధం సాగించడానికి చాలా సులభం అవుతోంది.

ఎత్తుగడల్ని నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యత మీరందరూ అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాను. ఇతరుల నుంచి వాటిని నేర్చుకోవడానికి తగినంత నమ్రత కలిగి వుండాలి. ఈ విషయంలో ఛీఫ్స్ ఆఫ్ స్టాఫ్‌లుగా ఉన్న కామ్రేడ్స్ మరింత బాగా శ్రద్ధ వహించాలి. మీ యూనిట్లలో కొంతమంది కామ్రేడ్స్ స్టాఫ్ కృషి అంత ముఖ్యమైనది కాదని భావిస్తున్నారని నాకు తెలిసింది. అది తప్పు. ఒక సైనిక యూనిట్‌కు సిబ్బంది విభాగం అనేది తన నాయకత్వ కార్యాలయాలలో ఒక విభాగం. దీంట్లో పని చేసే వారికి నైపుణ్యం, నేర్చుకునే తత్వం ఉండాలి. ప్రత్యేక లక్షణాలు వున్న వ్యక్తులను ఛీఫ్స్ ఆఫ్ స్టాఫ్‌లుగా ఎంపిక చేయాలి. సైన్యంలో సిబ్బంది కృషి చాలా ముఖ్యమైనది కావటం వల్ల, దాన్ని బలోపేతం చేయాల్సి ఉంటుంది. మన కామ్రేడ్స్ అందరూ సిబ్బంది నిర్మాణాలకు తగిన గౌరవం ఇస్తారని నేను భావిస్తాను. సిబ్బంది అధికారులూ తమ కర్తవ్యాన్ని మనసులో పెట్టుకుని సుదీర్ఘ పథకాలను రూపొందించుకోవాలి. వారు తమ అనుభవాన్ని విశ్లేషించుకోవాలి. సమరాలను ఆర్గనైజ్ చేయడంలో తమ అనుభవాన్ని విశ్లేషించుకోవాలి. సమరాలను ఆర్గనైజ్ చేయడంలో కొన్నింటిలో మనం చాలా బాగా చేశాం. మరి కొన్నింటిలో చాలా లోపాలున్నాయి. ఆపరేషన్లను ఆర్గనైజ్ చేయడంలో సమర్థత లేకపోవడం వల్ల కొన్ని సమరాల్లో మనం అంత బాగా పోరాడలేకపోయాం. ఒక సమరానికి ముందు సమావేశాలు జరిపి శ్రద్ధగా చర్చలు నిర్వహిస్తే, అందులో పాల్గొన్న వివిధ యూనిట్లు తమ బలగాలను బాగా మోహరించగల్గుతారు. ఆపరేషన్లలో మనం మంచి ఫలితాలు సాధించగల్గుతాం. ఒక సమరాన్ని ఆర్గనైజ్ చేయడానికి, మొట్టమొదట, మనం పరిస్థితులన్నింటిని తెలుసుకోవాలి. రెండోది, సునిశితమైన పథకం తయారు చేయాలి. బలగాలను జాగ్రత్తగా మోహరించాలి. 'సునిశితమైన పథకాలు విజయాన్ని సాధిస్తాయి.' అని మహోపాధ్యాయుడు సున్‌జూ రచించిన యుద్ధ కళ చెబుతుంది. ఇది అత్యంత వాస్తవం. మనం ఒక మంచి పథకాన్ని రూపొందించి, ఆదేశాలు సరిగ్గా జారీ చేస్తే, మన ఆలోచనల్ని మన యోధులకు పూర్తిగా అర్థం చేయించగల్గితే సమరంలో గెలుస్తాం.

ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఉంది. అదేమంటే మొత్తం పరిస్థతిని గట్టిగా మనసులో పెట్టుకోవాలి. లేదా ఎల్లప్పుడూ ఒక సమగ్రమైన దృక్పథం కలిగి ఉండాలి. 'పర్వత దృఢత్వ స్వభావం', పని శైలిలో గెరిల్లా వాదం, స్వార్థపూరిత శాఖావాదం (డిపార్ట్

మెంటలిజం), యుద్ధ ప్రభువాదం వంటి ధోరణులు నిర్మూలించుకోవాలి. ఇప్పటి నుంచి బలగాలను తిరిగి భర్తీ చేయడం, జబ్బు పడిన, గాయాల పాలైన, వృద్ధుల, బలహీనుల, వికలాంగుల సంరక్షణకు ప్రామాణిక పద్ధతులు ఉండాలి. అనేక ఇతర లాజిస్టికల్ కర్తవ్యాలు కూడా క్రమంగా ఐక్య నియంత్రణ కిందికి వస్తాయి. కొన్ని కార్యాలయాలు కలిసిపోతాయి. అన్ని ఫీల్డ్ సైన్యాలూ పార్టీ కేంద్ర కమిటీకి చెందిన సైనిక కమీషన్ ఐక్య కమాండ్ కింద ఉంటాయి. కేంద్రీకృత, ఐక్య నియంత్రణ అమలుకు వివిధ చిన్నా, పెద్దా 'పర్వత ధృఢత్వం' ఆలోచనలను తొలగించుకోవడానికి ఉన్న ప్రాధాన్యతను మీరంతా గుర్తిస్తారని ఆశిస్తున్నాను. మన బలగాలన్నింటినీ ఒక దగ్గరికి సమీకరించకుండా మనం గెలుపు సాధించలేం. కేంద్రీకరణ జరిగే క్రమంలో మనం కష్టాలను ఎదుర్కోవడం చాలా సహజం. కానీ, వాటిని మనం అధిగమించగలమనే విశ్వాసం నాకు వుంది.

సైనిక ప్రజాస్వామ్యం మన ఎర్రసైన్యంలో సుదీర్ఘ కాలం నుంచే ఒక సాంప్రదాయంగా ఉంది. దాన్ని ఇప్పుడు మనం పూర్తి స్థాయిలో అమలు జరపాలి. కానీ ప్రజాస్వామ్యాన్ని నాయకత్వంతో జోడించాలి. అంటే, మనం కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి. ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేయడమంటే అర్థం, కింది స్థాయిలో వారు తమ పైస్థాయిలో ఉన్న వాళ్ల మీద క్రమం తప్పకుండా తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలి. వాటిని పైవారు నిరంతరం ఆహ్వానిస్తూ, కింది వారి అభిప్రాయాలను సూచనలనూ అధ్యయనం చేయాలి. ఆచరణ యోగ్యమైన వాటిని క్రోడీకరించాలి. వాటి అమలు కోసం తిరిగి వాటిని కిందికి తీసుకొని వెళ్లాలి. చైర్మన్ మావో రూపొందించిన నాయకత్వ పద్ధతి ఇదే. ప్రజల భావాలను సాంద్రీకరించండి, తిరిగి వాటిని వారి వద్దకు తీసుకెళ్లండి. 'ప్రజల నుంచి ప్రజల వద్దకు'. నాయకత్వాన్ని వదిలేసి ప్రజాస్వామ్యాన్ని మాత్రమే అమలు చేస్తే తోక పట్టుకొనిపోయే వాదం (టెయిలిజం) లేదా అరాచకవాదం నెలకొంటుంది. కింది స్థాయిలో ఉత్పన్నమయ్యే భావాలలో ఏవి సరైనవో, ఏవి కావో తెలుసుకోవడానికి మనం మంచిగా విశ్లేషించాలి. సరైన సూచనలను అమలు చేయడానికి మనం ప్రజలను ప్రోత్సహించాలి; కొంత మంది కామ్రేడ్స్ తప్పుడు భావాలు కలిగి వుంటే, వారికి విషయాలను అర్థం చేయించాలి; వారి భావాలను సరి చేసుకునేందుకు తోడ్పడాలి. నాయకులైన మీరు వాళ్లను సరి చేయడంలో విఫలమైతే పని దెబ్బతింటుంది. దానికి మీరు బాధ్యత వహించవలసి ఉంటుంది. మరో వైపు, యుద్ధ ప్రభుత్వాన్ని, ఆదేశాలు జారీచేసే తత్వాన్ని మనం వ్యతిరేకించాలి. కింది వారికి కర్తవ్యాలను అప్పజెప్పేటప్పుడు, వారు వాటిని నెరవేర్చగలుగుతారో లేదో మనం పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఆ కర్తవ్యాల్ని నెరవేర్చలేనప్పుడు మనం అటువంటి ఆదేశాలను ఇవ్వకపోతేనే మంచిది. నాయకులకు ఉన్నత బాధ్యతా స్పృహ వుండాలి. అందువల్ల నష్టాలను తగ్గించుకోవడానికి ఎత్తుగడలపై దృష్టి పెట్టండి. వారు కింది వారికి ఆచరణలో తోడ్పడాలి. కింది వారు పై వారి ఆలోచనల్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. పైవారు కింది వారూ ఒకే దృష్టితో ఉంటే మనం అజేయులమవుతాం.

చివరిగా, శత్రువును ఎదుర్కోవడం గురించి, భయపడడం గురించి కొన్ని మాటలు చెప్పాలనుకుంటున్నాను. ఇప్పుడు చాంగ్ కై-షేక్ చరమ దశలో ఉన్నాడు. సామ్రాజ్యవాదం ఎంత తీవ్రంగా ప్రయత్నించినా అతన్ని ముప్పు నుంచి కాపాడలేదు. అందువల్ల శత్రువును ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా మనకు మంచి పునాదులున్నాయి. అట్లా చేయాలంటే మనం రాజకీయ దృఢత్వం కలిగి వుండాలి. ఇది ఒక చారిత్రక భౌతికవాద దృక్పథం. మన విశ్లేషణ సామాజిక అభివృద్ధి సూత్రంపై ఆధారపడి వుండడం ద్వారా కార్మికవర్గ లక్ష్యం వర్ధిల్లుతుందని, చైనా విప్లవం గెలుస్తుందని, భూస్వామ్య, విప్లవ వ్యతిరేక బలగాలు అంతమవుతాయనే నిర్ధారణకు మనం రాగలుగుతాం. దీంతో పాటు అంతర్జాతీయంగా మనకు అనుకూలంగా ప్రచండమైన మార్పులు చోటు చేసుకున్నాయి. కాబట్టి మనం అశావాదులం ఎందుకు కాలేం? కనీసం యుద్ధ రంగంలో మన ముందుకు శత్రువు వచ్చినప్పుడు కొంచెమైనా వాడిని ఎదిరించ ప్రయత్నించలేమా? శత్రువు బలహీనుడైనా బలమైన వాడిగానే భావించి మనం పోరాడాలి. లేకపోతే తప్పులు చేస్తాం. ఎందుకంటే, శత్రువును తక్కువ అంచనా వేస్తే, సమరానికి ముందు ఎటువంటి సన్నాహాలు చేసుకోం. శత్రువును ఓడించడంలో, శత్రు కోటను పట్టుకోవడంలో ఎందుకు విఫలమవుతాం అని కొంతమంది కమాండర్లు అడగచ్చు. 'మనం తప్పకుండా విజయం సాధిస్తాం' అని పోరాట యోధులు ప్రతిస్పందించవచ్చు. సమరం ప్రారంభించిన తరువాత శత్రు ఆయువు పట్టును పట్టుకోవడానికి ఎంతో సమయం పట్టదు అనే ఆలోచనతో తగిన సన్నాహాలు చేసుకోవడంలో వారు నిర్లక్ష్యం చేయవచ్చు. చాలా తరచుగా వాళ్లు అననుకూలంగా మారితే ఆయువుపట్టును పట్టుకోవడంలో విఫలం కావచ్చు. భారీ నష్టాలు పొందవచ్చు. కాని, శత్రువుకి భయపడమని దీనర్థం కాదు. కొంత మంది కామ్రేడ్స్ 'విప్లవం విజయవంతమవుతుంది, మాకు దాని పట్ల సందేహమేమీ లేదు. యుద్ధంలో సాధారణమైన చావు అంటేనే మాకు భయం' అని అంటున్నారు. ఇటువంటి వాళ్లు జీవితంలో ఒక విప్లవ దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోలేదని ఇది తెలియజేస్తుంది. కమ్యూనిస్టు పార్టీలో చేరిన మొదటి రోజే, విప్లవానికి జీవితాన్ని అంకితం చేస్తామని మనం ప్రతిజ్ఞ చేసాం. విప్లవం చేయడానికి పార్టీలో చేరాలని ఒకసారి మనం నిర్ణయించుకున్న తరువాత, జీవితం గురించి మనం ఎందుకు ఆందోళన పడాలి? విప్లవ లక్ష్యం కోసం మనం త్యాగం చేయడం ఎంతో గొప్ప విషయం. అది గౌరవనీయమైన చావు.

వ్యవసాయ సంస్కరణోద్యమం ప్రారంభమైనప్పటి నుంచి, 'మూడు తనిఖీల' తరువాత మన సైనిక యూనిట్లు అన్ని విషయాల్లోనూ ప్రగతి సాధించారు. ఒక నూతన దృష్టిని చేపట్టారు. ఇది ఆరంభం మాత్రమే. ఆచరణాయుత పోరాటాల్లో మీరు ఈ అభివృద్ధిని కొనసాగిస్తారని నేను ఆశిస్తున్నాను. మరిన్ని గొప్ప విజయాలు సాధిస్తూ పార్టీ, ప్రజలు మీపై వుంచిన గొప్ప చారిత్రక కర్తవ్యాన్ని మీరు పరిపూర్తి చేస్తారనే విశ్వాసం నాకు వుంది.

# పల్లెలను మింగేస్తున్న ఓపెన్‌కాస్టులు

తెలంగాణ వచ్చినంక ఓపెన్ కాస్టులుండవని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. గోదారికి ఇరువైపులా వున్న పల్లెలను మట్టి దిబ్బలుగా మార్చే ఓపెన్ కాస్టులకు పర్మిషన్లు ఇస్తూనే, మరో వైపు ఓసీలు తవ్వుతూ హరితహారం పేరుతో వందల, వేల మంది ప్రజలు వున్న గ్రామలను చిన్నాభిన్నం చేస్తూ నాశనం చేస్తున్నాడు. ఇలా పర్యావరణాన్ని నాశనం చేసి సంపాదించింది ఎంత? అని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మహా అయితే 500 కోట్లు. దీని కోసం అక్కడి పర్యావరణాన్ని దెబ్బతీస్తూ, ప్రజలున్న పల్లెలను తరుముతూ 500 కోట్ల కోసం ఇంత విధ్వంసం చేయాల్సిన అవసరం వుందా? ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకునిగా కేసీఆర్ చెప్పిన మాటలు ఏమై పోయాయని పల్లెలు అడుగుతున్నాయి. బొగ్గు ద్వారానే కరెంట్ ఉత్పత్తి ఆధారపడి వుందా? వేరే ప్రత్యామ్నాయ మార్గాలు లేవా? అని ప్రజలు నిలదీస్తున్నారు. కేసీఆర్‌కు నిజంగా పల్లెలపైన, ప్రజలపైన ప్రేమే వుంటే ఓసీలకు ఇచ్చిన పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని తగ్గించి విద్యుత్ ఉత్పత్తికి ఉన్న ప్రత్యామ్నాయ వ్యవస్థలపై దృష్టి పెట్టాలని నిర్వాసిత ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామం. పెద్దపల్లి, మంథని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా 3 కిలోమీటర్ల పొడవునా గ్రామం విస్తరించి వుంది. గతంలో రోడ్డు నుంచి అర కిలోమీటరు వరకు లోపల పచ్చని పల్లె వుండేది. ఆ పల్లెను 15 ఏండ్ల క్రితమే సింగరేణి బొందలగడ్డగా మార్చింది. సింగరేణి కన్ను మరోసారి అదే ఊరిపై పడింది. అత్తెసరు పరిహారం చెల్లించి 2012లో మిగిలిన కొద్దిపాటి భూమిని కూడా తనలో కలిపేసుకుంది. బ్లాస్టింగ్ ధాటికి ఇండ్లు బీటలు వారినాయి. ఇక్కడ ఉండుడు మంచిది కాదు అని ఆ ఇండ్లను కూడా తీసుకున్నారు.

**సింగరేణి యాజమాన్యం ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నది**

8 ఏండ్లలో సింగరేణి స్వాధీనం చేసుకున్న భూముల్లో వందల కోట్ల విలువైన బొగ్గును తీసారు. ఆ ఊరుకు వెనుక పక్క వున్న అడ్యాల అనే ఊరును కూడా ఖాళీ చేయించి ఆనవాళ్లు లేకుండా చేశారు. ఇప్పుడు ఓపెన్‌కాస్టు బాయిని ముందుకు జరపాలనే దురుద్దేశంతో మిగిలి వున్న ఇండ్లను కూడా స్టార్ట్ చేసింద్రు. భూములు ఖాళీ చేయించినట్టే ఇండ్లు కూడా ఖాళీ చేయించి కిలోమీటర్ల దూరంలో భూమి చూపించి, వుంటే అక్కడ వుండండి అని, లేకుంటే మీ దిక్కు ఉన్నచోట చెప్పుకోండని బ్లాక్‌మెయిల్ చేస్తున్నది.



లద్నాపూర్ నివాసులపై దౌర్జన్యం చేస్తున్న సింగరేణి

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సింగరేణి ప్రాంతంలో ఓపెన్‌కాస్టులు చేయబట్టి అన్ని గ్రామాలకు ఇదే గోస పట్టింది. సింగరేణి భూసేకరణ అరాచకాలు లద్నాపూర్‌తోనే మొదలు కాలేదు. లద్నాపూర్‌తోనే ఆగిపోయే అవకాశాలు లేవు. ఈ ఊరు కంటే ముందే అడ్యాల అనే మరో ఊరును సింగరేణి ఆనవాళ్లు లేకుండా చేసింది. ఆ ఊరి వాళ్లకు ఇప్పటికీ నష్ట పరిహారం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. పక్కనే వున్న రాజ్‌పూర్, సిద్ధపల్లె, రామయ్యపల్లె గ్రామాలను కూడా సింగరేణి ఓపెన్‌కాస్టులతో మింగివేయడానికి చూస్తున్నది. సింగరేణికి ఓపన్‌కాస్టుల ద్వారా బొగ్గు త్రవ్వకానికి పదేండ్ల తర్వాత అవసరం అనుకున్న గ్రామాల భూములను ఇప్పటి నుండే ఆ ఊర్లను నాశనం చేసే చర్యలు ఆఫీసర్లు తీసుకుంటారు. ఆ ఊరి భూములను సింగరేణి తీసుకుంటున్నట్టుగా ముందుగానే ఉత్తర్వులు జారీ చేస్తారు. అప్పటి నుంచే ఆ ఊరి డెవలప్‌మెంట్స్ ఆగిపోతాయి. ఆ భూములకు, ఇండ్లకు ఇప్పటి రేట్లు కట్టి, పదేండ్ల తర్వాత ఆ డబ్బులను రిలీజ్ చేస్తరు. ఈ పదేండ్లలో ఆభూములను ఓనర్ అమ్ముకోను లేదు, వాటి మీద లోన్లు తీసుకోనులేదు. రైతుబంధు, రైతుభీమా వంటి స్కీములు అమలు కావు. ఆ ఊరి రైతులకు రైతుభీమా, రైతుబంధు వర్తింపచేయదు. చని పోయిన రైతుల కుటుంబాలకు రైతుభీమా కింద ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా ఆ ప్రాంతంలో బ్రతుకుతున్న ప్రజలను సింగరేణి యజమాన్యం పొలిమేర్లలో కూడా బతకనివ్వకుండా తరుముతోంది. తాతలు, తండ్రులు సంపాదించి ఇచ్చిన భూములను రెక్కలు ముక్కలుచేసుకొని కట్టించిన ఇండ్లను కళ్లముందే ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు.

సింగరేణి ఓపెన్‌కాస్టులతో దగాపడ్డ గ్రామాల ప్రజలకు పుట్టి పెరిగిన ఊరు, నడక నేర్పిన ఊరును శాశ్వతంగా విడిచిపోతున్నామనే

# లో బీపి

# (Hypotension)

బీపి ఉండాల్సిన దానికంటే తక్కువ స్థాయిలో ఉండటాన్ని లోబీపి (Low Blood Pressure) అంటారు. వైద్య పరిభాషలో హైపోటేన్షన్ (Hypotension)గా వ్యవహరిస్తారు. నిజానికి లోబీపిని వ్యాధి కింద చెప్పటానికి వీలు లేదు. లోబీపితో బాధపడుతుండే వాళ్ళు చాలా మంది తమను తాము అస్వస్థులుగా భావించుతుండటంతో అదొక వ్యాధి కింద ముద్ర పడిపోయింది.

గుండె రక్తనాళాలల్లో ఏ లోపమూ లేని కొందరు ఆరోగ్య వంతులకు కూడా కొన్ని కొన్ని పరిస్థితులల్లో కొన్ని కొన్ని కారణాల వల్ల బీపి పడిపోతుండటం ఉంటుంది. బీపి పడిపోయి, మెదడుకు వెళ్ళే రక్తం తగ్గిపోయి, కళ్ళు తిరగటం, స్పృహ తప్పిపోవటం లాంటివి జరిగినప్పుడు మాత్రమే దానిని హైపోటెన్షన్ కింద చెబుతారు.

సాధారణంగా మనిషికి బీపి ఏ రేంజ్‌లో వుండాలనేది చాలా మందికి తెలియదు. Systolic pressure 100/140 మధ్య ఉ ండటమూ, Diastolic pressure 60/90 మధ్య వుండటమూ బీపి యొక్క సాధారణ స్థితిగా భావించవచ్చు.

బీపి రేంజ్ మనిషి నుంచి మనిషికి మారుతుంటుంది. వయస్సు పెరుగుతున్న కొద్ది మారుతూ ఉంటుంది. స్త్రీ పురుషుల మధ్య కూడా తేడా కనిపిస్తుంది. మనం ఉన్న ఎమోషనల్ స్థితిని బట్టి, అంటే కోపతాపాలు, దిగులు, దు:ఖం లాంటి స్థితులలో మారిపోతుంటుంది. అందుకని ఒక మనిషి బీపి ఎప్పుడూ ఒకే రేంజ్‌లో ఉంటుందని అనుకోకూడదు. ఉండాలని ఆశించనూ కూడదు ఉదాహరణకు :

– ఒక వ్యక్తి బీపి రీడింగ్ 100/60, 100/70, 120/70, 130/80, 140/80 లేక 140/90 వచ్చిందంటే గాబరా పడిపోవాల్సిన పనిలేదు. దానిని సాధారణ బీపి రీడింగ్ కిందే తీసుకోవచ్చు.

– అలాగే అంతకు మునుపొకసారి బీపి రీడింగ్ 130/80 వుండి ఇప్పుడు 120/70 వచ్చిందంటే దానిని లోబీపి కింద భావించటం తప్పే అవుతుంది. అతడి బీపి ఇప్పటికీ సాధారణ స్థితిలోనే ఉ న్నదనుకోవచ్చు.

– బీపి రీడింగ్ తేడా 40ఎమ్ఎమ్‌కి మించిందంటే మాత్రం చెప్పకోదగ్గ రీతిలో పడిపోయిందని అనుకోవచ్చు. ఉదాహరణకు అంతకు మునుపు అతని బీపి రీడింగ్ 160/90 వుండి ,ఇప్పుడు 110/70 చూపించిందంటే అది లోబీపియే అవుతుంది.

డాక్టరు వద్దకు వెళ్ళిన ప్రతిసారి పరీక్ష చేయించుకుని రీడింగుని తెలుసుకుంటుండటం మంచిది. లోబీపి గురించి పెద్దగా భయపడాల్సిన పని కూడా లేదు. నిజానికి వాళ్ళను హైబీపి కలవాళ్ళ కంటే అదృష్టవంతులుగా చెప్పుకోవచ్చు. లోబీపి వున్న వాళ్ళు హైబీపి వున్న వాళ్ళ కంటే ఎక్కువ కాలం బతుకుతున్నట్లుగా పరిశీలనలలో రుజువైంది.

**లోబీపి అంటే....**

– బీపి 90/60 కంటే తక్కువవుండి, కళ్ళుబైర్లు కమ్మటం, కళ్ళు తిరగటం, ఒళ్ళు చల్లబడి చెమటలు పోయటం లాంటి లక్షణాలు కనిపించినప్పుడు దానిని లోబీపి లేక Hypotension కింద చెప్పుకోవచ్చు.

– కొందరు వ్యక్తులకు 90/60 కూడా సాధారణం కిందే తీసుకోవచ్చు. అలాంటి రీడింగ్ వచ్చి పై లక్షణాలేవీ కనిపించకపోతే వ్యక్తులు దానిని లోబీపి కింద తీసుకోవాల్సిన పనిలేదు.

---

బాధ తీవ్రంగా వేధిస్తోంది. మన సొంతూరిలో పొందిన అనుభూతి, ఆప్యాయత ఇంక ఎక్కడ పొందలేము. ఎక్కడ దొరకదు. మన ఇంటి అరుగు, వాకిలి నుంచి మనతో ఆడిన దోస్తులు, చదివిన స్కూలు, గుడి, బడి, అన్ని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. ఊరిలో ఉన్న వావి వరుసలు అక్క, చెల్లి, అన్న, బావ, మామా, బాబాయ్ అన్న మనవాళ్ల పిలుపులు ఊరి పొలిమేర్లలోకి రాగానే గుర్తుకు వస్తాయి. ఇటువంటి పుట్టిన భూమిని వదిలి పోవడమంటే కన్నతల్లిని వదిలి పోయినట్టే అనిపిస్తుంది. కన్నతల్లి నుండి బిడ్డను వేరు చేసినట్టుగా ఉంటుంది.

సింగరేణి ప్రాంతంలో ఓపెన్‌కాస్టుల ద్వారా కనుమరుగైన గ్రామాల ప్రజల బాధలు వింటే ఎంతటి వారికైనా గుండెలు అవిసిపోతాయి. కానీ దోపిడి పాలకవర్గ ప్రభుత్వాలకు ప్రజల కష్టాలు, కన్నీళ్లు, బాధలను లెక్క చేయకుండా లాభాపేక్షతో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డగా మారుస్తున్నారు.

సింగరేణి యాజమాన్యం, దోపిడి పాలకవర్గాలు తమ లాభాపేక్ష కోసం పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రకృతిని విధ్వంసం చేస్తూ సింగరేణి ప్రాంతాన్ని ఓపెన్‌కాస్టుల ద్వారా 100 సంవత్సరాలకు సరిపడా బొగ్గుని 10 సంవత్సరాలలో వెలికి తీసి లక్షల కోట్ల రూపాయలను ఆర్జించాలనే దురాశతో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మారుస్తున్న సింగరేణి యాజమాన్యానికి, దోపిడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా సింగరేణి ప్రాంత ప్రజలు కార్మికవర్గం ఓపెన్‌కాస్టులు రద్దు చేసే వరకు సమరశీల నిరవధిక సమ్మె పోరాటాలకు సిద్ధం కావాలి. సింగరేణి ప్రాంతాన్ని రక్షించుకోవాలి. ఓపెన్‌కాస్టుల రద్దుకై జరిగే పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు మద్దతుని అందించి సింగరేణి యాజమాన్యం దోపిడి పాలకవర్గాల మెడలు వంచి లక్షలాది కుటుంబాలకు అన్నం పెడుతున్న సింగరేణి ప్రాంతాన్ని కాపాడుకుందాం.

### వారసత్వంగా

కొన్ని కుటుంబాలలో లోబీపి వారసత్వంగా వస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఇలాంటి వాళ్ళకు ఏ తిండి తిన్నా ఏ వయస్సులోకి మారుతున్నా వాళ్ళు లోబీపి లోనే బతుకుతుంటారు.

### వేడిమి వల్ల

- ఎవరికైనా గానీ చాలా సేపు ఎండలో నిలబడినా, లేక బాగా వేడి వున్న గదిలో నిలబడినా కళ్ళు బైర్లు కమ్మినట్లూ, కళ్ళు తిరిగినట్లూ అనిపించటం సహజం. అలాంటి సందర్భాలలో ఆ లక్షణాలు తగ్గేదాకా దేనినన్నా పట్టుకుని తలను వంచుకోవటం, లేక కింద కూర్చుని మోకాళ్ళ మీద తలను ఆనించుకోవటం చేస్తే సరిపోతుంది. అయితే మళ్ళీ అలాంటి పరిస్థితిలోనే నిలబడినా లేక పని చేసినా తిరిగి ఆ లక్షణాలు రావచ్చు.

- తీవ్రమైన ఎండ వేడిమి మనలోని బీపిని తాత్కాలికంగా పడిపోయేట్లు చేస్తుంది. చాలా సేపు క్యూలలో నిలబడి వున్నప్పుడు కూడా బీపి పడిపోయి స్పృహ తప్పటానికి అవకాశం వుంది. ఇది తాత్కాలికంగా మాత్రమే. ఇలాంటి సందర్భాలలో కొద్ది సేపు కూర్చోవటం లేక పడుకోవటం చేస్తే సరిపోతుంది.

- ఈ రోజుల్లో మనకు మనం బీపిని చూసుకోవటానికి ఎలక్ట్రానిక్ బీపి ఇన్‌స్ట్రుమెంట్స్ అంటూ లభిస్తున్నాయి. కొన్ని కొన్ని సందర్భాలలో ఇవి ఎక్కువ తక్కువ రీడింగ్స్‌ని చూపించే అవకాశం వుంది. ఆ రీడింగ్‌ని చూసాక మనలో లేనిపోని టెన్షన్ పెరుగుతుంది. అందుకని వీలయినంతలో మెర్క్యురీ ఇన్‌స్ట్రుమెంట్స్‌తో రీడింగ్‌ని చూసుకోవటమే మంచిది. అన్నిట్లోకి ఉత్తమం డాక్టరుచేత పరీక్ష చేయించుకోవటం

### బీపి లక్షణాలు :

1. నీరసం, అలసట
2. డిప్రెషన్
3. నిద్ర పట్టకపోవటం
4. తలనొప్పి
5. గుండెలు వేగంగా కొట్టుకోవటం
6. కళ్ళు బైర్లు కమ్మటం
7. కళ్లు తిరగటం
8. శరీరం పాలిపోవటం
9. అరికాళ్ళు, అరిచేతుల్లో చల్లటి చెమటలు

- ఇవన్నీ లోబీపి లక్షణాలు. అసలు వాస్తవం ఏమిటంటే ఈ లక్షణాలన్నీ జీవితంలో ఎదురయ్యే సంఘర్షణల మూలంగా వచ్చే మానసిక వత్తిడుల మూలంగా ఏర్పడుతుంటాయి.

### మానసికంగా

ఈ రోజుల్లో ప్రతి మనిషి ఇంటగాని, బయటగాని ఒక సమస్యతో బాధ పడుతుండటం సహజం. చాలా మంది తమ సమస్యల తాలూకు డిప్రెషన్స్, ఫ్రస్టేషన్స్ (నిరాశ నిస్పృహలు) యాంగ్జయిటీ (ఆందోళన) లను దాచి పుచ్చుకోవటం కోసం తమను తాము 'లోబీపి' మనుషుల కింద ముద్ర వేసుకుని వాపోతుంటారు. ఇంలాటి వాళ్ళు డాక్టరు వద్దకు వెళ్ళినప్పుడు డాక్టరు ఏమీ చెప్పకముందే "నాకు లోబీపి అనుకుంటాను డాక్టర్" అంటూ మొదలెడతారు.

### భంగిమను బట్టి

మనం కూర్చునే, పడుకునే భంగిమల ప్రకారం బీపి మారి పోతుంటుంది. సాధారణంగా ఎక్కువ కాలాన్ని మనం నిలబడి లేక కూర్చుని గడపుతాము. కాబట్ట నిలబడి వున్నప్పుడు తీసుకున్న బీపినే పరిగణనలోకి తీసుకోవటం మంచిది.

### లోబీపిలో 'అతి'

- ఒకోసారి వయస్సులో ఉన్న యువతులలో ఏ కారణమూ, ఏ వ్యాధి లేకుండానే బీపి బాగా పడిపోవచ్చు. రీడింగ్ 90/60 ఆ కింద దాకా వచ్చి బాగా నీరసంగానూ, దిగులుగానూ అనిపించవచ్చు.

- జనరల్‌గా లోబీపిలో ఉండే వాళ్ళకు ప్రత్యేకమైన ట్రీట్‌మెంట్ అంటూ ఏమీ వుండదు. కాలమే దానికి మందు. కాలక్రమాన దానికది దారిలోకి రావచ్చు. అసలు వాళ్ళ శరీర యంత్రాంగమే ఆ బీపికి తగ్గట్టుగా అడ్జస్ట్ అవుతుంది. ఇలాంటి వాళ్ళు తేనె, నిమ్మరసంలో కొద్దిగా ఉప్పు కలుపుకుని తాగుతోంటే తాజాతనాన్ని (Refreshness) ఫీలవుతారు.

- ఒకోసారి ఫ్లూ లాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్స్ వల్ల కూడా బీపి పడిపోవచ్చు. అయితే అది తాత్కాలికం మాత్రమే. కొద్ది రోజుల్లోనే బీపి మళ్ళీ సాధారణ స్థితికి వచ్చేస్తుంది.

### ఉపవాసాల మూలంగా

కొందరు మతకారణాల వల్ల కానీయండి, డయటింగ్ చేస్తుండటం వల్ల కానీయండి, తరచుగా ఉపవాసాలు చేస్తుంటారు. ఇలాంటి వాళ్ళకు కూడా లోబీపి వచ్చే అవకాశం ఉంది. ఉపవాసాల మూలంగా బీపి పడిపోతుంటే వాళ్ళు ఉపవాసాలు మానేసుకోవటం మంచిది. గ్లూకోజ్‌ని కానీ పళ్ళ రసాన్ని గానీ తీసుకుంటే తక్షణ రిలీఫ్ పొందగలుగుతారు.

### భంగిమ మార్పును బట్టి

- ఒకోసారి మామూలు ఆరోగ్య స్థితిలో వున్న వ్యక్తే కూర్చున్న భంగిమ నుండి లేచి నిలబడుతుండగా కళ్ళు బైర్లు కమ్ముతాయి. కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించవచ్చు. కళ్ళ ముందు చీకట్లు ఏర్పడవచ్చు. ఇలాంటి స్థితిని (Postural Hypotension) అంటారు.

- ఇలా భంగిమ మార్పును బట్టి బీపి పడిపోవటాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. రెగ్యులర్‌గా నడకను అలవాటు చేసుకోవటం, వృద్ధులయితే గభాల్న కాకుండా నిదానంగా లేచి నిలబడటాన్ని అలవాటు చేసుకోవటం చేస్తే సరిపోతుంది.

– ఒకోసారి ఏదైన్నా అస్వస్థత వల్ల మనం చాన్నాళ్ళపాటు పడక మీద పడి ఉండాల్సి రావచ్చు. అలాంటి సందర్భాలలో కొద్ది రోజుల పాటు బీపి పడిపోవటానికి అవకాశం వుంది. మంచి పోషకాహారాన్ని తీసుకోవటం, స్వల్పంగా నడవటం లాంటివి ఇందుకు మందులు.

**మందుల వల్ల**

– హైబీపికి మందులు తీసుకునే వాళ్ళకు సైడ్ఎఫెక్ట్ కింద భంగిమ మారినప్పుడల్లా బీపి పడిపోతుండటం జరగవచ్చు. ఇలా మాటిమాటికీ జరుగుతుంటే డాక్టరుని కలిస్తే మందుల్ని Re-Adjust చేస్తారు.

– రక్త హీనత (అనీమియా)తో బాధపడే పేషెంట్లలో కూడా బీపి మార్పులు (Blood pressure fluctuations) జరగటానికి ఆస్కారముంది. అలాగే అతిగా మద్యం తాగే వాళ్ళ విషయంలో కూడా.

– దయాబెటిస్ వ్యాధి బాగా ముదిరిపోయిన వాళ్ళకు కూడా లోబీపి సమస్య ఉత్పన్నం కావటానికి అవకాశముంది. రక్త సరఫరాకి ఉపకరించే రక్తనాళాల మీద దయాబెటిస్ ప్రభావాన్ని చూపటం వల్ల ఇలా జరుగుతుంది.

**ట్రీట్ మెంట్**

– కూర్చుని లేచే సందర్భంలో తాత్కాలికంగా ఏర్పడే లోబీపిని తగ్గించుకోవటానికి ఆ వ్యక్తి కొద్ది నిముషాల సేపు నేలమీద పడుకుంటే సరిపోతుంది.

– ఆ కొద్ది నిముషాల సేపూ అతనికి తాగటానికి గానీ తినటానికి గానీ ఏమీ ఇవ్వకూడదు. అతను తిరిగి సాధారణ స్థితికి వచ్చాక మంచినీళ్ళు గానీ, పాలు లేక కాఫీ, టీలను ఇవ్వవచ్చు.

మన శరీరంలోని కణజాలాని కంతటికి ప్రాణవాయువు (ఆక్సిజన్) పోషక పదార్థాల అవసరం ఉంటుంది. ఆక్సిజన్, పోషక పదార్థాలతో కూడుకున్న రక్తం ఏదన్నా వత్తిడి (Pressure)తో నెట్టబడితే తప్ప ఆయా శరీర కణజాలానికి చేరుకోదు.

– రక్తానికి అవసరమైన ఈ ఒత్తిడి (Pressure)ని గుండె తన పంపింగ్ సిస్టం ద్వారా అందిస్తుంది. గుండె ఎంత Hard గా కష్టపడి పని చేస్తోందనేది బీపిని కొలిచినప్పుడు వచ్చే సిస్టోలిక్ బిపి రీడింగ్ తెలియజేస్తుంది.

– దయాస్టోలిక్ బిపి రీడింగ్ అనేది ధమనులు (Arteries) తమలో ప్రవహిస్తున్న రక్తం మీద కలగజేసే వొత్తిడికి సంబంధించిన రీడింగ్.

**– దయాస్టోలిక్ బీపి ఎక్కువగా ఉంటే ధమనుల ద్వారా ప్రవహించటం రక్తానికి కష్టసాధ్యంగా ఉంటుంది.**

– వివిధ సందర్భాలలో మన శరీరానికి ఉండే అవసరాలు, డిమాండ్స్‌ని బట్టి మన నరాల వ్యవస్థ బీపిని క్రమబద్ధీకరిస్తుంటుంది. (Regulate చేస్తుంటుంది). ఉదాహరణకు :

– విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, నిద్ర పోతున్నప్పుడు, రిలాక్సేషన్ సందర్భంలో, బీపి తక్కువ ఉండేట్లు చూస్తుంది.

– వ్యాయామం చేస్తున్నప్పుడు, పని చేస్తున్నప్పుడు, భయంలో ఉన్నప్పుడు, వొత్తిడి (Stress)లో ఉన్నప్పుడు, బీపి ఎక్కువ ఉండేట్లు చూస్తుంది.

– మన శరీరంలో Fluids, లవణాలు (Salt) ఎంతమేర ఉన్నాయి, ఎంతమేర విసర్జించబడుతున్నాయి అనేవి కూడా బీపి మీద చాలా ముఖ్య ప్రభావాన్ని చూపుతుంటాయి.

– శరీరంలో Fluids, లవణాలు అతిగా నిలవ ఉంటే బీపి పెరిగిపోతుంది. అడ్రినల్ గ్రంథులు విడుదల చేసే aldosterone అనబడే హార్మోను కిడ్నీల చేత Fluids లవణాల్ని విసర్జనను క్రమబద్ధీకరిస్తుంది.

– ఈ హార్మోను (Aldosterone) అతిగా విడుదలైతే లవణాలు, Fluids విసర్జించబడకుండా శరీరంలోనే ఉండిపోతాయి. దానితో హై బీపి ఏర్పడుతుంది.

– కిడ్నీలు విడుదల చేసే Renin అనబడే మరో పదార్థం Angiotensin కింద మార్చబడుతుంది. ఈ Angiotensin Aldosterone అధికంగా ఉత్పత్తి కావటానికీ, రక్తనాళాలు కుంచించుకోవటానికి కారణభూతమవుతుంది. తద్వారా హైబీపికి మూలకారణ మవుతుంది.

**గుండెపోటు కావచ్చు !**

– సడన్‌గా బీపి పడిపోయి, బాగా చెమటలు పోస్తుండి, గుండెల్లో నొప్పి వస్తే బహుశా అది గుండెపోటు (Heart Attack) లక్షణం కావచ్చు. వెంటనే డాక్టరును కన్సల్ట్ చేయటం మంచిది.

**లో బీపికి వేరే తీవ్ర కారణాలు**

– లో బీపికి అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయి. ఉదాహరణకు గుండెపోటు సందర్భంలోనూ, యాక్సిడెంటు తర్వాతా, రక్తస్రావం జరిగినప్పుడు లో బీపి ఏర్పడవచ్చు.

– గుండె కవాటాలు (Heart valves) దెబ్బతినటం వల్ల, అడ్రినాల్ గ్రంథులు పాడవటం వల్లా (దీనిని Addisons Disease అంటారు) కూడా లో బీపి వస్తుంది. అసాధారణ రీతిలో గుండె వేగంగా కొట్టుకున్నప్పుడు కూడా బీపి పడిపోవటానికి అవకాశం వుంది.

**బీపిని కొలవటం**

బీపిని ఎప్పుడూ ఒకే చేతి నుంచే పరీక్ష చేయించుకోవాలి. మీరు కుడి చేతివాటం వాళ్ళయితే ఎడమ చేతిని అందివ్వండి. సాధారణంగా రెండు చేతులకీ మధ్య బీపిలో 10–20 తేడా వుంటుంది. కుడి చేతికంటే ఎడమ చేతికి బీపి స్వల్పంగా అధికం!

# అగ్నిపథ్ ఒక దుష్ట పథకం

## బ్రాహ్మణీయ హిందూత్వ మోడీ ప్రభుత్వం
## సైన్యాన్ని ఫాసిస్టీకరించే పౌర సమాజాన్ని విచ్ఛిన్నం చేసి
## సైనికీకరించే, ప్రైవేటీకరించే దుష్ట పథకం

అగ్నిపథ్ పథకం పేరుతో యువతరాన్ని మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ దుష్టపథకాన్ని ఎండగట్టండి. అధికారంలోకి వస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి బ్రాహ్మణీయ హిందూత్వ బిజేపి నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారాన్ని చేపట్టి 8 యేండ్లు కావస్తున్నా యువతీ - యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు, దళారీ నిరంకుశ బడా బూర్జువాలకు దేశ సంపదలను కట్టబెడుతూ, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేస్తూ దేశాన్ని హిందూత్వ రాజ్యంగా మార్చాలని కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వ దుష్ట పథకాల్లో అగ్నిపథ్ పథకం ఒకటి. దేశంలో ఖాళీగా వున్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు జారీ చేయకుండా రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని అగ్నిపథ్ పథకాన్ని ముందుకు తీసుకవచ్చి నిరుద్యోగులను మోసం చేస్తూ దేశ యువతరాన్ని దేశం కోసం సేవ చేయడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రచారం చేస్తున్నాడు.



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రైలు పట్టాలపై ఆందోళన చేస్తున్న యువకులు

సంక్షోభంలో కూరుకుపోయిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలంగా కొట్టుమిట్టాడుతుంది. ఇందులో భాగంగా భారత దేశం కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. సామ్రాజ్యవాదులు సృష్టించిన కరోనా మహమ్మారితో లాక్‌డౌన్‌ల మూలంగా మన ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారింది. బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాద బీజేపి మోడీ ప్రభుత్వం ఆత్మనిర్భర్ పేరుతో భారతదేశాన్ని పరాధీనం చేయడానికి ప్రాకృతిక సంపదలను, వనరులను బహుళజాతి కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు, దళారీ నిరంకుశ బడాబూర్జువాలైన అంబానీ, అదానీ లాంటి వాళ్లకు ధారాదత్తం చేస్తున్నాడు. వీరి దోపిడి ప్రయోజనాల కోసమే పౌర సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం సైన్యాన్ని ఫాసిస్టీకరించడం, దేశాన్ని సైనికీకరించడంమనే లక్ష్యంతో అగ్నిపథ్ పథకాన్ని తీసుకొచ్చారు.

బ్రాహ్మణీయ హిందూత్వ మోడీ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తూ సైన్యాన్ని ప్రైవేటీకరించే దానిలో భాగంగా తీసుకువచ్చిన నాలుగేళ్ళ అగ్నిపథ్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ నిరుద్యోగ యువత దేశ వ్యాప్తంగా కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు ఆందోళనలు చేపట్టి రైళ్ళను, బస్సులను దగ్ధం చేశారు. రోడ్లను దిగ్భంధించారు. రైల్వే స్టేషన్లలో నిలిచి వున్న డజనుకుపైగా రైళ్ళను ధ్వంసం చేశారు. స్టేషన్లలోని సామగ్రిని తగులబెట్టారు. పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జీ, భాష్పవాయు గోళాలను ప్రయోగించిన వెనక్కి తగ్గకుండా మోడీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాడుతున్న ప్రజలను అణచివేయడానికి, మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించే పథకంలో భాగంగా అగ్నిపథ్ పథకాన్ని ముందుకు తీసుకువచ్చిండు. ఈ దుష్ఠ పథకాన్ని అర్థం చేసుకుని అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలంటూ దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న యువతపై పోలీసులు, అర్థసైనిక బలగాలతో దాడులు చేయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆందోళనకు దిగిన నిరుద్యోగ యువతపై పోలీసులు కాల్పులు జరిపి ఒక యువకుడి ప్రాణాలు తీసి, 13 మంది యువకులను గాయపరిచారు.

బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు బీజేపి మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రైవేటీకరణ చేస్తూ కీలక రంగాలన్నింటిని ఫాసిస్టీకరణ చేస్తూ వస్తున్నది. ప్రజా వ్యతిరేక సామ్రాజ్యవాద అనుకూల విధానాల వల్ల దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్నది.

(మిగితా 19వ పేజీలో .....)

# ప్రజా పోరాటాలు

## కార్మికుల పోరాటాలు

### కార్మిక సమస్యలపై సమరం

సింగరేణి కార్మికులు సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టారు. బొగ్గు ఉత్పత్తిలో శ్రమను ధారపోస్తున్న కార్మికుల సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపిస్తూ సింగరేణిలో చాలా



కాలంగా పేరుకుపోయిన సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోరు యాత్రలతో పాటు ధర్నాలు, సంతకాల సేకరణ, నిరసన కార్యక్రమాలను చేపట్టారు. గనులపై నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నిరసనల ద్వారా యాజమాన్యంపై ఒత్తిడి పెంచాలని కార్మికులు ప్రధానంగా ఆర్థిక ప్రయోజనాలపై ఆదాయపు పన్నును యాజమాన్యం భరించాలని డిమాండ్ చేస్తూ, అదే విధంగా వారసుల వయోపరిమితిని 40 యేళ్లకు పెంచాలని, సింగరేణి కొత్త గనులను ప్రారంభించడంతో పాటు వేలం ప్రకటించిన నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణిలో కాంట్రాక్టీకరణ తగ్గించాలని, సింగరేణి భూగర్భ గనుల్లో రూఫ్‌బోల్డింగ్‌తో పాటు ఇతర పనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడంతో కార్మికుల సంఖ్య తగ్గిపోతుందని, భవిష్యత్తులో కార్మికులు లేకుండా పోయే అవకాశం వుందని, ఈ విధానాన్ని రద్దు చేయకపోతే అవసరమైతే నిరవధిక సమ్మె చేస్తామని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు.

### సింగరేణి కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆందోళన

కొత్తగూడెం: రాష్ట్రంలో భూగర్భ గనులు 24, ఉపరితల గనులు 20, అందులో పని చేస్తున్న కార్మికులు 43,672 మంది పని చేస్తున్నారు. బొగ్గు గనులు విస్తరించి వున్న జిల్లాలు కుమురంభీం, మంచిర్యాల, ఖమ్మం, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలల్లో సింగరేణి విస్తరించి వుంది.

నిరంతరం చీకట్లో పనిచేస్తూ వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికులకు వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తే నాణ్యమైన సేవలు అందడం లేదు. ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్నా మెరుగైన వైద్యం కలగానే మిగిలిపోతుంది. కార్పొరేట్ ఆస్పత్రులల్లో సీనియర్ వైద్యులను సంప్రదించడానికి 500 నుండి 800 వరకు ఖర్చు అవుతుంది. నిమ్స్ లెక్కల ప్రకారం సింగరేణి యాజమాన్యం 150 మాత్రమే ఇస్తుంది. అందువల్ల జూనియర్ వైద్యనిపుణులే సింగరేణి రోగులను చూస్తున్నారు. ఎక్స్‌రేలు తెల్ల కాగితంపై, సీటీ స్కాన్, ఎంఆర్‌ఐలు ఫిల్మ్ లేకుండా నివేదిక రూపొందిస్తున్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు ఏటా రూ. 80 కోట్ల వరకు బిల్లులు చెల్లిస్తుంది. విశ్రాంత కార్మికుల సీపీఆర్ఎంఎస్ కార్డుల ద్వారా అందిస్తున్న నగదురహిత వైద్యం కోసం రూ. 25 నుంచి రూ. 30 కోట్లకుపైగా బిల్లులు చెల్లిస్తుంది. సింగరేణి విస్తరించి ఉన్న జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్, విజయవాడ, గుంటూరులతో కలిపి 100కు పైగా ఆసుపత్రులకు రిఫర్ చేస్తుంది. అయితే ఈ ఆసుపత్రుల్లో సింగరేణి నుంచి వెళ్లే రోగులకు మాత్రం నాసిరకం వైద్యం అందుతుంది. నాసికరం వైద్యం కాకుండా నాణ్యమైన వైద్యం కోసం కార్మికులు డిమాండ్ చేస్తూ నాణ్యమైన వైద్యం అందే వరకు ఉద్యమిస్తామని సింగరేణి కార్మికులు అధికారులను హెచ్చరించారు.

### బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల ఆందోళన

సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కార్మికలోకం భగ్గుమన్నది. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడుగడుగున అడ్డుకుంటున్నారు. సింగరేణి యాత్రలో మందమర్రి కాసిపేట గనికి వచ్చిన నాయకులను గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. జై తెలంగాణ అంటూ వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను, ఇన్‌కం టాక్స్ రద్దుపై స్పష్టమైన విధానాన్ని తెలిపే వరకు గనుల్లోకి రావద్దని స్పష్టం చేశారు. ఏ ముఖం పెట్టుకుని వచ్చారని సింగరేణి యాజమాన్యాన్ని నిలదీశారు. దీంతో సింగరేణి యాజమాన్యం వెనుదిరిగి వెళ్లిపోయారు.

## యూనియన్లను అనుమతించాలని ఆర్టీసీ కార్మికుల డిమాండ్

**అసిఫాబాద్:** ఆర్టీసీలో యూనియన్లను అనుమతించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి డిపో గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ కార్మికులపై రోజురోజుకు వేధింపులు పెరిగిపోతున్నాయని అన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికుల రిటైర్‌మెంట్ డబ్బులు వెంటనే చెల్లించాలని, సకలజనుల సమ్మె వేతన బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆర్జీలో పర్మనెంట్‌కై కార్మికుల డిమాండ్

సింగరేణి క్వారీస్ వర్కర్స్ చేసిన పోరు యాత్రలో ఆర్జీ-2 ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో 2003 అగ్రిమెంట్ ప్రకారం బొగ్గు ఉత్పత్తిలో పర్మినెంట్ కార్మికులను మాత్రమే నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై అధిక పని భారం తగ్గించాలని, కొత్త భూగర్భ గనులు ప్రారంభించాలని, గనుల ప్రైవేటీకరణ రద్దు చేయాలని, అలవెన్స్‌లపై కోల్ ఇండియాలో మాదిరిగా ఐటీ రియంబర్స్‌మెంట్ రూపంలో చెల్లించాలని, సొంత ఇంటి పథకం కింద ప్రతి కార్మికుడికి రెండు గుంటల భూమి, 25 లక్షల వడ్డీ లేని రుణం యాజమాన్యమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లరికల్, పారా మెడికల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## బొగ్గు అగ్గికి ఆహుతి అవుతున్నా పట్టించుకోని యాజమాన్యం

**పెద్దపల్లి:** సింగరేణి ఆర్జీ టూ ఎరియాలోని ఓసీపి సీహెచ్‌పీజీ-13 కోల్‌డంప్ యార్డ్‌లో నిల్వ ఉంచిన బొగ్గు కుప్పలు కాలి బూడిద అవుతున్నా పట్టించుకోవడం లేదని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ డిమాండ్ చేశారు. కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి సాధించి, బొగ్గును బయట డంపు యార్డ్‌లలో నిల్వ ఉంచిన యాజమాన్యం వాటిని అగ్ని ప్రమాదాల నుంచి రక్షించడంలో వైఫల్యం చెందారని పేర్కొన్నారు. ప్రతిరోజు కొన్ని వందల టన్నుల బొగ్గు బూడిదవుతున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం



బాధాకరమన్నారు. సింగరేణి యాజమాన్యం సంస్థను నష్టాల పాలు చేస్తుందని ఆరోపించారు. సంస్థను నష్టాల నుంచి కాపాడుతున్నామని ప్రలోభాలు పలుకుతూ కార్మికులకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు బయటకు రావడానికి ఎంతో మంది కార్మికుల కష్టాన్ని బూడిద పాలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి బొగ్గు కుప్పలను అగ్ని ప్రమాదాల నుంచి కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

## నష్టపరిహారం చెల్లించాలని ప్రాజెక్టు పనులను నిలిపివేసిన లద్నాపూర్ నిర్వాసితులు

**రామగిరి:** రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో అర్ధరాత్రి పోలీసు బలగాలతో సింగరేణి యాజమాన్యం నిర్వాసితుల



ఓసీపీ-2లో గేటు ఎదుట ధర్నా చేస్తున్న నిర్వాసితులు

గృహాలను కూల్చివేసింది. యంత్రాల సహాయంతో గృహాలను ధ్వంసం చేశారు. ఈ గ్రామానికి చెందిన 283 మంది నిర్వాసితులకు 2011లో సింగరేణి యాజమాన్యం నష్టపరిహారం చెల్లించింది. అయితే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని కల్పించాలంటూ నిర్వాసితులు పలుమార్లు విజ్ఞప్తి చేసిన యాజమాన్యం పట్టించుకోలేదు. అర్ధరాత్రి పోలీసుల సాయంతో సింగరేణి అధికారులు ఇళ్లను కూల్చివేశారు. ఈ విషయం తెలుసుకున్న నిర్వాసితులు, మహిళలు, గ్రామస్థులు ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 క్వారీలో పనులను అడ్డుకునేందుకు ప్రాజెక్టు గేటు ఎదుట బైఠాయించారు. లద్నాపూర్ గ్రామానికి చెందిన 283 గృహాల వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని, అప్పటి వరకు ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లద్నాపూర్ గ్రామానికి చెందిన 283 మంది పేర్లతో కూడిన ఎమ్మెల్యే సిఫారసు లేఖను సింగరేణి యాజమాన్యానికి ఇస్తే వారి ద్వారా కలెక్టర్‌కు నివేదికను అందిస్తానని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. దీంతో నిర్వాసితులు శాంతించారు.

## రైల్వే నిర్వాసితుల ఆందోళన.

**మణుగూరు:** భూములు కోల్పోతున్న బిటిపిఎస్ రైల్వేలైన్ నిర్వాసిత రైతులకు 2013 భూసేకరణ పునరావాస చట్టం ప్రకారం న్యాయమైన

పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు చట్ట ప్రకారం పరిహారం చెల్లించకుండా, పనులు నిర్వహించటం సరైంది కాదని మండిపడ్డారు. అధికార బలాన్ని ప్రజలపై ప్రయోగించి బలవంతంగా పనులు నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. భూసేకరణ పునరావాస చట్టంలోని అంశాలకు లోబడి నిర్వాసితులందరికి ప్యాకేజీతో పాటు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక గుంట భూమికి పదివేల రూపాయల పరిహారం ఇస్తామని చెప్పడం ఏచట్ట ప్రకారం వర్తిస్తుందో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం మొండిగా వ్యవహరిస్తే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా

**బోధన్:** మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహించారు. పెండింగ్ జీతాలతో పాటు ఆరు నెలల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న వివిధ కేటగిరీలలో 1400 మంది కార్మికులు జీతాలు లేక పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. కార్మిక చట్టాల జీఓ ప్రకారం కార్మికులకు మౌళిక వసతులు కల్పించాలని, కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## బంద్ విజయవంతం చేసిన రవాణా రంగ కార్మికులు

**కొమురంభీం:** కాగజ్‌నగర్ రవాణా కార్మికుల బంద్ విజయవంతం అయ్యింది. కాగజ్‌నగర్ పట్టణంలో స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా ఎస్‌బిఐ బ్యాంకు నుండి మార్కెట్, ఎన్టీఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు వివిధ ఆటోస్టాండ్ల మీదుగా ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన మోటారు రవాణా చట్టం 2019కి అనుగుణంగా ప్రభుత్వం 714 జీవో తీసుకవచ్చి ఫిట్‌నెస్ రెన్యువల్ ఆలస్యం అయిన వాహనాలకు రోజుకు 50 రూపాయల భారాన్ని రవాణా రంగంపై వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఒక్క రోజు బందును విజయవంతం చేశారు. 714 జీవోని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశవ్యాప్తంగా రవాణా రంగాన్ని స్థంబింప చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఆటో కార్మికులకు థర్డ్ పార్టీ



బంద్ విజయవంతం చేసిన రవాణా రంగ కార్మికులు

ఇన్సూరెన్స్ అదే విధంగా ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు అధికమయ్యాయని విమర్శించారు. నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ చార్జీల వల్ల ఆర్థిక భారాలను మోయలేకపోతున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మోటారు రవాణా చట్టం 2019 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 714 చట్టాన్ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అధికార యాజమాన్యానికి హెచ్చరిక జారీ చేశారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను పరిష్కరించకుండా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచకుండా మాయ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. కేంద్రంలో అధికారంలో వున్న మోడీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను సంతలో సరుకుల మాదిరిగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ ఆర్థిక వనరులను మొత్తం అంబానీ, అదానీలకు కట్టబెడుతూ లక్షలాది మంది కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ, దళితులకు మూడు ఎకరాల భూమి, ఫించన్లు, రెండు పడక గదుల ఇళ్ళ ఊసే లేకుండా చేశారు. అధికారంలో వున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను కార్మికులు హెచ్చరించారు.

## రేట్లు పెంచాలని హమాలీల ధర్నా

**లక్ష్మిదేవిపల్లి:** హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతి మరియు ఇతర రేట్లు తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ హమాలీ వర్కర్స్ గోదాముల ఎదుట ఆందోళన నిర్వహించారు. లక్ష్మిదేవిపల్లి మండలంలోని సివిల్‌సప్లై గోదాముల నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సివిల్‌సప్లై శాఖలో 60 మందికి పైగా హమాలీ కార్మికులు పని చేస్తున్నారు. వీరికి గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు వేతనాలు



హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని ధర్నా

చెల్లిస్తూ, కొత్తగా పెరిగిన వేతనాలను చెల్లించకుండా దోపిడికి పాల్పడుతుండడంతో హమాలీలు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినదిస్తూ కొత్తగా పెరిగిన వేతనాలను చెల్లించాలని, రేట్ల పెంపుతో పాటు బోనస్, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు

## చేనేత కార్మికుల ధర్నా

**సిరిసిల్ల:** కాటన్ వస్త్రానికి కూలి పెంచాలని, కార్మికులను ఆదుకోవాలని సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర కార్మికులు ధర్నా నిర్వహించి ఒక్కరోజు పనిని బందు చేపట్టి మెరుపు సమ్మె చేశారు. కూలీ ఒప్పందం ముగిసి మూడేళ్లవుతున్నా యజమానులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కూలీ పెంచకపోతే వస్త్ర కార్మికులందరం కలిసికట్టుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు (టీకేఏఎస్ఆర్) డివిజన్

## పూసుగుప్పలో పోలీసు క్యాంపుకు వ్యతిరేకంగా ఆదివాసుల ధర్నా.

**చర్ల:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దులోని ఆదివాసీ గ్రామమైన పూసుగుప్పలో 5వ, షెడ్యూల్‌ని తుంగలో తొక్కి పెసా చట్టాన్ని కాలరాసి గ్రామ సభలు నిర్వహించకుండానే ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోకుండా అధికార మదంతో బలవంతంగా పూసుగుప్పలో పోలీసు క్యాంపును నిర్మాణం చేశారు. వద్దిపేట, ఉంజుపల్లి గ్రామాల సమీపంలో భారీగా పోలీసు బలగాలను మోహరించి అటవీ ప్రాంతాలంతటా కూంబింగ్‌లు చేస్తూ గ్రామాలలోని ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేసి పోలీసు క్యాంపులను నిర్మాణం చేశారు. క్యాంపులకు వ్యతిరేకంగా ఆదివాసులు 6 నెలల పైగా పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఆందోళనలు చేస్తున్నారు. పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలు చేస్తున్న ఆందోళనలను బయటి ప్రపంచానికి తెలియనియ్యకుండా ఉండేందుకు మీడియాను రానీయకుండా పూసుగుప్ప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని వారిని ఎదుర్కొనేందుకు పోలీసు బలగాలు మోహరించాయని ఏ సమయంలోనైనా ఎన్‌కౌంటర్ జరగవచ్చని, ఆ కాల్పుల్లో మీ ప్రాణాలకు కూడా ప్రమాదం జరుగుతుంది. మీరు అక్కడకు వెళ్లకూడదు అని మీడియాను అడ్డుకున్నారు. ఇదంతా ఆదివాసులు చేస్తున్న పోరాటాన్ని బయటి ప్రపంచానికి తెలియనీయకుండా ఉండేందుకు పోలీసులు చేసిన కుట్ర. పోలీసులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా క్యాంపులకు వ్యతిరేకంగా ఆదివాసీలు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తూ, నిరసనలు తెలియజేస్తూ శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఆందోళనలు చేస్తున్నారు.

## పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా ర్యాలీ

**చర్ల:** దండకారణ్యంలో ఏర్పాటు చేస్తున్న పోలీసు క్యాంపులను వ్యతిరేకిస్తూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు. మూడు నెలలుగా క్యాంపులను వ్యతిరేకిస్తూ బీజాపూర్ జిల్లాలోని ఊసురు బ్లాకు పరిధిలో ఉన్న రాంపురం శివారు అటవీ ప్రాంతం (చర్ల మండల సరిహద్దు భూభాగానికి 600 మీటర్ల దూరం)లో శిబిరం ఏర్పాటు చేసుకొని ఆందోళన నిర్వహించారు. చర్ల మండలంలోని పూసుగుప్పలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంపు వద్దకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించేందుకు సిద్ధమైన సమాచారం తెలుసుకున్న పోలీసులు క్యాంపు చుట్టూ భారీగా మోహరించారు. దీనితో ఆదివాసీలు రాంపురం శివారులో ఆందోళన శిబిరం నుంచి రాంపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. క్యాంపులను ఎత్తివేయాలని, ఆదివాసీలపై చేస్తున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ ఆందోళనను కొనసాగించారు.

## మిర్చి రైతుల రాస్తారోకో

**చర్ల:** రైతులు పండించిన మిర్చి పంటను కొంటామని ముందే రైతులతో ఒప్పందం చేసుకున్న ఏవిటి కంపెనీ ప్రతినిధులు తీరా పంట చేతికి వచ్చేసరికి సీడ్ ఫెయిల్యూర్ సాకు చూపి మొహం చాటేసారని మిర్చి రైతులు మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. చర్ల మండల పరిధిలోని మిర్చి రైతుల వద్ద ఏవిటి కంపెనీ గతకొద్ది కాలంగా బై బ్యాక్ ఒప్పందంతో మిర్చి సాగు చేయించి కొనుగోలు చేస్తుంది. గతంలో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండేది. యూఎస్ 341 రకానికి చెందిన మిర్చిని తెలంగాణలో నిషేధించడంతో వివిఎస్ఆర్ కంపెనీకి చెందిన విత్తనాలను ఏవిటి కంపెనీ కొంతమంది రైతులతో సాగు చేయించింది. అయితే ఆదిలోనే హంసపాదు అన్నట్టుగా వివిఎస్ఆర్ రకానికి చెందిన విత్తనాలను సాగు చేసిన రైతులు సాగు మొదటి నుండి వేరు కుళ్ళు తెగులు, కొమ్మ కుళ్ళు తెగులు వంటి తెగుళ్ళతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి వివిఎస్ఆర్ రకానికి చెందిన శాంపిల్ పరీక్షలో విఫలమైందంటూ మిర్చి సాగు చేసిన రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో నిషేధించిన యూఎస్ 341 రకానికి చెందిన ఎండుమిర్చిని కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏవిటి కంపెనీ ప్రతినిధులు చెప్పిన విధంగానే తాము వ్యవసాయం చేసామని వారు కొట్టమన్న పురుగుమందులే కొట్టామని తీరా పంట చేతికి వచ్చే సమయానికి తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ అధికారులు తమ సమస్యకు పరిష్కారం చూపేటంత వరకు రాస్తారోకో విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. సుమారు రెండు గంటలు రాస్తారోకో నిర్వహించడంతో చర్ల భద్రాచలం ప్రధాన రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న చర్ల వ్యవసాయాధికారి రాస్తారోకో చేస్తున్న రైతుల దగ్గరకు వచ్చి తాను పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

### అగ్నిపథ్‌పై నిరసన జ్వాలలు వ్యక్తం చేస్తున్న యువతరం

**ఖమ్మం:** కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌పి క్వార్టర్స్ సెంటర్‌లో మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు.



అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న యువకులు

దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడడం కోసం ప్రభుత్వం ఈ స్కీంని వెంటనే రద్దు చేయాలని, పాత పద్ధతిలో శాశ్వత ప్రాతిపదికన ఆర్మీ రిక్రూట్‌మెంట్ జరగాలని అన్నారు. నాలుగేళ్ల కాలానికి కాంట్రాక్టు పద్ధతిలో సైనికుల రిక్రూట్‌మెంటును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### పోడు భూముల సమస్య పోరు పరిష్కారంకై ప్రగతిభవన్‌కు పాదయాత్రగా సాగిన రామన్న గూడెం ఆదివాసులు

భద్రాద్రి జిల్లా అశ్వారావు పేట మండలంలో రామన్న గూడెం పరిధిలోని వివిధ సర్వే నెంబర్లు 30, 36, 39 లో ఉన్న 500 ఎకరాల భూమికి సంబంధించి కొన్ని దశాబ్దాలుగా ఫారెస్టు అధికారులకు,



పోడు సమస్య పరిష్కారంకై రామన్న గూడెం ఆదివాసుల పాదయాత్ర

ఆదివాసులకు మధ్య పోరు కొనసాగుతున్నది. అంకమ్మ చెరువు ప్రత్యామ్నాయ కాలువల్లో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ జూన్ 27 తేదీన రామన్న గూడెం ప్రజలు ప్రగతి భవన్‌కు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర చేస్తున్న ఆదివాసులను మార్గం మధ్యలో పోలీసులు అడ్డకొని వారిపై పోలీసు జులుం చూపించారు. మహిళలని, ముసలివాళ్లని చూడకుండా వారిపై అమానుషంగా దాడిచేసారు. దీనితో కోపోద్రిక్తులైన ప్రజలను తమ సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ప్రజలు అక్కడ నుండి రామన్న గూడెం వచ్చారు.

## జేఎమ్‌డబ్ల్యూపి డివిజన్

### జీవో 80ని రద్దు చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు.

**జనగామ:** రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కాకతీయ పట్టాణాభివృద్ధి సంస్థ చేపట్టిన ల్యాండ్ పూలింగ్‌ను నిరసిస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. జనగామ, జిల్లా చిల్పూరు మండలం వంగపల్లి, నష్కల్, జఫర్ఘడ్ మండలం రఘునాథపల్లి, కూనురు గ్రామాలు పరిధిలో ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 500 మంది రైతులకు చెందిన 2,500 ఉకరాల భూమి ల్యాండ్ పూలింగ్ కింద పోతోంది. దాంతో భూముల స్వాధీనానికి జారీ చేసిర జీవో 80ని రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున రైతులు ఆందోళన చేశారు. నాలుగు గ్రామాల రైతులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. వరంగల్–హైదరాబాద్ హైవేపై మూడు గంటల పాటు బైఠాయించారు. దీంతో రోడ్డుకిరువైపులా 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. నాలుగు గ్రామాలకు చెందిన 300 మంది రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. జీవో రద్దుపై ప్రభుత్వం ప్రకటన చేసే వరకు రోడ్డు నుంచి కదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు రైతులు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తతకు దారి తీసింది. సమాచారం అందుకున్న ట్రెయిని ఐపీఎస్, స్టేషన్‌ఘన్‌పూర్, కాజీపేట ఎసిపీలు, కలెక్టర్ ధర్నా వద్దకు చేరుకుని సముదాయించారు. అయినా రైతులు శాంతించలేదు. దీంతో జిల్లా అదనపు కలెక్టర్ ధర్నా వద్దకు చేరుకుని సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం పారిశ్రామికీకరణ, అభివృద్ధిని సాకుగా చూపి ల్యాండ్ పూలింగ్ పేరుతో వేలాది ఎకరాలను దండుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హైవేపై ధర్నా చేయడానికివెళ్తున్న ఐనవోలు, ధర్మసాగర్, జఫర్గఢ్ మండలాల రైతులను పోలీసులు అడ్డుకున్నారు. కొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. అయినా రైతులు ఇతర మార్గాల ద్వారా తరలివెళ్లారు. ధర్నా స్థలానికి చేరుకుని ధర్నా నిర్వహించారు.

### దొడ్డు ధాన్యాన్ని కొనాలని రోడ్డెక్కిన రైతులు

**కంచన్‌పల్లి:** కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయక పోవడంతో ఆగ్రహించిన రైతన్నలు రోడ్డెక్కారు. ధాన్యాన్ని కుప్పగా పోసి నిప్పంటించి నిరసన తెలిపారు. మండల పరిధిలో వారం రోజుల నుంచి ధాన్యం కొనుగోళ్ళను ప్రారంభించారు. అప్పటి నుంచి సన్నరకం వడ్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దొడ్డు రకాన్ని కొనాలని పలుమార్లు అధికారులను రైతులు కోరినా

పట్టించుకోక పోవడంతో రైతులు మహబూబ్‌నగర్–తాండూరు ప్రధాన రహదారిపై దొడ్డురకం ధాన్యాన్ని పోసి తగులబెట్టారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. దీంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని తహసిల్దార్. రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

## ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై రైతుల రాస్తారోకో

**ఇల్లంతకుంట:** ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ పెద్దలింగాపూర్, అనంతారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. కేంద్రంలో ధాన్యం పోసి రోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను కొంతమంది అవమానించేలా మాట్లాడుతున్నారని నిరసన తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఇంకా జాప్యం జరిగితే శాంతియుతంగా కాకుండా ధర్నా ప్రదర్శనలు చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థుల ఆందోళన

**కాకతీయ యూనివర్సిటీ:** కేయూ యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు వసతిని ఎత్తివేస్తూ అధికారులు తీసుకున్న



**కేయూ కూడలిలో ఆందోళన చేస్తున్న విద్యార్థినులు**

నిర్ణయంపై విద్యార్థులు భగ్గుమన్నారు. రాత్రి వర్సిటీ క్యాంపస్‌లోని వీసీ లాడ్జ్ నుంచి వర్సిటీ గేటు మీదుగా కేయూ దూరవిద్య కేంద్రం చౌరస్తా వరకు భారీ నిరసన ప్రదర్శన చేశారు. వీసీ లాడ్జ్ వద్ద నిరసన చేసినప్పటికీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో దూరవిద్య కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి వాహనాలను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. వసతి కల్పిస్తామని చెప్పాలని, లేకపోతే వీసీ భవన్‌ను ముట్టడిస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

## ఉద్యోగాల నోటిఫికేషన్‌కై నిరుద్యోగుల డిమాండ్.

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీలో నిరుద్యోగ దీక్ష చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేయడం వల్లే ఎంతోమంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే ఉద్యోగాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ తక్షణమే లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఏజెన్సీ గ్రామాల్లో త్రాగు నీటి కొరకు రైతుల డిమాండ్.

**తాడ్వాయి:** ఏజెన్సీ గ్రామాలల్లో నెలకొన్న త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆయా గ్రామాలకు త్రాగు నీరు అందడం లేదని, ప్రభుత్వం బోరు వేసి బిగించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే కొన్ని గ్రామాలకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో వందలాది ఎకరాల భూములు బీళ్ళుగా మారుతున్నాయని, ప్రభుత్వం గోదావరి నదిపై ప్రాజెక్టులు నిర్మించి అన్ని గ్రామాలకు సాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు.

**తాడిచర్ల:** మండల కేంద్రంలో పలు కాలనీల్లో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరు మోటరు కాలిపోవడంతో మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని కాలనీ వాసులు చెప్పారు. బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీరు రాక బోరు మోటారు నీరే కాలనీ వాసులకు దిక్కుగా మారింది. మెయిన్ రోడ్డు వెంట మిషన్ భగీరథ పైపులైన్ వేసినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో నీటికోసం ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అలాగే ఇంటింటికి కనెక్షన్ ఇచ్చి నల్లాలు బిగించకపోవడంతో నీరంతా వృధాగా రోడ్డుపై చేరుతుందన్నారు. అలాగే పైపులైన్ లాకేజీల వల్ల నీరు తక్కువగా వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా త్రాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

## ల్యాండ్ పూలింగ్ జీవోను రద్దు చేయాలి.

**హన్మకొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ల్యాండ్‌పూలింగ్ జీఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నక్కల్ స్టేజ్ వద్ద జాతీయ రహదారిపై బాధిత రైతులు ధర్నా చేశారు. దాదాపు రెండు గంటల పాటు రైతులు జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. రైతుల భూములను ల్యాండ్‌పూలింగ్ పేరుతో భూములను లాక్కుంటే ఊరుకునేది లేదని అధికారులను రైతులు హెచ్చరించారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకై ఉద్యమిస్తున్న ప్రజలు

**కాటారం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా మంథని నియోజకవర్గంలోని మహదేవ్‌పూర్ మండలం బీర్‌సాగర్ ఎత్తిపోతల పథకం (చిన్న కాళేశ్వరం) ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో శంకుస్థాపన చేశారు. నాలుగు మండలాల్లో త్రాగు, సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన చిన్నకాళేశ్వరం

ప్రాజెక్టు నేటికి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని ఊసెత్తడం లేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి తక్షణమే చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుని పున: ప్రారంభించాలని లేని పక్షంలో నాలుగు మండలాల రైతులం కలిసి ముఖాముఖి కార్యాచరణతో ఎంతటి పోరాటానికైనా సిద్ధమవుతామని హెచ్చరించారు. లక్షా 80 కోట్లతోని ప్రాజెక్టు నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు దీనివల్ల ఇక్కడి ప్రజలకు గుంట భూమికి కూడా నీరు అందించలేని అసమర్థత అధికారంలో వున్న టీఆర్ఎస్ ప్రభుత్వందేనని అన్నారు. అధికార పార్టీ మాపై వివక్ష చూపడం సరైంది కాదని నీళ్లు, నిధులు, నియమకాలు అనే నినాదం మీద వచ్చిన తెలంగాణ బహుజనుల కోసం, చిన్న సన్నకారు రైతుల కోసం పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో దుర్మార్గమైన దుస్థితి ఏర్పడిందన్నారు. రైతులందరం ఏకమై ఎంతటి త్యాగానికైనా సిద్ధమై తాడోపేడో తేల్చుకునేదాక వదలమని ప్రజలు టీఆర్ఎస్ పార్టీని హెచ్చరించారు.

**మహాదేవ్‌పూర్:** మహాదేవ్‌పూర్ మండలంలోని మెట్టుపల్లి ఆమ్లెట్ గ్రామం అయినా బీర్‌సాగర్‌లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిన్నకాళేశ్వరం శిలాఫలకానికి శంకుస్థాపన చేసి 13 సంవత్సరాలు కావస్తున్నది. అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుకు 499.23 కోట్లు అని అంచనా వేసింది. 40-45 శాతం భూసేకరణ, పైపులైన్లు రెండు పంపుహౌజులు పూర్తి చేసిన తర్వాత నిరువయోగంగా నిలిపివేయబడింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఎజెండాతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దాదాపు 8 సంవత్సరాలు గడిచిపోయింది. ముఖ్యమంత్రి అయిన తర్వాత కాళేశ్వరం దిగువన మేడిగడ్డ వద్ద బ్యారేజి నిర్మించి కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ళ ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించి తన సొంత జిల్లా అయిన మెదక్‌కు నీళ్లు తీసుకుపోతున్నాడు. అంతకు ముందే కాంగ్రెస్ హయాంలో తలపెట్టిన చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఎటువంటి ప్రాముఖ్యత ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంథని నియోజకవర్గంలో ఉమ్మడి మహాదేవ్‌పూర్, కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాలకు అన్యాయం చేస్తున్నాడని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకం ద్వారా 45 వేల ఎకరాలకు సాగు, తాగు నీరు అందించాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చిన్నకాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయటం టీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఐదు మండలాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 714 జీవోను వెంటనే రద్దు చేయాలి.

**నర్సంపేట:** కేంద్ర ప్రభుత్వం రోడ్డు సేఫ్టీ బిల్లు 714 జీఓ తీసుకరావడంతో కార్మికులకు గుదిబండగా మారింది. ఫిట్‌నెస్ రెన్యువల్‌కు రోజువారిగా 50 రూపాయలు అపరాధ రుసుము పేరుతో దోచుకోవడడానికి వ్యతిరేకంగా ట్రాన్స్‌పోర్టు కార్మికులు వరంగల్ రోడ్డు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. రోజురోజుకు పెరుగుతున్న డీజిల్, పెట్రోల్ ధరల వల్ల అరకొరగా దొరుకుతున్న కార్మికుల సంపాదనలో సగంపైన జీతం అధిక ధరలకే



పోతున్నాయి. దీనితో కుటుంబాలు జీవనం గడపడమే కష్టంగా మారింది. ఈ రోడ్డు సేఫ్టీ బిల్లుతో తీసుకవచ్చిన జీవో నెంబర్ 714 ద్వారా అపరాధ రుసుము పేరుతో 50 రూపాయలు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ వెంటనే జీఓ 714ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనకు దిగారు.

# కొమురం భీం-మంచిర్యాల డివిజన్

## ఇళ్ల స్థలాల కొరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు

**అదిలాబాద్:** పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టరేట్‌ను ముట్టడించారు. అదే సమయంలో అటువైపు వెళ్తున్న జడ్పీచైర్మన్ వాహనాన్ని అడ్డుకొని సమస్యలను వివరించారు. రెండు నెలలకుపైగా ఇళ్ల స్థలాల కోసం దీక్షలు చేపడుతున్నా పట్టించుకోవడం లేదని, దీనిపై స్పందించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు నెలలుగా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేస్తున్నా అధికారుల్లో చలనం లేదని అన్నారు. వారం రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

**చొప్పదండి:** తాలు తప్ప పేరిట తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్న రైస్‌మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌తో ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మిల్లర్ల దోపిడితో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## కోయపోచగూడెం ఆదివాసీ మహిళలపై ఫారెస్టు, పోలీసు అధికారుల దౌర్జన్యం

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాకులపేట పంచాయితీ, కోయపోచగూడెం గ్రామంలో ఆదివాసులు పోడు భూముల్లో వర్షాలు



కోయపోచగూడలో ఆదివాసీ మహిళను ఈడ్చుకుంటూ తీసుకెళుతున్న పోలీసులు

కారణంగా తాత్కాలికంగా వేసుకున్న గుడెసెలను ఖాళీ చేయించడం కోసం అటవీ అధికారులు, పోలీసులు అక్కడ నివసిస్తున్న ప్రజలపై దౌర్జన్యం చేసి వారిని ఇష్టం వచ్చినట్లు కొట్టి మహిళల పట్ల అత్యంత అమానవీయంగా ప్రవర్తించారు. విపరీతంగా కొట్టడం, ఈడ్చివేయడం, బూతులు తిట్టడం నీచాతి నీచంగా పోలీసులు వ్యవహరించారు. దీనితో ఆగ్రహించిన మహిళలు కారంపొడి, కర్రలతో పోలీసులపై తిరగబడ్డారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.

**కొమురంభీం-అసిఫాబాద్:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, జర్నలిస్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన జర్నలిస్టులను లెక్కలోకి తీసుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు జర్నలిస్టులకు ఇస్తామన్నా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు తదితర సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తన హామీలను గాలికొదిలేసి జర్నలిస్టులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం మెడలు వంచి 12 డిమాండ్లను సాధించుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

బాసర ట్రిపుల్ ఐటీలోని సమస్యలన్నీ పరిష్కరించాలని 8 వేల మంది విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఆందోళనలు చేపట్టారు.



వర్సిటీ ప్రధాన గేటు వద్ద వాటర్ బాటిళ్లతో నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

ట్రిపుల్ ఐటీ వర్సిటిలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఇన్‌ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజి ఆధారిత విద్యా బోధన చేపట్టాలని, ల్యాప్‌టాప్‌లు, యూనిఫామ్స్ ఇవ్వాలని, పియూసి బ్లాకును, హాస్టళ్లను పునర్ వ్యవస్థీకరించాలని, హాస్టళ్ళలో మంచాలు, బెడ్‌లు ఇతర మౌళిక సదుపాయాలను కల్పించాలని, విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించాలని, మెస్, నీటి సమస్యలను పరిష్కరించాలని, పిఈటి పోస్టుల భర్తీ చేపట్టాలని పలు డిమాండ్లతో విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వర్సిటీ గేటు ముందు 8000 మంది విద్యార్థులు బైఠాయించారు. జూన్ 13 తారీఖు నుండి నిరసన చేపట్టడంతో 20 తారీఖు నాడు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి విద్యాశాఖ మంత్రి విద్యార్థులతో చర్చించి విద్యార్థుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

## అధిక ధరలకు వ్యతిరేకంగా రాస్తారోకో

**రెబ్బెన:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై రోజురోజుకు పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచుతూ భారం మోపుతుందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్నంటుతుండటంతో ప్రజలు ఆకలితో అలమటించే పరిస్థితులు దాపురించాయని అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకపోతే దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రధాని మోడీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ బ్యాంకుల్లో అప్పులు తీసుకొని తిరిగి కట్టని వారికి అప్పులు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తుండటంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే రోజుల తరబడి పడిగాపులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ధాన్యాన్ని తరలించాలంటూ ఆందోళన

**ఎల్లారెడ్డిపేట:** కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో రైతులు ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో గత పది రోజులుగా తూకం వేసిన ధాన్యం బస్తాలను రైస్ మిల్లులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. దీంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల బస్తాకు 3 కిలోల ధాన్యాన్ని అదనంగా తూకం



ఆందోళనకు దిగిన రైతులు

వేస్తూ రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే దోపిడీని అరికట్టి ఇసుక రవాణా చేస్తున్న లారీలను నిలిపివేసి ధాన్యం తరలింపునకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

**వీర్నపల్లి:** ధాన్యం సేకరణలో జాప్యం చేస్తున్నారంటూ వీర్నాపల్లి మండలం శాంతినగర్‌లో రైతులు ఆందోళనకు దిగారు. లారీల కొరతతో ధాన్యం సేకరణలో ఆలస్యం జరుగుతుందన్నారు. క్వింటాల్‌కు అదనంగా 7 కిలోలు తూకం వేస్తూ బస్తాలకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారీలు దోచుకుంటే సహించేది లేదని అధికార పార్టీల నాయకులు పట్టించుకోకపోతే నిలదీస్తామని హెచ్చరించారు.

## ఓయూ సమస్యలు పరిష్కరించాలి.

**హైదరాబాద్:** ఓయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని యూనివర్సిటీ అభివృద్ధికై రాష్ట్ర బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నిరసన ప్రదర్శన



ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నిరసన ప్రదర్శన

చేశారు. ఎలాంటి డిపాజిట్స్ లేకుండా ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని, ప్రతి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం ఫెలోషిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీ లోపల ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని, ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

**నందిపేట్:** అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించారు. రాస్తారోకో చేయడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. తహసిల్దార్ అక్కడకు చేరుకుని పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో ధర్నా విరమించారు.

## పసుపు రైతుల ఆందోళన

**నిజామాబాద్:** పసుపు మార్కెట్‌పై వ్యవహారం ఎటూ తేలకపోవడం, పసుపు బోర్డుకు బదులు స్పైసెస్ బోర్డు ప్రకటించినా అది తేలకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, నిర్మల్ జిల్లాల నుంచి వేల పసుపు బస్తాలను తీసుకొస్తున్న పసుపు రైతుల మద్దతు ధర గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. పసుపు రైతులను ఏళ్ల తరబడి ఎన్నికలకు అస్త్రాలుగా వాడుకొని లబ్ధి పొందిన నేతలు పసుపు ధరపై పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. మద్దతు ధరల కోసం జగిత్యాలలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మార్కెట్‌లో పసుపు ధర రోజురోజుకు తగ్గుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు కొనుగోళ్లపై దృష్టి సారించక పోవడం వల్ల ధర పెరగలేదు. భారీగా పసుపు వచ్చిన ధర మాత్రం మారడం లేదని పాలకులపై రైతులు మండిపడ్డారు.

## అగ్నిపథ్ వ్యతిరేక నిరసనలు

**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద ప్లకార్డులు పట్టుకొని, మోకాళ్ళపై నడుస్తూ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అగ్నిపథ్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రైతులను లక్ష్యంగా చేసుకొని వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి అనేక మంది రైతులను బలి తీసుకున్నారని, ఇప్పుడు యువతను లక్ష్యంగా చేసుకొని అగ్నిపథ్ తీసుకొచ్చి యువతను బలి తీసుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని యువకులు ఆరోపించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆందోళనకు దిగిన యువతపై కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. పరోక్ష కాంట్రాక్టు అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేసి పాత పద్ధతుల్లోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## పాలమూరు యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థుల ధర్నా

మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో మౌళిక వసతులు కల్పించకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో యూనివర్సిటీలో తక్షణమే మౌళిక వసతులు కల్పించాలంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున యూనివర్సిటీ మేన్ గేటు వద్ద ధర్నాకు దిగారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని నినదిస్తూ ఆందోళన కొనసాగించారు. హాస్టల్ గదులకు తలుపులు, కిటికీలు అమర్చాలని, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను బాగు చేయించాలని, హాస్టల్‌కి



పాలమూరు యూనివర్శిటీ గేటు వద్ద ధర్నా చేస్తున్నా విద్యార్థులు

రాత్రింబవళ్లు భద్రతను ఏర్పాటు చేయాలని, గ్రంథాలయంలో కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని, అకాడమీ పుస్తకాలు వెంటనే తెప్పించాలని, పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ప్రత్యేక ఫిజికల్ ఎడ్యూకేషన్ శిక్షణ కోసం ట్రైనర్‌లను నియమించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్యూరిస్టర్ ప్రొఫెసర్, ఓఎస్‌డి విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిస్తూ ఇచ్చిన గడువులోగా సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక ఆందోళన చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

**(42వ పేజీ తరువాయి....)**

2008లో వచ్చిన ఆర్థిక సంక్షోభం వలన మరి కొంత కాలం పాటు పెట్టుబడిదారి విధానం బ్రతకాలంటే ఎల్‌పీజి విధానాలను చాలా వేగంగా అమలు జరిపాలి. దానికి ఫాసిస్టు పద్ధతి కావాలి. మోడీ నాయకత్వంలో పూర్తిగా కార్పొరేట్ డబ్బు, ప్రచారంలో మోడీని తెచ్చి అధికారంలో కూర్చోబెట్టి నేడు ప్రపంచంలోనే గొప్ప నాయకుడని సామ్రాజ్యవాద రేటింగ్ సంస్థలు పొగుడుతున్నాయి. 2002లో అమెరికాకు పోవటానికి కూడా నిషేధం విధించారు. అవన్నీ పక్కకు పోయి నేడు గొప్ప విశ్వాసం కలిగిన కుక్కగా మోడీ అవతరించాడు.

2014 నుండి అమలు జరుపుతున్న సంస్కరణలు చాలా వేగంగా అమలు జరుపుతున్నాడు. విపరీతమైన అబద్ధపు ప్రచారంలో ప్రజలను ముంచెత్తడం వీరి ఎత్తుగడ. కార్పొరేట్ సరుకులు మార్కెట్టులో అమ్ముడు పోవాలి. ప్రజలకు ఉచితంగా అన్ని ఇస్తున్నట్లుగా ప్రచారం జరగాలి. క్రమంగా కార్పొరేట్ కంపెనీలకు పనులు కల్పించాలి. ఎన్నికల సమయంలో ప్రత్యేక ఎత్తుగడలు అమలు జరిపి ఉన్న దాన్ని రెచ్చగొట్టి ఓట్లను వేయించుకోవడం వీరి ఎత్తుగడ.

ఈ పాలసీలను ఎదురు లేకుండా అమలు జరపడం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత ఫాసిస్టుగా తయారు చేస్తున్నారు. ఒక వైపు పురాతన రామరాజ్యాన్ని తెస్తామని, భారతీయ సంస్కృతి అని-గుళ్ళు, గోపురాలు నిర్మాణం చేస్తూ ప్రజలల్లో మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ మరొక వైపున సామ్రాజ్యవాద కార్పొరేట్ సంస్కరణలను వేగంగా అమలు జరుపుతూ భారీ స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. భరించలేనంత అణచివేతను ప్రయోగిస్తున్నారు. రోజుకొక నినాదం -పూటకొక పథకంతో ప్రచారం చేస్తున్నారు.

2022 ఆర్థిక సంవత్సరంలో రూ॥ 96,000 కోట్లకు ప్రభుత్వ ఆస్తులను ద్రవ్యంగా మార్చుకొనుటకు పథకం వేసారు. గనులు, ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, సర్వీసు రంగాలు వేటిని వదలకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

**2022లో పార్లమెంట్‌లో ప్రకటించిన అప్పులు ఈ విధంగా ఉన్నాయి.**

భారత్ 152 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. ఇది జీడీపీలో 62% వరకు ఉంది. ఈ మధ్య ఒకే ప్రపంచం, ఒకే సూర్యుడు అని నినాదం మోడీ ఇచ్చాడు. గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ అని ప్రచారం చేస్తున్నాడు. దీని కోసం గుజరాత్ ప్రభుత్వం అంబానీ, కంపెనీకి 5,100 ఎకరాలు భూమిని కేటాయించింది. దీనిలో గ్రీన్ పార్కును నిర్మిస్తారట. వ్యాపార కంపెనీల తరపున మోడీ ప్రచారం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశంలో రైతు కుటుంబం సగటున అప్పు 74,000 లుగా ఉంది. తెలంగాణలో ఇది 1,50,000 ఉండగా ఆంధ్రలో 2,50,000గానూ ఉంది. రుణభారం క్రింద రైతులు నలిగిపోతున్నారు. మోడీ హయాంలో బ్యాంకుల మోసాలు పెరిగిపోయాయి.

2019-20 రిజర్వు బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం రూ॥ 1.85 లక్షల కోట్లు బ్యాంకు మోసాలు జరిగాయి.

కార్మికుల కనీస వేతనం రోజుకు రూ॥ 670 ఉండాలనీ నిపుణుల కమిటీ చెప్పగా, మోడీ ప్రభుత్వం రూ॥ 178గా నిర్ధారించింది. 12గం॥ల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం తెచ్చింది. ఈ విధంగా ఈ ఫాసిస్టులు చరిత్రలో గతించిపోయిన విధానాలను తిరగదోడడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

దేశంలో కొనసాగుతున్నది పచ్చి ఫాసిస్టు పాలన అని అందరు కార్మికులు అర్థం చేసుకోవాలి. ఈ విధానాలను అన్ని పార్లమెంటరీ పార్టీలు సమర్థించాయని అర్థం చేసుకోవాలి. సుదీర్ఘమైన, సమరశీలమైన, ప్రత్యామ్నాయ విధానాలను ప్రచారం చేస్తూ కార్మికులు, రైతాంగం, ఉద్యోగులు, విద్యార్థులు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు సమైక్యమై పోరాడాలి. ప్రపంచ వ్యాప్తంగానూ, దేశ వ్యాప్తంగానూ ఈ ఫాసిస్టు దేశ ద్రోహులని మట్టి కరిపించడానికి ప్రజలను చైతన్యవంతులను చేయాలి. అప్పుడప్పుడు 2 రోజుల సమ్మెలు వంటివే క్రమంగా దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధపడి సమైక్య ఆందోళనకు తయారు కావాలి.

ఒక వైపు హిందూత్వంను, ఫాసిజంను, మరొక వైపు గ్లోబలైజేషన్ విధానాలను చాలా వేగంగా అమలు జరుపుతున్నారు. నేడు భారత ప్రజలకు బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజం అత్యంత ప్రమాదకరంగా తయారైనది. ఒక వైపు దేశ సంపదలకు కార్పొరేట్ శక్తులకు అప్పజెబుతూ, మరోవైపు రామరాజ్యం నిర్మాణం కోసం తయారీ చేస్తున్నారు. గతించి పోయిన వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ-హిందూ-వేద సంస్కృతి వంటి వాటిని ప్రజల మీద రుద్ది భారతీయ సంస్కృతి అని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. వారి ఉపన్యాసాలు యుద్ధ ప్రేలాపనగానూ, ఉన్మాద పూరితంగానూ ఉంటున్నాయి. ఈ ప్రమాదాన్ని ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలి. పార్లమెంటరీ, పార్లమెంటరీయేతర పార్టీలు సంస్థలు ఐక్యంగా వారి ప్రమాదకర కార్యక్రమాలను వ్యతిరేకించాలి. దీర్ఘకాలిక పోరాటానికి తయారు కావాలి. ముఖ్యంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం ఈ విషయాల పట్ల స్పష్టత కలిగి వుండాలి. కార్మిక వర్గం నుండి నూతన, సమరశీల నాయకత్వం అభివృద్ధి చెంది ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించాలి.

రైతాంగ చట్టాలను రద్దు చేయించేందుకు పంజాబ్, హర్యాణ రైతాంగం ఏవిధంగా ఒక నాయకత్వ టీంను తయారు చేసుకొని సంవత్సరం పాటు ఉద్యమాన్ని నడిపించిందో అదే విధంగా కార్మిక వర్గం తయారు కావాలి. పార్లమెంటరీ వామపక్షాలు తమ పరిమితుల నుండి బయటపడాలి.

ఆపార్టీల కార్మిక సంఘాల నుండి సమరశీలురైన యువ నాయకత్వం ఉద్భవించి రాబోవు కాలంలో అతి కఠినతరమైన పరిస్థితి నుండి దేశాన్ని కాపాడే కనీస భారాన్ని తమ బాధ్యతగా తీసుకోవాలి. నెల్లును-పొల్లును వేరు చేసి సమరశీలమైన నాయకత్వం పోరాటం నుండి ఉద్భవిస్తుంది.

# ఆందోళన చేస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు



# బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు నరేంద్ర మోడీ అనుసరిస్తున్న గ్లోబలీకరణ సామ్రాజ్యవాద కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా మార్చి 29, 30 తేదీలలో జరిగిన సార్వత్రిక సమ్మె పాలక వర్గాలకు ఒక సవాలు

మార్చి 29,30 లలో జరిగిన సార్వత్రిక సమ్మె దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విజయవంతమైంది. కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, రైతులు, కొన్ని చోట్ల ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్యాంకులు, భీమా సంస్థలు, విద్యుత్ కార్యాలయాలు, రైల్వే కార్మికులు, నౌకా నిర్మాణ కార్మికులు, గనుల కార్మికులు, సర్వీసు రంగాలలోని కార్మికులు, ఉద్యోగులు, అసంఘటితరంగ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. మొత్తంగా 20 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నట్లుగా తెలుస్తున్నది.

కేరళ, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ మొదలగు రాష్ట్రాలలో సమ్మె జరిగింది. ఆంధ్ర, తెలంగాణలలో రెండు రోజుల సమ్మె పూర్తిగా విజయవంతమైనది. దేశంలోనే చైతన్యానికి పేరెన్నికగన్న సింగరేణి కార్మికులు సమ్మెను విజయవంతం చేశారు. సింగరేణిలో 4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.


సమ్మెలో పాల్గొన్న కార్మికులు

ప్రధానంగా దేశంలోని జాతీయ కార్మిక సంఘాలన్నీ ఈ సమ్మెలో పాల్గొన్నాయి. కేంద్ర సంస్థలు ఎన్ఏఐఎల్, ఆర్ఐఎన్ఎల్, ఎన్ఎమ్‌డిసీ లకు చెందిన 35,000 మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఎన్ఎమ్‌డిసీలో రూ॥ 200 కోట్ల మేర ఉత్పత్తిపై ప్రభావం పడింది. ప్రధానంగా అన్ని నగరాలలో-మానవహారం, ర్యాలీ, రాస్తారోకో రైల్ రోకో, కలెక్టరేట్‌ల ముట్టడి వంటి రూపాల్లో ఈ ఆందోళనను నిర్వహించారు. తమ డిమాండ్లను ఈ సందర్భంగా ప్రచారం చేశారు.

**ప్రధానంగా కింది డిమాండ్లు ఈ ఆందోళనకు కారణమయ్యాయి.**

1. లేబరు కోడు రద్దు చెయ్యాలి.
2. ప్రైవేటీకరణను విరమించాలి.
3. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వేతనాలు పెంచాలి.
4. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్దీకరించాలి.
5. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో వుంచాలి.
6. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను పూర్తి చేయాలి.
7. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలి. రోజుకు రూ॥ 600 వేతనం ఇవ్వాలి.
8. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులకు అనుగుణంగా కనీస వేతనం 21,000 గా నిర్ణయించాలి. వంటి డిమాండ్లను ప్రచారం చేశారు.

దేశంలో ఎల్‌పీజి విధానాలను అమలు జరవటానికి గల కారణాలను తెలుసుకోవాలి. అవి ఎవరి ప్రయోజనాలను ఆశించి అమలు జరుపుతున్నారో తెలుసుకోవాలి. డిమాండ్లను సాధించుకోవటానికి పోరాటం ఎంత గట్టిగా, ఐక్యంగా చేయాలో కూడా ఒక అవగాహన అవసరం.

దేశంలో ఈ విధానాలను అమలు జరుపబట్టి 30 సంవత్సరాల కాలం గడిచిపోయింది. దానిలో బిజెపి 1999 నుండి 2004 వరకు 5 సంవత్సరాలు, ప్రస్తుతం నరహంతక మోడీ 8 సంవత్సరాలు కాలంను లెక్కకు తీసుకుంటే 13 సంవత్సరాలు కాలం ఫాసిస్టుల హయాం ఉన్నట్లు లెక్క వస్తుంది.

సమాజ గమనాన్ని అధ్యయనం చేసేవారు మార్క్సిస్టు పద్ధతిలో విశ్లేషించుకోవాలి. సామ్రాజ్యవాదం సంక్షోభంలో పడిన తరువాత అది నిరంతరం మార్కెట్లు ముడి పదార్థాల కోసం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించుకుంటూ వస్తున్నది. 1990లలో భారత దేశ మార్కెట్లను సామ్రాజ్యవాద కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్పారు.

(మిగతాది 40వ పేజీలో....)